Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

16-5-69 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 20

విక్కార్
బాల్ బేరింగు
డీసెలు ఆయిల్ ఇంజన్లు
(షరతులులేని గ్యారంటీ)
వివరములకు:-
భవాని ఇండస్ట్రియల్ కార్పొరేషన్
రంగనాయకులపేట - నెల్లూరు.
Phone: 459 Ex.

ఫోన్ : 929.
సాధు నారాయణరావు
అండ్ కో.,
సంతపేట-నెల్లూరు.
రైసుమిల్లు సామానులు - బాల్ బేరింగులు - రబ్బరు బెల్టింగులు, వుల్లీలు - కోతమిషను బ్లేడు - సానరాళ్ళు - విక్రేతలు.

తెలంగాణా సమస్య - పునరాలోచన

# మంత్రివర్గ విస్తరణవల్ల సమైక్యత సాధ్యమా? రాష్ట్రపతిపాలన చక్కబరుస్తుందా?

(మా రాజకీయ పరిశీలకుడు)

ఎన్ని కష్టనష్టాలకోర్చియైనా ఆంధ్ర ప్రదేశ్ సమైక్యత కాపాడాలనే విషయంలో ఇంతవరకువున్న మనో నిబ్బరం సడలు తున్నది. మంత్రివర్గ విస్తరణవల్ల సమైక్యత సాధ్యమే మోననే ఆశాభావానికికూడా ఆస్కారం లేకుండా పోతున్నది. ఈసమస్య మీద పునరాలోచనలు కలుగుతున్నాయి. దీన్నిగూర్చి వున్నతస్థాయిలో పునఃసమీక్ష అవసరమనిపిస్తున్నది.

తెలంగాణాకు జరిగినదని చెప్పే అన్యా యాల విషయంలో బాధ్యతంతా బ్రహ్మా నందరెడ్డిగారిమీద వేయడం న్యాయం కాదని భావించాము. తెలంగాణాలో పరి స్థితి చక్కబడాలంటే బ్రహ్మానందరెడ్డి రాజీ నామా ఇవ్వాలనే వాదం నిరర్థకమైనదను కున్నాము. అందరి తప్పులకు బ్రహ్మానంద రెడ్డిని బలిచేయడం వుచితం కాదను కున్నాము. ఇది కొందరు స్వార్థపరులైన కాంగ్రెస్‌వాదుల ఆందోళనను కున్నాము. ప్రధాని జోక్యం తర్వాత, తెలంగాణావారి కోర్కెలన్నిటికి సమ్మతించిన తర్వాత, సమసిపోగలదని ఆశించాము. మంత్రివర్గ విస్తరణ జరిగి, ముఖ్యులైన తెలంగాణా నాయకులు కొందరికి మంత్రిత్వాలు లభిస్తే, వుద్యమం నీరసించిపోగలదని అభిప్రాయ పడినాము. కాలమైనా పరిస్థితిని చక్క బరచకుండా పోతుందాఅని తలపోశాము. తెలంగాణా కాంగ్రెస్‌వాదుల సమావేశం తర్వాత, వ్యదేశ్ కాంగ్రెస్ సర్వసభ్యసమా వేశం తర్వాత వాతావరణంలో మార్పు వచ్చిందని, ప్రశాంతత ఏర్పడిందని, ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వాలనే నినాదం తెలంగాణాలో కూడా తగ్గిందని సంతోషించాము. కాని ఆఖరున తిరిగిచూస్తే కథ మొదటికి వచ్చినట్లే కనపడుతున్నది.

వుండే దుర్మార్గమంతా తెలంగాణా కాంగ్రెస్ నాయకుల్లోనేవుంది. చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ లాటివాళ్ళు పీఠసంబి కూర్చున్నారు; వారు ఎంతకైనా తెగబడేట్లు వుంది. ఆఖరుకు పరిపాలనను స్తంభింపచేస్తా మనే బెదిరింపులకుకూడా దిగుతున్నారు చెన్నారెడ్డి. నిన్న మొన్నటివరకు తెలంగా ణాకు స్వతంత్ర ప్రతిపత్తి అంటుండిన కొండా లక్ష్మణ్ కూడా ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని చేపట్టారు. రక్షణలు గిక్షణలు నాన్సెన్సు అంటున్నారు. వీళ్ళకు బ్రహ్మా నందరెడ్డి మీదనేకాదు; ప్రధానిమీదకాని, మరెవరిమీదకాని విశ్వాసంలేదు. చిత్త శుద్ధితో జరుగుతున్న తెలంగాణా సహాయ కార్యక్రమాన్ని కూడా వీరు నమ్మలే కున్నారు. జిల్లా తాలూకా కేంద్రాలకు, గ్రామాలకుపోయి రెచ్చగొట్టేపనికి పూను కున్నారు. కాంగ్రెస్ క్రమశిక్షణకాని, మరేదికాని వీరిని దారికి తేగలదనే నమ్మకం పొత్తుగా కనపడడంలేదు. కాంగ్రెసును వదిలేసి స్వతంత్రులైపొయ్యే ధోరణికూడా వీరిలో ద్యోతకమవుతున్నది.



ఛాయపు మంత్రిత్వం
శ్రీ కాకాణి

ఇక, రాష్ట్రసమైక్యతను వాంఛించే వారు; కాంగ్రెసుకు కట్టుబడివుండాలనుకునే వారు; ప్రధాని హామీలను గౌరవించాలను కునేవారు; రక్షణలు చాలనుకునేవారు; బ్రహ్మానందరెడ్డిగారిపట్ల కొంతయినా విశ్వా సంకలవారు మౌనముద్రలో వున్నారు. చొక్కారావు లాటివాళ్ళు ప్రత్యేక తెలం గాణా వాదులతో తెగతెంపులూ చేసుకోలే కున్నారు, రాష్ట్రసమైక్యతను-బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థించలేకపో వున్నారు; అనిశ్చయంగా వూగిసలాడు తున్నారు. మాకెల రామచంద్రారెడ్డిగా రుంటే, వారూ వెనుకకు తగ్గారు. వెంగళ రావు, డాక్టరు లక్ష్మీనరసయ్యగారల చేరిక సమస్యా పరిష్కారానికి దారితీస్తుందో లేక మరింత క్లిష్టంచేసుందో చెప్పలేము.



తెలంగాణా వుద్యమంతో పునఃప్రవేశావకాశం
డాక్టరు లక్ష్మీనరసయ్య

## ముగ్గురు మంత్రులేనా?

### ప్రమాణ స్వీకారం 21 తేదీ అట

మంత్రివర్గ విస్తరణ విషయం గోడమీద 'రేపు' అని వ్రాసి పెట్టుకో వలసినట్లుంది! 17 తేది శనివారం వుంటుందనుకున్న ప్రమాణ స్వీకా రాలు తిరుగా 21 తేదికి వాయిదాపడినట్లు తెలుస్తున్నది. 17 తేది మొరార్జీ విశాఖపట్నం వస్తున్నారు కాబట్టి, గవర్నరు అక్కడకు పోతున్నారనీ, అందువల్ల వాయిదా అని అంటున్నారు.

21 తేది ప్రమాణస్వీకారం చేయబోయేది ముగ్గురు మంత్రులేననికూడా తెలుస్తున్నది. కాకాణి, వెంగళరావు, డాక్టరు లక్ష్మీనరసయ్యగారలేనట. రామభూపాలరెడ్డి విషయంలో వెంగళరావు వగైరాలనుండి ఒత్తిడి వున్నదటకాని, ఇప్పుడు చేర్చుకోబోవడంలేదట. జూనులోనో, జులై లోనో, రెండో విస్తరణ వుంటుందట.

అంతా అనిశ్చితంగా, ఆందోళనకరంగా వుంది పరిస్థితి. ఆంధ్రులైనవారు ప్రాణాలు పిడికిటిలోపట్టుకొని బ్రతకవలసి వస్తు న్నది. హైదరాబాదుకు పోవాలంటే క్షేమంగాతిరిగివస్తామనే నమ్మకంలేకుండా వుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునః ప్రతిష్ఠించడం, ఈ వాతావరణంలో సాధ్యమా అనేఅనుమానం కలుగుతున్నది.

ఈ పరిస్థితుల్లో రెండేమార్గాలు స్ఫురిస్తు న్నాయి. బ్రహ్మానందరెడ్డిగారు రాజీనామా యిచ్చి, కొంతకాలంపాటు రాష్ట్రపతి పాలన జరిగితే ఈ రచ్చలు రావేమో. వుద్యమాలు ఆందోళనలు, బెదరింపులు దౌర్జన్యాలు సమసిపోయే అవకాశముం టుందా? ప్రత్యేక తెలంగాణా నినాదం నీరసించే అవకాశముంటుందా? రాష్ట్ర సమైక్యతకు దారిఏమైనా ఏర్పడుతుందా? ఈ ప్రశ్నలు మాకేకాదు, మాలాంటివారు మరెందరికోనో వుత్పన్నమవుతున్నది.

ఈ విధంగాకూడా పరిస్థితులు చక్క బడకపోతే, తెలంగాణావారిని తమదారి తాము చూచుకోమంటే వచ్చేనష్టమేమిటి? దేశానికి నష్టంకదా? పెద్దరాష్ట్రంగా వున్నవ్యూతి ప్రతిష్ఠ, బలము చిన్నచిన్న ముక్కలైపోతే వుండవుగదా? ఆంధ్ర ప్రదేశ్‌ను చీల్చినందువల్ల మళ్ళీ ఇతర రాష్ట్రాల్ని చీల్చవలసి వస్తుందిగదా? ఈ ఆలోచనలూ కలుగకపోవడంలేదు. కాని పరస్పర అవిశ్వాసంతో, భయంతో, అశాంతితో, అరాజకంతో ఎంతకాలం గడ పడం? ఏనాటికి పరిష్కారం?

పై వుదహరించిన రెండు పరిష్కార మార్గాలూ సంతోషంతో చేసేవికావు. ఆవేదనతో బరువు హృదయంతో చేసే ఆలోచనలు మాత్రమే. ఈ సమయంలో బ్రహ్మానందరెడ్డి రాజీనామా ఇవ్వవలసి రావడం సంతోషమూకాదు, సత్సాంప్ర దాయమూకాదు. రాష్ట్ర విచ్ఛిత్తి అనేది ఆలోచనకుకూడా అసహ్యంగానేవుంటుంది. గత్యంతరం లేనప్పుడు ఏదైనా తప్పదు. ప్రజల్లో సహనం పోయింది, విరక్తి కల్గు తున్నది. వారు ఏదోఒక పరిష్కారాన్ని సత్వరం కోరుతున్నారు.

ఎవరో జోక్యం కల్గించుకొనేదాకా వుండే, పరిస్థితులు మరీ చేయిదాటిపోయే దాకా ముందే బ్రహ్మానందరెడ్డిగారే మార్గాన్ని ఆలోచించడం బాగుంటుంది.

——

వి. ఆర్.
మోహన్ టూరిస్టు బస్సుసర్వీసు
1969 మోడల్ లేలాండు డీలక్సు టూరిస్టుబస్సు
వివాహాలకు - విహారయాత్రలకు - పుణ్యక్షేత్రాలు దర్శించుటకు మెత్తని పోకడగల మా డీలక్సు బస్సు (A P N 4930) లో సుఖప్రయాణము చెయ్యండి - ఈ బస్సు కాంట్రాక్టు పద్ధతిన - సరసమైన రేటుకు యివ్వబడును.
ప్రొప్రయిటరు: వి. యస్. ఆర్. డి. వర్మ,
ఎమ్. ఎ., ఎల్. ఎల్. బి., డి. ఎల్., ఎన్సి.
(బస్సు ఓనరు)
శింగరాయకొండ

DWARAKA
Stockists:
MAFATLAL GROUP OF MILLS,
RETAIL SHOP
TRUNK ROAD—NELLORE.

**WANTED**

One trained Ayah for the Creche in Palamani Mica Mine, Utukur.

Apply to -
Managing Director,
THE TELLABODU Co.
(P) LTD.,
Mulapet — NELLORE.


## పిల్లవాడు కనుపడుటలేదు

7 సం॥ వయసు, పేరు రమణయ్య. గ్రాపు, నల్లని పేనుకొరికిన తెల వున్నది ఎడమకాలు పిక్కన కురుపుతేలిన మచ్చ వున్నది. అంత నల్లగావుండడు. నెల్లూరు వెంకటేశ్వరబాలికా ప్రాంతంలో ఆడు కుంటూవుండి నెలరోజులుగా కనపించ డంలేదు. గిరులక్ష్మి, తెల్లటొక్కా వుండెను. వుండే పోలిక ఎవరికనా తెలిస్తే, దయ చేసి తెలపండి. రు. 50 లు బహుమానం యిస్తాము.

—గజ్జల వెంకటయ్య,
జాలీలీ ఆసుపత్రి ప్రక్కన-నెల్లూరు.


### ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 2 of 1969.

చెల్లబోయిన మాలకొండయ్య—పిటిషనరు.

Nil. —రెస్పాండెంటు.

— పబ్లిక్ నోటీసు —

ఈ నెంబరు పిటిషనరు లేటు మర్రిబో యిన లక్ష్మమ్మకు తాను వారసుడనని వారసత్వపు సర్టిఫికేటును దయచేయవలసి నదిగా కోరుతూ పిటిషను పెట్టియున్నం దున అందువిషయమై ఆక్షేపణల నిమి త్తము 5-6-69 తేదికి వాయిదా వేయబడి యున్నది గనుక ఎవరికైనను ఆక్షేపణ యున్నయెడల వారు ఆ రోజు పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపు కోవలసినది. లేనియెడల సదరు పిటిషనరు యుక్తపార్టీగా తీర్మానించబడును.

—యస్. మహాదేవరెడ్డి, అడ్వొకేటు.



### కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 9 of 1967,

K. O. S. No. 127 of 1955.

శ్రీ చెన్నకేశవస్వామి - శ్రీ ఆంజనేయ స్వామి - శ్రీ వేణుగోపాలస్వామి వారల దేవస్థానము - అల్లూరు Represented by its Executive Officer

... —డిక్రీహోల్డరు.

(2) బత్తిన వెంకటరమణారెడ్డి వగైరాలు —జెడ్జిమెంటు డెట్టర్సు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా జె. డెట్టర్సు తాలూకు స్థిరాస్తిని 2-6-1969 తేది పగలు 11 గంటల నుండి బహిరంగ యాలము వేయబడును.

షెడ్యూలు:—

కోవూరు తాలూకా, అల్లూరు గ్రామ సులో నెం. 89 రు పట్టా కొరుమాగాణి సర్వే నెం. 262 రు, యు 3—54 సెంట్లు. సర్వే నెం. 263 రు, యు 2—94 సెంట్లు.

— మొత్తం:- యు 6—47 సెంట్లు. లేక 2. 614 హెక్టార్సు.

—సర్కారుపాట రూ. 25,000/-

—యస్. యల్. వి. రమణారెడ్డి, డిక్రీహోల్డరు అడ్వొకేటు.



1950 నుండి అత్యుత్తమ శిక్షణకు పేరుపొందినది!

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి, (51, ఆచారివీధి, నెల్లూరు.)

మెట్రిక్, S.S.L.C., P.U.C., 7వ ఫారంకోర్సులకు చేరండి! గ్యారంటీగా విజయం పొందగలరు!



# జమీన్‌రైతు

శ్రీ సౌమ్య వైశాఖ బహుళ అమావాస్య శుక్రవారం 16-5-1969


## పాటిల్ - మీనన్

ఎన్నో వుపఎన్నికలు జరుగుతుంటాయి; ఎందరో ఎన్నుకోబడుతుంటారు. కాని అన్ని ఎన్నికలను గూర్చి, అందరు వ్యక్తు లను గూర్చి వ్రాయ అనుకోరు, అనర్హ మూవరు. కాని కొన్నిటి విషయంలో, కొందరు వ్యక్తుల విషయంలో విశేష మైన ప్రాధాన్యత వస్తుంటుంది. మొన్న పార్లమెంటుకు బనస్కాంత(గుజరాత్), మిడ్నపూర్ (పశ్చిమబెంగాల్)ల నుండి జరిగిన వుపఎన్నికలు; అందులో శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌గారల విజయాలు దేశ రాజకీయా లలో ప్రాముఖ్యంకలవి అనే చెప్పవలసి వుంటుంది.

పాటిల్ కాంగ్రెస్ ముఖ్యుడు; ఘటనా ఘటన సమర్థుడు; మితవాద నాయ కుడుగా పరిగణించబడినవాడు. కృష్ణ మీనన్ కాంగ్రెస్‌వాది కాదుకాని, కాం గ్రెస్‌లోని అతివాదులకు నాయకుడు, అభిమాని; కమ్యూనిస్టు సహచరుడు. పాటిల్, కృష్ణమీనన్‌లు కాంగ్రెస్‌లో వున్నా, భిన్నపార్టీలలో వున్నా భిన్న మార్గావలంబులే. ఎవరిరంగంలో వారు, ఎవరి వ్యక్తిత్వంలోవారు గొప్పవారు, అనుచరకోటి కల్గినవారు. తమ వునికిని గుర్తింపచేసుకోగలిగినవారు. అటువంటి వారిరువురూ ఒకేసారి పార్లమెంటుకు ఎన్నికకావడమనేది కాకతాళీయమైనా, విశేషమైన సంఘటన.


పాటిల్ 1967 ఎన్నికలలో స్వస్థలంలో ఓడిపోయాడు. ఇప్పుడు పరరాష్ట్రం లోనే గెలిచాడు. కృష్ణమీనన్ ప్రపంచ పౌరుడుకాబట్టి, ఆయనకు అన్నిస్థలాలు స్వస్థలాలేకాబట్టి, బొంబాయిలో రెండు సార్లు ఓడిపోయి, పట్టువీడకుండా అను కూల పరిస్థితులు ఏర్పడినతర్వాత పశ్చిమబెంగాల్‌నుండి విజయంపొందాడు. మహారాష్ట్రుడైన పాటిల్ గుజరాత్‌లో విజయం పొందడం, మళయాళీయుడైన మీనన్ బెంగాల్‌లో ఎన్నికకావడం వారి వ్యక్తిత్వ ఆధిక్యతలేకాక, జాతీయ ప్రాంతీయ తత్వాలకు అతీతమైన మన రాజ్యాంగ వ్యవస్థకుకూడా కీర్తి దాయకమనే మా అభిప్రాయం. అందు వల్లే పాటిల్‌ను ఎన్నుకున్న బనస్కాంత వోటర్లను, మీనన్‌ను ఎన్నుకున్న మిడ్నపూర్ వోటర్లను అభినందిస్తున్నాము.


మిడ్నపూర్‌లో మీనన్‌విజయానికి తెలుగువోటర్ల భాగంకూడా అనల్పంకావడం తెలిసింది. కృష్ణమీనన్‌గారి వార వత్రి కలోవ్యక్తిత్వమైన ఒక ఎలక్షన్ వార్తా చిత్రంలో తెలుగువ్యాపారస్తులు, తెలుగు నినా దాలు కనపడినవి. తెలుగుప్రజల సమావే శంలో మీనన్‌గారి వువన్యాసపు బొమ్మగా వుంటుంది అది. అందువల్ల

కృష్ణమీనన్ విజయంలో మనభాగమూ వుంది. స్వంత గ్రూపుకవర్గాలలో అనేక గెల్పలేకపోయిన ఈ ఇద్దరు నాయకులు, పరాయిచోట ఒకటే ఒకే రోజున గెలవడం గమనార్హమైన మరో విశేషం.

పాటిల్ పార్లమెంటులో ప్రమాణస్వీకారం చేస్తుంటే కాంగ్రెస్ సభ్యులే కాకుండా, ప్రతిపక్ష సభ్యులుకూడా దీర్ఘ హర్షధ్వా నాలు చేశారట. అంతేకాదు ఒకసభ్యుడు ఆ సమయంలోనే ఒక వ్యాఖ్యానాన్ని వినీ వినబడకుండా వినిరాడట– "రాజ్యాంగానికి విధేయుడుగావుండటమే కాక, బలాబలాలనుతారుమారు చేయును" అనికూడా ప్రమాణం స్వీకరించ మన్నట్లుగా ఆ సభ్యుడు చమత్కరించా డట. అప్పుడు సభ్యులందరూ గొల్లున నవ్వారనుకొండి, ఆ చమత్కారంలో పెద్ద అర్థమే గర్భితమైవుంది. కాంగ్రెస్ ముఠా రాజకీయాల్లో ఒక వర్గ నాయ కత్వం పాటిల్‌ది. కాంగ్రెస్‌లో అను ల్లంఘనీయుడైన వ్యక్తి పాటిల్. పాటిల్ పార్లమెంటుకు రావడమంటే, కాంగ్రెస్ బలాబలాల పునర్వ్యవస్థీకరణ జరగడమేకాదు, అంతర్గత రాజకీ యాలలో సంచలనంకూడా ఎక్కువ కాబోతుంది. పాటిల్‌ను మంత్రివర్గంలోకి కామరాజ్‌ను తీసుకున్నట్లే తీసుకుం టుందో, లేక గ్రూపుగానే తీసుకుంటుందో తెలియదుగాని; తీసుకోవడంవల్ల మంత్రి వర్గానికి బలం చేకూరుతుందనిమాత్రం చెప్పవచ్చు. మంత్రిగా తీసుకోబడినా లేకపోయినా, పార్లమెంటులో పాటిల్ ప్రాతినిధ్యం ప్రభుత్వవిధానంలో మధ్య మార్గావలంబనకు దోహదకరమవుతుంది. అట్లనే కృష్ణమీనన్ ప్రాతినిధ్యం కాంగ్రె సులోని వామపక్షీయులకు- కమ్యూ నిస్టు తదితర పార్టీలవారికి ప్రోత్సాహ కరంగా వుంటుంది.

పాటిల్, కృష్ణమీనన్‌లు ఇరువురూ పార్ల మెంటులో వున్నంతకాలం అనుభవజ్ఞులు వీరి పేరు ప్రతిష్ఠలు, శక్తిసామర్థ్యాలు, అనుభవ వివేకాలు క్లిష్ట పరిస్థితులు మరింత క్లిష్టమగుటకుగాక, దేశం క్లిష్ట పరిస్థితులను అధిగమించుటకు వుప యోగపడాలని అభిలషిస్తున్నాము. దేశ సమస్యల పరిష్కారంలో వ్యక్తిగతమైన ఇష్టాయిష్టాలకంటే, దేశహితమైన దాన వీర దృష్టిని అలవరచుకోవలసిందిగా కూడా కోరుతున్నారు. విజయులైన పాటిల్ - మీనన్‌గారలను మరోసారి అభినందిస్తున్నాము.





# ఈ వారం విశేషాలు

### కేరళ ముసలం

కేరళలో ముసలం ముసుగువదిలి బయటపడిపోయింది. ఆర్థికమంత్రి పి. కె. కుంజు (సోషలిస్టుపార్టీ) రాజీనామా సమ ర్పించేశారు ఎట్టకేలకు. ఆతనిమీద అవి నీతి ఆరోపణలు వచ్చాయని, వాటిపై కమిషనువేసి విచారణ చేయవల్సివుందని నంబూద్రిపాద్ నోటీసుయివ్వడం, కుంజు గారు యీ రాజీనామా పంపడం ముసలం గాక యింకేమవుతుంది? సోషలిస్టుపార్టీ తరపున ఇంకొక్క మంత్రి వున్నాడు. ఆయనకూడా రాజీనామాయిచ్చే తప్పుతుం దాడో లేదోచూడాలి. వాళ్ళపార్టీ మీటింగు లేపు 17 తేదిన జరుగనున్నదట.

పాత రైట్ కమ్యూనిస్టులతో వుండే వైరుధ్యం మరొకటి. లెఫ్టు, రైట్ల మధ్య సవతిపోరు వుండనేవుంది. సోష లిస్టులతోబాటు రైట్లూ తప్పుకోవడమే నేమో మార్క్సిస్టులు కోరుకుంటున్నది. అసెంబ్లీలో రైట్ల బలం 19 మందే.

ఆరోపణలు వుండడానికేమో చాలా మంది మంత్రులమీద వున్నవి. లెఫ్టుల మంత్రి(అడవులమంత్రి) కృష్ణన్, ఆరోగ్య మంత్రి (కర్షక తొయిలాలీల మంత్రి) గార్లపైకూడా ఆరోపణలు లేకపోలేదన్న వున్నాయని వారిమీదకూడా యిట్లనే కమిటీవేసి విచారణ ఎందుకు జరిపించ లేదు అని నంబూద్రిపాద్‌ను కొందరు నిలేసి అడుగుతున్నారు. ఏమైతేనేం కేరళ మంత్రివర్గ బండారం యిదీ!

ఈ మంత్రివర్గ వైషమ్యాలమధ్య ఇరిక్కి ప్రాజెక్టు పనులు గిల్సిపోయాయి. ఈ రెండేళ్ళల్లో 12 వేల కొత్త వుద్యోగాలు కల్పించబడి ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, బడ్జెటూ ఛిన్నాభిన్నం చేయబడ్డాయి.

మంత్రిమండలి సమావేశం ఆఖరు క్షణంలో వాయిదావడ్డదంటే వైషమ్యాల స్థాయి అర్థం చేసుకోవచ్చు. కుంజు గవ ర్నర్‌గా రాజీనామాయిచ్చేశాడంటే ప్రత్యక్ష

### పనిటాటాలేదు– కానీ జీతంయిచ్చారు!

ఇది మనదేశానికే తగింది. పని దాటా లేకుండా జీతమివ్వటమనేది, పోనీకాదు, రెండుకాదు దాదాపు 8 నెల్లు జీతమిచ్చారు వుద్యోగం చూపకుండా. ఈయన వొక ఐ.సి. ఎస్. ఆఫీసరట. గతంలో కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా వున్నారట. 8 నెల్ల నుంచి ఆయనకు వుద్యోగమేమీ చూపకుండానే జీతంమాత్రం ఇస్తు దట. లోకసభలో అప్పం డిప్యూటీ మంత్రిగారే సెలవిచ్చారు.

యుద్ధానికి సముఖంగా లేనట్టే ననుకో వాల్నా? ఏమో, అది కేరళ. ఏమైనా జరగవచ్చు అక్కడ.

### ప్రధాని 'టూరు' ఖర్చు!

ఇటీవల జరిగిన బీహార్ మధ్యంతర ఎన్నికలప్పుడు ప్రధానమంత్రి ఇందిరమ్మ పర్యటనకైన ఖర్చును 7 లక్షల రూపాయ లకు బిల్లుచేసి బీహారు ప్రభుత్వం కాంగ్రెస్ అధ్యక్షులకు పంపిందని వొక పత్రికలో వార్తవచ్చింది. ఇది గలాటా అంటూ పార్ల మెంటులో రగడ జరిగింది. సెక్యూరిటీ ఏర్పాట్లఖర్చు యింకదేనికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసినట్లుగా తనదృష్టికి రాలేదంటూ లా మంత్రిగారేదో సమా ధానం చెప్పారు. చూడబోతే లోపాయి కారీగా ఏదో జరిగినట్లేవుంది, పార్టీకి ప్రభుత్వానికి మధ్య తెరలులాగేసేదాంట్లో కాంగ్రెస్‌పార్టీయే మిగతా పార్టీలకుకూడా విద్యనేర్పింది, నేర్పుతున్నది మరి!

### పార్లమెంటు సభ్యులఖర్చు

పార్లమెంటు సభ్యులకు దినభత్యం 31

—కొరవ 7 వ పేజీలో

# జనవాణి

### చంద్రిక కథ

జమీన్‌రైతులో ధారావాహికగా వెలువ రించిన 'చంద్రికకథ'ను మేము ఆసక్తి తోనే చదివాం. ఇది నవలమాత్రంకాదు, చారిత్రకంగా విశేష ప్రాధాన్యమున్న రచనే. మన వీరేశలింగంపంతులు గారూ, వితంతువివాహాలూ, ప్రేమ వివా హాలూ అన్నీవున్నాయి. కానీ మధ్యమధ్య వ్యాసాల్లాగా లో లెదు విషయాల శాఖా చంక్రమణం కొంత ప్రతిబంధకంగానే వుండింది.

కొంతదాకా కథ చాలా ఉత్సాహ లంగానే సాగింది. వితంతువు కలాలక్ష్మి పెండ్లిమీద చెక్కకోర్కెతో పంతులుగారిని ప్రార్థించడం, ఆయన వరుడి ఎన్నిక విషయంలో అంతజాగ్రత్తపడడం, తీరా మోసి విశాల హృదయుడు గోపా లయ్యంగార్ ప్రథమ దూష్టి ప్రేమలో (Love at first sight)పడి పనిపిల్లను మోహించి పెండ్లాడేదంపరకు నవల బాగుంది, అతర్వాత సోమనాథయ్యర్ భార్యాభర్తలమధ్య దెబ్బలాటలు, విశా లాక్షికూడా విధివైపరీత్యంవలన దాంపత్య జీవితంనుండి దూరం కావడం - కావాలని 'ట్రాజెడీ'కి మళ్ళించినట్లుగావుంది.

అప్పటి సంఘంలో యీరకపు వివా హాలవల్ల వారు ఎదుర్కొన్న సమస్యలు, కాల్పనికాక వ్యక్తులుగా వాళ్ళుపొందిన కష్టనష్టాలుమాత్రమే వున్నాయి అప్పటికి నవల ప్రథమదశలోనేవుంది గనుక యీ అపరిపక్వత కనపడ్డదేమో.

అనువాదంలో తమిళసామెతలు కొన్ని తెలిశాయి. మిగిలినభాగాల్లో తెలుగుదనం, తెలుగు నుడికారం బాగారాలేదనే చెప్పాలి. మొత్తంమీద మన యుగపురుషుడు వీరేశ లింగంగురించి ప్రఖ్యాత తమిళరచయిత హ్యాణ్యాకాలరి వ్రాసిన వొక అముద్రిత నవలను వెలువెంగులోకి తీసుకొచ్చినందుకు జమీన్‌రైతుకు అభినందనలే తెల్పుకోవాలి.

చంద్రికకథలో ఫిక్షన్ (Fiction) అంశాలు తక్కువై Fact లాగా 'చరిత్ర' లాగావుంది. తమిళ కట్టుబొట్టు ఆచార వ్యవహారాలు అన్నీ అర్థంలో మాదిరి చూపించారు భారతిగారు. నవల మొత్తం మీద వొక మసాయిదాలా, నివేదికలాగే వుంది. గొప్ప literanary piece కాక పోవచ్చుగాని మన వీరేశలింగంపంతులు గూర్చిన వొక historical accident గా పేర్కొనవచ్చు.

విశాఖపట్నం —కృష్ణ-వేణు-ప్రసాద్

—కొరవ 7 వ పేజీలో

# లోకవృత్తం

లోక్‌సంచారి

- రష్యాలో విమర్శనాస్వాతంత్ర్యాన్ని లోకం చేపట్టడం న్యాయం!
- సబ్సిడీద్వారా పుష్టిగల ఆహారం-నిక్సన్ నూత్న పథకం
- రష్యా-అమెరికాలవల్ల లోకులకు వచ్చే కొన్ని చిక్కు సమస్యలు
- చైనా రష్యాల బూతుల పంచాంగం

ఈయన రెండవ జనరల్! సోవియట్ రష్యా అవలంబించే దేశీ, విదేశీ నీతిని వివరించి, విమర్శించి, నిర్మాణాత్మకంగా కొన్ని సూచనలు చేసిన జనరల్ వ్లాసోవ్ మొదటివాడు. ఆ వ్యూహ విమర్శకుడుగా బయల్పడిన గ్రిగోరెంకో రెండవ వాడు.

చెక్ సీమపై ఆక్రమణ చేయకముందే మొదటి జనరల్ హితబోధ చేశాడు. యుగొస్లావియా, చెక్ సీమలవద్ద రష్యా పాఠాలు నేర్చుకోవలెగాని వాటిపై దూకరాదని ఆయన తెలియజేశాడు. అమెరికాతో, పశ్చిమయూరప్‌తో మైత్రిని సాధించడానికి మార్గాలున్నవని కూడా ఆయన తెల్పినాడు.

ఈ జనరల్ ప్రభుత్వనీతి గిట్టని విద్యార్థులకోవకు చెందినవాడన్నారు. ఆ ముఠాకు చెందిన వారినిద్దరను సోదాచేశారు. సోవియట్ విరుద్ధచర్యలు చేసినాడనే ఆరోపణపై ఈతణ్ణి అరెస్ట్ చేశారు.

నిజానికి ఈనాడు రష్యాలో ఎవరూ సోవియట్ ప్రభుత్వ విరోధం చేయరు. అందులో విద్యార్థులనసలే చేయరు. వారి చర్య కొసిగిన్ లేక బ్రెజ్నెవ్ పద్ధతులకు వ్యతిరేకం కావచ్చును.

వ్యక్తులను విరోధించడం వేరు, ప్రభుత్వనేతల విధానాలను వ్యతిరేకించడం వేరు. ఈ భేదం లేకుండా ప్రతివిమర్శకుని ఆ దేశంలో జైల్లో కుక్కితే, అది వ్యగతికి అనుకూలమైన నడవడి కాదు.

సోవియట్ రష్యాలో విమర్శకులకు-వీరూ కమ్యూనిస్టులే, వర్కా లెనినిస్టులు అందులో నూ!- అహింసా పూర్వకమైన గాంధేయ ప్రక్రియ శరణ్యం. ఎదటివారిని ద్వేషించకుండా, ప్రేమతో తామనదల్చిన వెల్లడిచేయడమే కర్తవ్యం.

'శీతల యుద్ధం' సమాప్త మవుతున్నందున రష్యాలోని ఈ విమర్శకుల విషయం లోకం పట్టించుకోదా? అట్లయితే భారత సర్వోదయోద్యమం, బెర్ట్రాండ్ రస్సెల్ అధీనంలోని స్వీడ్రా రక్షకసమితి ఇట్టి ఉద్యమాలను పట్టించుకోవలెను.

బలవంతుల నెదిరించేవారికి అండదండలను సమకూర్చడం చాల అవసరం.

బలవంతులు దుర్మార్గులు కాకపోవచ్చును; ఆక్షేపించేవారి వాక్యాలన్నీ ఆధారభూతం కాకపోవచ్చును, అయినప్పటికీ విమర్శకులకు రక్షణ వుండడం బలవంతులకే మంచిది. మున్ముందు బలవంతుల కానంగతి తెలుస్తుంది.



ఓడమీద ఏకాకిగా ప్రపంచ విహారంచేసిన బ్రిటిష్ నావికుడు రాబిన్‌నాక్స్ జాన్‌స్టన్ అసాధ్యమే మొత్తానికి. 312 రోజుల్లో 32 అడుగుల పొడవు బొంబాయి ఓడమీద (మూడేళ్లక్రితం బొంబాయిలో కొన్నాడట యీ ఓడను) 30 వేల మైళ్లు చుట్టుతిరిగి ప్రపంచమంతా సముద్రంమీద ప్రయాణించాడు. ఆ ఓడ బొంబాయిదికాబట్టి అది సాధ్యమైందని మనమూ గర్వపడొచ్చునేమో!

అమెరికాలో విద్యార్థిలోకంలోని అలజడి విషయం, నీగ్రోల హక్కుల విషయం పట్టించుకున్నట్టే, రష్యాలో విమర్శనా స్వాతంత్ర్యాన్ని లోకం చేపట్టడం న్యాయం. లోగా ఇది జరిగివుంటే చెక్ సీమపై ఆక్రమణ జరిగేది కాదేమో?

• • •

రష్యాలో జరిగిన పై చర్యకంటె ప్రాముఖ్యంగలచర్య ఒకటి అమెరికాలో జరిగింది. ఆ సీమలోని పేదలకు పుష్టిగల ఆహారం 'సబ్సిడీ' ద్వారా సప్లయి చేయ బోతారు. ఇదీ నూత్న నిక్సన్ పథకం.

రక్షణవ్యయం తగ్గింది సాంఘిక సంక్షేమానికి ఈ ప్రెసిడెంట్ ఇవ్వబోడని అనుకున్నారు. కాని ఇప్పుడు ఇవ్వబోతున్నాడు. రక్షణవ్యయం జాగ్రత్తగా తగ్గిస్తే, రక్షణ కార్యక్రమానికి అపాయం వుండదు. సంక్షేమ కార్యక్రమానికి లాభిస్తుంది.

అమెరికాలోని పేదలకు నిక్సన్ ప్రభుత్వం చేసినట్లుగా ప్రపంచంలోని పేదలకు ఇతరదేశాలు చేయవలెను. అందుకై వృద్ధిలోవున్న దేశాలు తమ ఆదాయంలో ఒకశాతం వృద్ధికివచ్చే దేశాల క్షేమంకోసం వ్యయం చేయవలసిందని అన్నారు. అది అమలయ్యే దెన్నటికో? ఈ లోపుగా ప్రపంచసంస్థకుచెందిన ఎన్ని సమావేశాలు వృద్ధికివచ్చే దేశాలకోసం పథకాలు వేస్తూ జరుగుతున్నవో లెక్కలేదు.

• • •

రష్యాలో, అమెరికాలో వేర్వేరుగా జరిగే ఘటనలను గూర్చి విన్నాం. ఈ ఉభయులవల్ల లోకులకు చిక్కులువచ్చే సమస్యలు కొన్నివున్నవి. అందులో ఒకటి హిందూమహాసముద్రంలో ఆధిపత్యం ఎవరిది అనే అంశం.

బ్రిటిష్ సింగపూరు, మలేషియా ప్రాంతాలనుంచి తన నౌకాదళాలను తీసుకుని పోగానే, ఆ ఖాళీలాగాలో ప్రవేశించడానికి అమెరికా, రష్యాలు ఉద్యమించినవి. ఇప్పుడు చైనా-పాక్ సీమలు అందుకే పూనుకుంటున్నవని వినికిడి. ఇటువంటప్పుడు మనం ఆస్ట్రేలియా, సింగపూర్, మలేషియా వగైరాలతోకలిసి ఆ రంగాన ఏదైనా చేయవద్దా?

—కొరవ 11 వ పేజీలో

# ఈసారి రాష్ట్రపతిత్వానికి ప్రధానికి అంగీకృతుడైన అభ్యర్థి ఎవరో?


చైనా మనమీదకు నిజంగా దూకనున్నదా? గతమాసంలో నాథూలా వద్ద చైనా యిచ్చిన అంతిమ సందేశం అర్థమేమి? ఆ సందేశం తరువాత కొంత గడబిడ జరిగి ఆగిపోయిన కారణమేమి?

మా దృష్టికి ఒకటే కారణం కన్పిస్తున్నది. మనం చైనాతో సమాధానమార్గాన్ని కోరడం చైనాకు కంటకంగావున్నది. మనమీద పాకిస్తాన్ విరోధంతోవుంటే తనకు మేలు. మనతో సమాధానపడితే అవకాశం కుదరదు. మావో బోధించిన మొదటి సిద్ధాంతాలు, వేసిన పథకాలు, ఎత్తుగడలు ఎటువంటివైనా, అవికూడ అటు పాక్‌ధోరణిలోకి దిగజారినవి. చైనా-పాక్‌సీమలు రెండూ ఇండియాను ద్వేషించి తీరవలెనని దలచుకున్నవి. అయినా మనం రెంటితోనూ సమాధానాన్నే కోరుతున్నాం. పాక్ ప్రజలు చైనా ప్రజలు మనకు విరోధులు కారు. పాక్-చైనా ప్రభుత్వాలు గంగవెర్రులెత్తి మనపై ద్వేషానలం పురిగొల్పి పిచ్చిచేష్టలు చేస్తే ఆ ప్రభుత్వాలకే అది నష్టదాయకం.

యాహ్యాఖాన్ ఢాకాలో వున్నపుడు నాథులావద్ద అంతిమ సందేశపు నాటకం జరిగింది.

1965 పాక్ - భారత యుద్ధ సమయంలో తన సాయాన్ని ప్రకటించి చైనా పాక్ నాయకుల కృతజ్ఞతను పొందినది.

పాక్ తూర్పున పలుకుబడిగల ప్రజానాయకుడు రెండుసార్లు అయూబ్ పనుపున చైనాకెళ్ళి దాని మద్దతును గ్యారంటీ చేసుకుని వచ్చాడు. ఇందులో మూడు




శక్తులున్నవి - పాక్ నియంతలు, ప్రజానాయకులు, చైనా. ఎవరికి వారు మిగిలినవారిని ఉపయోగించుకుంటున్నామని తలచి, కలిసిపోతున్నారు. కాని యిది అటు చైనాకే ఉపయోగమవుతుందని ఎరగరు.

మన దినేశ్‌సింగ్ కాశ్మీర్‌పై గావించిన ప్రకటనను (అది చురుకుముట్టించుకోవాలె! ఇంతవరకెన్నడూ అటువంటి భాష మనవైపునుంచి వెల్లడి కాలేదు గదా!) ఖండిస్తూ, ఇండియా కవ్వింపు చర్యలను చైనా-పాకిస్తాను గట్టిగా ఎదిరిస్తాయన్నాడు. ఆ విధంగా చైనాతో కలయికను ప్రదర్శించాడు.

ఐతే జాకిర్ హుస్సేన్ అంత్యక్రియలప్పుడు వచ్చిన పాక్ రాయబారితో మన ప్రధాని ముచ్చటిస్తూ మన స్నేహాన్ని వెల్లడించింది. అంతకుముందు యాహ్యాఖాన్ ఒక సంతాప సందేశంలో మనతో స్నేహాన్ని కోరుతూ ప్రకటించాడు.

కనీసం ఇంతటనైనా పాక్‌ప్రభువులు పరిస్థితిని గ్రహించి భారతప్రభుత్వంతో సఖ్యాన్ని నెలకొల్పుకోవడం వారికీ మనకూ మంచిది.

రష్యానియంత కొసిగిన్‌తోగూడా పాక్ చర్చలు జరిగినవి. మన ప్రధాని పాకిస్తాన్ పట్ల రష్యా వైఖరివలన ఇండియాకు కలిగిన అభిప్రాయాన్ని గట్టిగా వ్యక్తం చేసి వుంటుంది. రష్యా వాదవిమంటే ఇండియా కాదు. ఇండియా సిద్ధాంతానికి కట్టుబడి వుంటుంది; అలీనంగా వుంటుంది; తనకు సమీపంగావుంటూ అమెరికా ప్రాపంచిక ధోరణిని తనవలెనే చాలవరకు ఖండిస్తూ వుంటుంది. కాని పాకిస్తాన్ చైనాతో

—కొరవ 11 వ పేజీలో


## శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం - రామతీర్థం.

**ఉభయములు కావలసిన భక్తులకు - సుస్వాగతము.**

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, రామతీర్థం పుణ్యక్షేత్రములో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవములలో ఈ క్రింద తెలుపబడిన ఉభయములు ఖాళీగావున్నవిగాన, భక్తవర్యులు ఈ సదవకాశమును ఉపయోగించుకొని, శ్రీ స్వామివారి కృపాకటాక్షమును పొంది, తరించ ప్రార్థించుచున్నాను. పూర్తివివరములు హెడ్ క్వార్టర్సు ఆఫీసుఅయిన శ్రీ మూలస్థానేశ్వర స్వామివారి (మూలపేట) కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారితో సంప్రదించి ఉభయములను ఏర్పాటుచేసికో వలసినదిగా కోరుచున్నాను. మిగతా ఉభయదారులు వారి వారి ఉభయము రోజునజరిగే యావత్తు కార్యక్రమములకు అయ్యే ఖర్చులు ఒక పదిహేను రోజులు ముందుగా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి చెల్లించి, రశీదు పొందవలెనని కోరుచున్నాను. ఈ సంవత్సరం నూతనంగా తెప్పఉత్సవము ఏర్పాటుచేయుచున్నాముగాన, అట్టి అవకాశమును ఉపయోగించుకొని, శ్రీ స్వామివారి కృపను పొందగోరుచున్నాను.

**ఖాళీగా వున్న ఉభయములు:-**

7-6-69 తేది పురుషామృగ ఉభయము.
12-6-69 తేది నూతనంగా ఏర్పాటుచేయుచున్న తెప్పఉత్సవం
14-6-69 తేది తీర్థవాది (సముద్రస్నాన వుత్సవము.)
(b) పార్వేట వుత్సవము (గుర్రపువాహన వుత్సవము)
(c) అలకలతోపు వుత్సవము.
(d) ధ్వజావరోహణ వుత్సవము.
15-6-69 తేది ఏకాంతసేవ ఉభయము.

**═══ ఒక విజ్ఞప్తి ═══**

బ్రహ్మోత్సవములో యెవరైనా భక్తులు శ్రీ స్వామివారికి - అమ్మవారికి పూలంగిసేవలుగాని - లక్షపత్రి - లక్షకుంకుమ పూజలు - ఏకాదశ రుద్రాభిషేకములు - నవావర్ణపూజలు ప్రత్యేకముగా చేయించ దలచుకున్నవారు, ఒక యిరవైరోజులు ముందుగా తెలియపర్చినయెడల సదరు ప్రత్యేకపూజలు కార్యక్రమం ప్రోగ్రాము పేపరులో ప్రచురించెదమని తెలియపర్చుచున్నాను.

యిట్లు—భక్తజనవిధేయుడు,
శ్రీ వెక్కంటి సత్యనారాయణ,
1st Grade Executive Officer.
శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం—రామతీర్థం.

# నెల్లూరుజిల్లాకు ఒక చక్కెర ఫ్యాక్టరీ కావాలె!

## రైతులు కొత్తగా చెరకు సాగుకు దిగారు; బెల్లం ధర పడిపోయింది; చెరకుకు మార్కెట్ లేదు!

నెల్లూరుజిల్లా రైతాంగానికి కొత్తసమస్య వొకటి ఇప్పుడిప్పుడే ఎదురవుతున్నది. చెరకనేది జిల్లాకు కొత్త వాణిజ్యపు పంట. మూడునాలుగేళ్ల క్రితం అడుగు పెట్టినట్టుంది. గత సంవత్సరం కొంచెం ఎక్కువగానే వేశారు. జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీ ఏదీలేదుకాబట్టి, బెల్లం తయారుచేసి అమ్ముకోడానికి వేశారు. మంచి లాభాలే వచ్చాయి. ఎకరాకు నాలుగైదు వేల రూపాయలుకూడా సంపాదించుకున్న రైతులున్నట్టున్నారు. ఆ లాభాలనుచూచిన ఇతరులు కొందరుకూడా ఈ సంవత్సరం చెరకుసాగుకు మళ్ళారు. అప్పో సప్పో చేసుకొని, ఎకరాకు 1500 రూపాయల దాకా ఖర్చుపెట్టి సాగుచేశారు. మనజిల్లాలో బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతము, ఉదయగిరి సమితి ప్రాంతంలో ఇతరపోట్లతో పోలిస్తే చెరకు ఎక్కువవిస్తీర్ణం సాగైంది. ఉదయగిరివాళ్లు కొందరు బెల్లం తయారుచేసుకున్నా, కొందరు కడపజిల్లాలోని ఖండసారి ఫ్యాక్టరీలకు తోలుకున్నారట. బుచ్చి ప్రాంతం వాళ్ళకు ఆ అవకాశం లేకపోయింది. ఎవరో ఒకరిద్దరు గనపా టి రామచంద్రారెడ్డిగారిని బ్రతిమలాడుకొని ఆయన ఖండసారి ఫ్యాక్టరీకి తోలుకున్నారు; ఎక్కువమంది మాత్రం, గత సంవత్సరంవలెనే ధరవుంటుందని బెల్లం తయారుచేసుకొని కూర్చున్నారు.

నెల్లూరు జిల్లాకు చెరకే కొత్త. బెల్లం తయారీ మరీకొత్త. ఏ గోదావరి వగైరా చోట్లనుండి అనుభవంగలవారిని, పరికరాలను తీసుకొచ్చుకొని, విశేష వ్యయ ప్రయాసలకు లోనైనారు. తీరా బెల్లం తయారయ్యేటప్పటికి, ధర పాతాళానికి పోయి కూర్చున్నది! గత సంవత్సరం 8 వీసెలుగల బుట్ట అరవైరూపాయలు అమ్మితే ఈ సంవత్సరం 30 రూపాయలకు కూడా అడిగేవాళ్ళులేరు. ధాన్యమైతే నెలకాకుంటే, నాలుగేళ్లయినా నిల్వచేసుకోవచ్చు. కాని బెల్లం వంటివి ఎక్కువకాలం వుంటే పనికిరావు; ఎక్కువకాని, తక్కువకాని, ఎంతకో ఒకంతకు అమ్ముకొని తీరాలి. ధరలేక, కొనేవాడులేక బెల్లం తయారుచేసిన రైతాంగం లబోదిబోమని మొత్తుకుంటున్నది. వాణిజ్యపంటల ధరలపరిస్థితి ఈ విధంగానే అస్తవ్యస్తంగా వుంటున్నది. ఒక సంవత్సరం మిరపకాయలు వీశ పన్నెండు రూపాయలు అమ్మాయి; మరుసంవత్సరం ఒకటిన్నర రూపాయకు పడిపోయాయి. వేరుశనగకాయ ఒక సంవత్సరం పుట్టి వెయ్యిరూపాయలు అమ్మింది; మరు సంవత్సరం మూడువందలకు కొనడానికి ముందుకొచ్చినవాడు లేడు. ఈ విధంగా వాణిజ్య పైర్లను నమ్ముకున్న వ్యవసాయ రైతాంగం నాశనం కావలసిన పరిస్థితి వస్తున్నది. ధరలలో ఈ విధమైన హెచ్చుతగ్గులు లేకుండా, ఒక కనీసధరకు ప్రభుత్వ గ్యారంటీ వుంటేతప్ప, రైతులు దివాలా తీయవలసి వస్తుంది. వ్యవసాయ ప్రధానమని చెప్పుకునే మన రాష్ట్రంలో, రైతు పక్షపాతి అనబడే శ్రీ తిమ్మారెడ్డి వ్యవసాయశాఖా మంత్రిగా వున్న మన రాష్ట్రంలో కండ్లతుడుపు మాటలుతప్ప, వ్యక్తిగతంగా రైతుకు ఏ వుపకారమూ జరగడంలేదని చెప్పక తప్పడంలేదు.

ఇంతకూ చెప్పవచ్చినదేమంటే, బెల్లం ధర పడిపోయినా, వున్న ఒక్క ఖండసారి ఫ్యాక్టరీలో అవకాశంలేక కొత్తగా చెరకు సాగు చేపట్టిన ఎంతోమంది రైతులు దాగ దెబ్బతిన్నారు. ప్రారంభంలోనే తీరని నిరుత్సాహం ఎదురైంది. ఇకముందైనా ఇటువంటి కష్టనష్టాలు లేకుండా, మార్గాలాలోచించాలని మా వుద్దేశం. 1968-69 లో సమితులవారీ నెల్లూరు జిల్లాలో చెరకు సాగుక్రింద వున్న విస్తీర్ణం చూడండి–

| | | |
|---|---|---|
| వెంకటగిరి | 13 | ఎకరాలు |
| కోట | 32 | ,, |
| పొదలకూరు | 20 | ,, |
| వెంకటాచలం | 15 | ,, |
| ఇందుకూరుపేట | 145 | ,, |
| ఆత్మకూరు | 20 | ,, |

—కొరవ 8 వ పేజీలో

### రెండవ ఖండసారీ ఫ్యాక్టరీ

నెల్లూరు ప్రాంత చెరకు వుత్పత్తిదార్లకు ఒక శుభవార్త. శ్రీ ఆలూరు రామరెడ్డిగారు ఖండసారి ఫ్యాక్టరీ నిర్మాణానికి సర్వసన్నాహాలూ చేస్తున్నారు. బుచ్చిసమీపం మిన గల్లుగొడ్డులో 5 ఎకరాల ప్రదేశంలో ఫ్యాక్టరీ నిర్మించదలచారు. మెషినరి గిషినరీకి ఆర్డరు ఇచ్చినట్లుంది. నవంబరు, డిసెంబరుకు పని ప్రారంభించాలని రామరెడ్డిగారు శ్రీ పొణకా వంశీధరరెడ్డిసహకారంతో చురుగ్గా పనిచేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ చెరకు తోటలమధ్య వుండబోతుంది కాబట్టి, ఇటు రైతులకు, అటు ఫ్యాక్టరీకి అనుకూలమై లాభదాయకం కాగలదని ఆశించవచ్చు.



మైసూరురాష్ట్రంలోని మాండ్యాజిల్లా– దేశంలో వ్యవసాయ విప్లవంవచ్చి, బంగారు పంటలు పండిస్తున్న ప్రాంతాలలో ఒకటి. ఆ వ్యవసాయాభివృద్ధికి చిహ్నమే పంకర మొక్కజొన్న పైరు, ఆ రైతుల–ఆశ్చర్యంతో చూస్తున్న అధికారులు.


### తెగుళ్ళ నివారణకు కార్యక్రమం

# బి. హెచ్. సి. 10%

నాట్లువేసిన 10, 15 రోజులకు ఒకబస్తా బి. హెచ్. 10% (గమాక్సిన్) 3 ఎకరాలకు చల్లాలె.

తర్వాత 21 రోజులకు ఎండ్రిన్ 250 మి. గ్రా. చల్లాలె.

ఆ పిమ్మట 21 రోజులకు మరో 250 మి. గ్రా. ఎండ్రిన్ చల్లాలె.

ఈ విధంగా చేస్తే మీ పైరుకు తెగులనేది ఆశించదు. ఒక్కసారి పరీక్షించి చూడండి.

నమ్మకానికి—గుణానికి మా

నాగలిమార్కు

మందులనే వాడండి.

## ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్సు

ప్రైవేట్ లిమిటెడ్.

నెల్లూరు–2.


### సారస్వత సమారాధన

# కీ. శే. దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి

(బ్రతికున్న రోజుల్లోనే కవి పండితులకు గుర్తింపు అంతంతమాత్రంగా వుంటున్న నేటి సమాజంలో – చచ్చిపోయిన తర్వాత వారిమాట అనుకునే దెవరు?

దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు మరణించి నాలుగునెలలైంది. వారి సాహిత్య వ్యక్తిత్వాన్నిగూర్చీ, వారి పాండిత్య విశేషాలనుగూర్చీ నిగ్గుతేలుస్తూ, విలువకడ్తూ బండి నాగరాజుగారు వ్రాసిన వ్యాసానికను దిగువ ప్రచురిస్తున్నాము. –సం. జ రై.)

తెలుగు సారస్వతం కడుపుకూటి వేశ్య వంటిదైంది. రాజకీయానికి పనికిరానివాడు కూడా సాహిత్య క్షేత్రపాలకుడవుతున్నాడు! ఈ పీఠంలో ఏదో నోటికొచ్చింది కొట్టుకొచ్చేవాడే వస్తాడు. బజారునబడి గావుకేకలు పెట్టే రాడినే కవి అని, పండితుడని, పరిశోధకుడని సంపూజిస్తున్నది జనతకూడా. ఇలాంటి స్థితినే వర్ణిస్తున్నది యీశ్లోకం–

"ప్రాదీనో రసనాంచలః పరిచితాః
శబ్దాః కియంతః క్వచిత్
క్షోణీంద్రో నియామకః పరిషదః
శాంతాః స్వతంత్రం జగత్
తద్యూయం కవయో వయం వయమితి
ప్రస్తావనా హుంకృతిః
స్వచ్ఛందం ప్రతిసద్మ గర్జత వయం
మూకవ్రతాలంబినః"

[తాత్పర్యం: పండితు లిట్లా అంటున్నారు: "నాలికస్వాధీనం, కొన్నిశబ్దాలు పరిచితమైవున్నవి, యెక్కడా రాజు నియామకుడు లేడు, పరిషత్తులు శాంతంగా వున్నవి, కనుక మేము కవులమంటే మేము కవులమని ప్రతిగృహంలో మీరింక గర్జించండి మేము మౌనంగా వుంటాము." చూ. నేటికాలపు కవిత్వం–276 పేజి ]

### శ్రీ బండి నాగరాజు

ఐతే యీ గుంపంతా కాలప్రవాహంలో నిన్నపోయింగా నిర్దయగా కొట్టుకొనిపోక తప్పదు. సరంలేం నాలిక ఆ నాడు ఏమీ మాట్లాడలేదు. సత్యపరతంత్రులైన ద్రష్టలు వరుడే కాలప్రవాహాన్ని అనాయాసంగా ఎదురీది నిలవగలడు. ఆ నాడు ఆ మహా వ్యక్తి జీవితకట్టడానికి సామాన్యుడికి అలవి గానిపని. ఈ సత్యాన్ని గుర్తించి నిష్కామంగా సారస్వతార్చనచేసే విబుధులు తెలుగుదేశంలో చాలా కొద్దిమంది. వారినైనా మనం వినుక్కలిగించకుంటే, ఎంతో మేలుచేసినవాళ్ల మవుతాం. ఏదో రాగద్వేషాంజనాలతో అపరాధాలెంచిగత్తే వాళ్ళే ఎక్కువ.

తనకు తెలిసిన విషయాన్నిబట్టి, తాను నమ్మిన సత్యాన్ని ఆరాధిస్తూ, తనకు తోచినరీతిలో నిరహంకారంగా సారస్వత

—కొరవ 10 వ పేజీలో




## ⊕ జొన్ననాము తిని 11 పశువుల చావు- డాక్టర్లకు జీపునివ్వ నిరాకరించిన సమితి వైఖరి - రైతు ఆవేదన!
## ⊕ సర్వేపల్లి - తనయలి విద్యుచ్ఛక్తి
## ⊕ చంద్రశేఖరపురం దొంగతనాలు- దౌర్జన్యాలు, పోలీస్ నిర్లిప్తత
## ⊕ నగలకోసం భార్యను చంపిన వ్యక్తికి రెండేళ్ల కఠినశిక్ష
## ⊕ రాష్ట్రపతి మరణానికి సంతాప సభలు

### పశువుల దుర్మరణం

సూళ్లూరుపేట తాలూకా మాదిళ్లపాడు గ్రామంలో ఎత్తవుళ్యాలకి బర్రెలు వగైరా 11 పశువులు దుర్మరణంపాలైనవి. వేనాటి సుబ్బారెడ్డి అనే రైతు హైబ్రిడ్ జొన్న వేశాడు; కోశాడు; కాని ఆ పొలాన్ని దున్నలేదు; ఆ మొక్కలు మళ్ళీచిగిర్చాయి. పశువుల మేతకు బాగున్నదని 8 తేది ఉదయం 30 పశువులను ఆ పొలంలోకి తోలాడు. ఆ నాము పైరును మేసిన పశువులు పడిపోయ్యాయి. ఆ రైతు ఆందోళనతో సూళ్లూరుపేటకు పరుగెత్తాడు. సమితి పశువైద్య శాఖాధికారికి, ప్రభుత్వ పశువైద్య శాఖాధికారికి నివేదించాడు. వాళ్ళిద్దరూ మందులు సేకరించుకొని మాదిళ్ళపాడుకు పోవడానికి సిద్ధమయ్యారు. అవూరు సూళ్లూరుపేటకు ఆరుమైళ్లదూరం. పోవడానికి ఏదైనా వాహనం కావాలి; బాక్సీలు గీక్సీలు దొరకలేదు; బస్సులు లేవు.

సదరు సుబ్బారెడ్డి సమితి ఆఫీసుకు పోయి ప్రెసిడెంటును జీపు అడిగాడు. మేనేజర్నుకూడా అడిగాడు. బి. డి. ఓ. వూళ్ళోలేడు. ప్రెసిడెంటుమీద మేనేజరు, మేనేజరుమీద ప్రెసిడెంటు చెప్పుకొని, కాలయాపనచేసి, ఆ ధరువ ఇవ్వడానికి లేదన్నారు. సుబ్బారెడ్డి ప్రాధేయపడ్డాడు; కాని ప్రయోజనం లేకపోయింది. ప్రెసిడెంటుగారి కాళ్ళకి మొక్కుతూ; సుబ్బారెడ్డి, డాక్టరిద్దరు బస్సులోపోయి పదకొండుగంటలకు వూరుచేరారు. అప్పటికే 11 పశువులు చనిపోయివుండినాయి. డాక్టర్లు చికిత్సచేసి మిగిలిన పశువులను కాపాడగలిగారు. ముందుగా చికిత్సకు అవకాశముండివుంటే, ఆ 11 కూడా బ్రతికి వుండేవని వారన్నారు.

వేనాటి సుబ్బారెడ్డి కలెక్టరుగారికి దాఖలు చేసుకొన్న పిటిషను సారాంశమే పై కథనం.

రైతుకు బిడ్డ ఎంతో గొడ్డు అంత. కావైనా వస్తుంటాడుగాని, గొడ్డును వస్తే పెట్టడు. తనకు నష్టిచేస్తే ప్రభుత్వ సహాయాలుకావు, గొడ్డుకు అయ్యేనష్టం భర్తీ కాదు. ఇదంతా చెప్తుంటే వినేవాళ్లేం. మొన్న ప్రత్యక్షంగా చూడటమే జరిగింది. సుబ్బారెడ్డి తన పశువులకు సంభవించిన విపత్తునుగూర్చి చెప్తుంటే అతని కళ్లు ఎర్రబారాయి, చెమ్మగిల్లాయి. 4 5 వేల రూపాయల నష్టానికాదు, కాపాడుకునే అవకాశముండికూడా కాపాడుకోలేకపోయాననే అనేదే బాధ అని సుబ్బారెడ్డి అన్నాడు. రామకృష్ణారెడ్డి కేవలం సమితి ప్రెసిడెంటేకాదు, రైతుకూడా. రైతుగా వుండి కూడా రైతు ఆవేదనను అవగాహన చేసుకో లేకపోయాడే అని అతని బాధ. జీపు ఇవ్వడం చట్ట విరుద్ధమేమీకాదు, సమితి విస్తరణాధికారి అడిగినప్పుడు ఇవ్వడం చట్టవిహితం. అదికూడా గుర్తించలేదు సమితి ప్రెసిడెంటు అని వాపోతాడు సుబ్బారెడ్డి.

ఏమైతేనేమి జొన్ననాము విషమని తెలియక 11 పశువులను పొగొట్టుకున్నాడు; సమితివాళ్ళ సహకారం లభించక వాటిని కాపాడుకోలేకపోయాడు. ఈ విషాదగాథ వింటుంటే నిజంగా హృదయం ద్రవిస్తుంది. సజల నయనాలతో సుబ్బారెడ్డిని చూచినపుడు ఎదుటివాడికి కళ్ళు చెమ్మగిలుతాయి. ఇదీ మన పంచాయతీ రాజ్యం! ఈ సంఘటనమీద ఇంతకంటే ఏమి వ్యాఖ్యానించగలం?

### విద్యుచ్ఛక్తి

పేరుగొప్పేగాని, కించిత్‌కూడా అభివృద్ధిలేని సర్వేపల్లికి ఎట్లనో విద్యుచ్ఛక్తి వచ్చిందంటే సంతోషించాల్సిన విషయమే! పార్టీలు పెట్టుకోవడం, కొట్టుకోవడం, చావడం, వేనకువేలు కోర్టులకు కేసులకు తగలేసుకోవడం తప్ప, గ్రామాభివృద్ధికి పాటుపడడం తెలియని సర్వేపల్లివాసులు, విద్యుచ్ఛక్తిని సంపాదించుకోడానికి శ్రమదానంక్రింద మూడువేలరూపాయలు నానాకష్టపడి సేకరించి, విద్యుచ్ఛక్తి పొందగలగడంకూడా ఆనందించాల్సిన విషయమే.

ఎట్లనో సర్వేపల్లిగ్రామ వుభయకవిమిత్రుడైన సరపంచ్ శ్రీ చిట్టమూరు సుందరరామరెడ్డి కొందరు యువకుల సహకారంతో పిగులాడి కరెంటుతెమ్పుకో గలిగాడు. ఈ మధ్యనే సమితిలోని నాలుగైదు గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభించింది కాబట్టి, లెక్కలు చెప్పుకునే ధామ్య దొరికింది సమితిరాజా శ్రీ దశయ్యకు!

సూళ్ళూరుపేట తాలూకా తనయలి విద్యుద్దీపాలకు జి. స. ఛేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి 2 తేది ప్రారంభోత్సవం జరిపారు. కానసనభ్యుడు శ్రీ పిట్టల వెంకటసుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు.

సరపంచ్ శ్రీ దశరథరామానాయుడు రోడ్డు, ఆస్పత్రి కావాలన్నారు. శ్రీ బద్దెపూడి పేరారెడ్డి తాలూకా సమస్యలన్నిటినీ ఓపిగ్గా నివేదించాడు. గణపర్తి మార్కండేయులు నాయుడు, శ్రీనివాసులురెడ్డి ద్వయం (సమితి రాజాలు) పుపన్యసించారు. చంద్రశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణాన్ని సమితి చేపట్టాలని, ఆస్పత్రి విషయం తాను శ్రద్ధ వహిస్తానని చెప్పారు. ఆనం సంజీవరెడ్డిగారు సోమశిలను గూర్చి మాట్లాడారు. సోమశిల అంటే పూర్తి పథకము, డెల్టా వారికే పరిమితమయ్యేదికాదు అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

విద్యుచ్ఛక్తిశాఖ డి. ఇ. శ్రీ శ్యామసుందర్ కూడా పుపన్యసించారు.

### చంద్రశేఖరపురం దొంగతనాలు, దౌర్జన్యాలు

8 తేది కొండబోయినపల్లె పొలంలో మేపుకొంటుండిన గొర్రెల్లో ఒక యానాది వాడు ఒకగొర్రెను దొంగిలించుకొనిపోయి ప్రక్కన వాగులో చంపి తినుక పోలో తుండగా పట్టుకొని చంపిన గొర్రెతోసహా అతన్ని చంద్రశేఖరపురం పోలిస్ స్టేషన్లో అప్పగించగా; విచారణకూడా లేకుండా అతన్ని వదలివేశారు.

ముండ్లపాడు గ్రామస్తుడు కొండారెడ్డి ఓబయ్య జొన్న పైరును అతని వ్యతిరేకుల పశువులుతోలి మేపించారు. దీనికి ప్రత్యక్షసాక్షులుకూడా వున్నారు. మునసబుద్వారా చంద్రశేఖరపురం పోలిస్‌కు రిపోర్టు జరిగింది. నెలరోజులైనా యిప్పటికీ విచారణ కూడా లేదు.

ప్రజల ఆస్తిపాస్తులకు రక్షణకూడా యివ్వలేని పోలిస్ ఎందుకు? ఎస్. ఐ. గారు కాపురం కనిగిరి అని, చుట్టపుచూపుగా చంద్రశేఖరపురం వస్తారని, స్టేషనులో కానిస్టేబుల్సేదే పెత్తనమని ఇదివరలోకూడా వ్రాశాము. ఇటువంటి అన్యాయాలను ఎస్. పి. గారు సహించరని మాకు తెలుసు. మా విశ్వాసాన్ని వారు వమ్ముచేయరనే ఆశిస్తాము. -గ్రామస్తుడు.

### నగలకోసం భార్య హత్య— భర్తకు శిక్ష

కనిగిరి తాలూకా చింతంపాలెంలో మదతల వెంకటయ్య అనే చినవెంకటరెడ్డి, పాపం, అప్పులపాలయ్యాడట; అతి తీప్పు

—తరువ 12 వ పేజీలో



దేవిరెడ్డి రామచంద్రారెడ్డి (ఊటుకూరు) కుమారుడు శ్రీనివాసులురెడ్డి. తిక్కవరపు శివకోటారెడ్డి (పేడూరు) తనయ బాలస్వర్ణలత. వీరి వివాహం 4 తేది పేడూరులో జరిగింది.

## కూనిరాగాలు



'లోకలిష్ట్'

## ★ దేవరపల్లి పుస్తక భాండాగారం ★★ జవ్వార్ భారతి 'పొయట్స్ కార్నర్' ★★★ మిత్రుల - విశ్వ - కళాశాల కమిటీలో కావలి డి. ఆర్. ★★★★ హైబ్రిడ్ రైతులు – పారిశ్రామికులు

దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారి సాహిత్య వ్యక్తిత్వ విశేషాలను గూర్చి నాగరాజాగారు యీ సంచికలోనే వేరొకచోట వ్రాశారు. ఆ విషయాల జోలికి నేను వెళ్ళదల్చుకోవడంలేదు.

నెల్లూరు రెడ్లలో చెప్పుకోతగిన ధనాఢ్యులై వుండికూడా, విద్యాపావ ఎవరూలేని వారై వుండికూడా యిటీవలి తరంలో నెల్లూరు ధనాఢ్యులైన రెడ్లమధ్య విద్యాదానధర్మాల పోటీలో ఎందుకు పాల్గొనలేదా అనే అనుమానం నన్ను వేధిస్తూ వుంది. అయితే వొకటి- నేటి చాలామంది ధనాఢ్యుల్లో కానవచ్చే దుశ్చారాది దుర్గుణాలలోల్యం లోతీగా కానరాకుండా కేవలం సాహిత్యజీవిగా బ్రతికి పండితశ్రేష్ఠుడుగా ప్రతిష్ఠ సంపాదించి, తన లౌకికపూర్వకమైన యావదాస్తిని చెక్కుచెదరనీకుండా నిక్షేపంగా తన వారసుల కిచ్చి వెళ్లారు. ఈ విషయం చాలామందికి తెల్సిందే. కానీ తెలియందల్లా వారు సంపాదించి భద్రపెట్టిపోయిన మిగతా అలౌకికమైన ఆస్తి సంచయం గూర్చే.

నామటుకు నాకు వార్నిగూర్చి తెల్సింది బహుస్వల్పమే అయినా, చెదురుమదురుగా అప్పుడొకటి అప్పుడొకటిగా చదివినవారి వ్యాసాల తప్ప వారుప్రాసి ప్రచురించిన గ్రంథాలనైనా సరిగా చదివిన పాపాన పోలేదు. కనీసం వార్నిచూచిన జ్ఞాపకం కూడా సరిగాలేదు.

వారి యింట్లో వారు వదిలిపెట్టి వెళ్ళిన స్వంత గ్రంథాలయం చాలా పెద్దదీ, చాలామంచిదనీ విన్నాను. వివిధ విషయాలపై ప్రత్యేకించి చరిత్ర, సాహిత్యాది విషయాలపై వారు తీసుకున్న నోట్సుకూడా చాలా విలువైందనికూడా విన్నాను. ఆ మధ్య అదేపనిగా తంజావూరువెళ్ళి అక్కడి మాన్యుస్క్రిప్టు గ్రంథాలనుండి దాదాపు మూడు నాలుగునెల్లపాటు అదేపనిగా పరిశోధించి ఎంతో నోట్సు వ్రాసుకొచ్చారనీ అంటారు వార్ని ఎరిగిన సాహిత్యమిత్రులు కొందరు.

వారి అపురూపమైన స్వంత గ్రంథాలయాన్ని, వారు వదిలివెళ్ళిన సాహిత్యపు నోట్సుపుస్తకాలనూ ఏదైనా సాహిత్యసంస్థకు అప్పగిస్తే బాగుంటుంది. వారి లౌకికమైన ఆస్తికి వారసులుగా వుంటున్నవారికి యీ సందర్భంగా 'లోకలిష్టు' విజ్ఞప్తి చేస్తున్నాడు.

కావలి కాలేజి జవ్వార్ భారతి గ్రంథాలయంలో 'పొయట్స్ కార్నర్' అనే వొకచిన్న విభాగం పెడుతున్నారు. కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారి గ్రంథాలయం

—తరువ 12 వ పేజీలో


# ఎండ్రిన్ 25% స్పెషల్

మరియు

# —— జైరెక్స్ ——

25% ఇ. సి. స్పెషల్ ఎండ్రిన్‌ను

జింక్ కొరతకు ఉపయోగపడు

జైరెక్స్ 80% ను

కొత్తగా ప్రవేశపెడుతున్నామని

ప్రకటించుటకు సంతోషిస్తున్నాము.

మూటైన, గుణవిశిష్టతగల ఎండ్రిన్‌ను: జైరెక్స్‌ను ఉపయోగించి అగ్గితెగులు—తెల్లకంకి తెగులు తదితర తెగుళ్ళను నివారించుకొని, అధికపంటను పొందుటద్వారా లాభపడి, మమ్ములను ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాము.

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్

ప్రైవేట్ లిమిటెడ్,

నెల్లూరు-2.

## నెల్లూరు ముచ్చట్లు
### విశ్వకర్ముడు

# కోవూరు కోట ముట్టడి!

జిల్లా రాజకీయాల్లో అనూహితంగా, అకస్మాత్తుగా, అప్రకటితంగా యుద్ధం ప్రజ్వరిల్లింది! అన్ని మూలలనుండి కోవూరుకోట ముట్టడించ బడుతున్నది!! ఆ దుర్గాన్ని జి. స. నిలబెట్టుకో గలుగుతుందో, జి. కాం. పట్టుకోగలుగుతుందో అప్పుడే చెప్పలేము.

జి. స. చేర్మెను పదవి ఆమని చెప్పుకోదగిన కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డిమీద అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు సంతకాల సేకరణ జరుగుతున్నది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇద్దరు శాసన సభ్యులు, ఆ సమితిలోని అనేకమంది ముఖ్యులు ఈ కృషిలో నిమగ్నమైవున్నారు. కార్లతో, మనుషులతో మొత్తానికి చాల హడావిడిగా వుంది. ఆ వర్గంవారి వర్తమానాన్నిబట్టి ఇప్పటికి 22 సంతకాలైనట్లు తెలుస్తున్నది. ఈ వర్గంవారు 19 అంటున్నారు. మేము మాత్రం చూడలేదు; అందువల్ల దృఢంగా చెప్పలేము. అయితే 22 కాదు, 27 సేకరించడంకూడా అసాధ్యమేమీ కాదని జి. కాం. వర్గీయులు ఆత్మవిశ్వాసంతో వున్నారు. జి. స. వర్గీయులు తద్భిన్నాభిప్రాయాన్ని కలిగివున్నారు.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి 22 సంతకాలు కావాలట. అది ఆమోదింపబడడానికి 27 మంది కావాలట. మొత్తం సభ్యులసంఖ్య 44.

ఇప్పుడు అకస్మాత్తుగా ఈ వుద్యమానికి ఎందుకు దిగారో, అవసరమేమిటో, ఔచిత్యమేమిటో అర్థంకావడం లేదు. వేమారెడ్డి వెంకురెడ్డిగారు రౌద్రమూర్తై వున్నాడు, విశ్వరూపం దాల్చివున్నాడు. ఇటీవల హైస్కూల్ వార్షికోత్సవాలను ఆధారంచేసుకొని శ్రీనివాసులురెడ్డిగారు చాలా పరుషంగా మాట్లాడారట. అవిద్యావంతుణ్ణి ఎన్నుకున్నామన్నంతవరకు పోయిందట ఆయనధోరణి. వెంకురెడ్డిగారిని ఆ వుపన్యాసాలు బాగ రెచ్చగొట్టినట్లున్నాయి. కోవూరుసమితిలో శ్రీనివాసులురెడ్డి వ్యక్తులకు పేరు చెప్పడానికి అర్హతే దొరకలేదన్న వుపన్యాసాలు, ఇతరచోట్ల వాడబడేమాటలు ఇతరులకు కోపకారణమై వుండవచ్చు. జి. కాం. బృందం కొండూరు బంగాలకట్టు కాదని తెలియజెప్పడం అవసరమనుకొని వుండినావుండవచ్చు. హైదరాబాదు దేబిరింపుకంటె, నెల్లూరులో నిలద్రొక్కుకోవడం మేలని భావించివుండవచ్చు. పంచాయతీ ఎన్నికలు సంవత్సరంపాటు వాయిదాపడినవి గనుక, అంతదీర్ఘకాలం గోళ్ళుగిల్లుకుంటూ కూర్చోవడం ఇష్టం లేకపోయి వుండవచ్చు. శ్రీనివాసులురెడ్డి 'పాపులారిటీ' పొట్టి బూటకమని చాటదలచి వుండవచ్చు. కారణాలేమిటో వూహించడమేకాని, ఇదమిద్ధంగా వారినుండి తెలియడంలేదు.

ఇది కేవలం ఈరాజకీయవాదుల ప్రేరేపణతోనే జరుగుతున్నదనికూడా అనలేము. ఎవరి కారణాలతోవారు స్థానికులుకూడా పెక్కుమంది పట్టుదలతో పనిచేయడంచూస్తున్నాము. ఇందులో సమితి ఉపాధ్యక్షుడు, శ్రీనివాసులురెడ్డి సన్నిహితబంధువైన సిద్దారెడ్డి భక్తవత్సలరెడ్డి, ఇంతవారికి అనుకూలుడుగా వుండినవాడే కాక — ఒడిదుడుకులులేని శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి, శ్రీ బుర్రా రంగారెడ్డి వగైరా వగైరాలంతావున్నారు. సంతకాల ప్రతిఘటనోద్యమంలో జి. స. చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి, శ్రీ సంజీవరెడ్డిగారలు దిగి పనిచేస్తున్నట్లుంది.

• • •

ఈ అవిశ్వాస సంతకాలకు సంబంధించి ఒక వుపాఖ్యానంకూడా వినండి—

చాకచర్ల ప్రెసిడెంటట, పేరు పెంచలయ్య, 13 తేది సాయంత్రం సరాసరిగా మా కార్యాలయానికివచ్చి ఒక ప్రకటన కాగితాన్ని అందించిపోయాడు.

అవిశ్వాస పత్రంలో తనచేత బలవంతంగా సంతకం చేయించారని, "అప్పటి పరిస్థితులలో నేను బ్రతికి బయటపడు మార్గము చేవ్రాలుచేయుట ఒక్కటేనని భావించి ఒక కాగితంమీద చేవ్రాలుచేసి ఎట్లనో బయటపడితిని"ని, శ్రీనివాసులురెడ్డిమీద తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని, "ఇది నా స్వహస్తములతో వ్రాసి పంపుకున్న స్టేట్‌మెంటు" అని పెంచలయ్య ఆ ప్రకటనను ముగించాడు.


పెంచలయ్యతోకూడా చక్కా మాల కొండయ్య (కొత్తవంగల్లు), మర్రిపాడు సర్పంచ్ వచ్చారు. ఎందుకు వచ్చారంటే— పెంచలయ్యకు జమీన్‌రైతు ఆఫీసు చూపించడానికట! జమీన్‌రైతు కార్యాలయం తెలిసికోలేనంత అమాయకుడుగా, అజ్ఞుడుగా కనపడలేదు పెంచలయ్య. అతను మళ్ళీ ప్రత్యర్థులచేతిలో పడకుండా రక్షణకు వచ్చినట్లున్నారు వాళ్ళు.

పెంచలయ్య సంతకం పెట్టడమూ, స్టేట్‌మెంటు ఇవ్వడమూ — రెండూ బలవంతపు వ్యవహారాలుగానే వుంటాయని మా అభిప్రాయం.

• • •

ఈ అవిశ్వాస ప్రయత్నంమీద నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు వుగ్రుడైపోయినట్లున్నాడు. జిల్లాకాంగ్రెస్ వుపాధ్యక్షుని హోదాలో, నెల్లూరు క్యాంపునుండి వారు ఒక ప్రకటన పంపారు.—

..."ఒక కాంగ్రెస్ వాదిని గద్దె దించడానికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడే పూనుకోవడం క్షమించరాని విషయం. ప్రస్తుత జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుణ్ణి బర్తరఫ్ చేసి పార్టీ ప్రతిష్ఠను కాపాడడం అవసరం. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీని నవ్వులపాలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీనుండికూడా సదరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి బహిష్కరించడం మిక్కిలి అవసరం...."



Buy
TELEFUNKEN
BAHAR
on easy payment
Contact:
SRINIVASA
ELECTRONICS,
Trunk Road - NELLORE

# సోమశిల—
## చీఫ్ ఇంజనీరు రాక—ప్రధాని శంకుస్థాపనకు స్థలనిర్ణయం—మద్రాసులో కె. ఎల్. రావుతో చర్చలు

సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి నెల్లూరు మండలీయుల కలలు ఫలించే శుభసమయం ఆసన్నమైంది. వారి చిరకాల వాంఛితం నెరవేరే తరుణం వచ్చింది. ప్రాజెక్టు మసకమసగ్గానైనా కనుచూపు మేరలోకి వచ్చిందని సంతోషపడినా అతిశయం కాకపోవచ్చు.

సోమశిలకు జూన్ మధ్యలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పునాదిరాయి వేస్తారనేది ధృవపడింది. శంకుస్థాపనస్థలము, తదితర ఏర్పాట్లు పరిశీలించుటకు చీఫ్ ఇంజనీరు శ్రీ కె. వి. శ్రీనివాసరావు 14 తేది నెల్లూరుకుచేరి, 15 తేది సోమశిలకు పోయివచ్చారు. వారితోటి డిజైన్స సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ రామకృష్ణరాజు తదితర అధికారులుకూడావచ్చారు. స్థానిక ఎస్. ఇ. శ్రీ శివరామరెడ్డి ప్రభృతులుకూడా సోమశిల సందర్శించివచ్చారు.

సోమశిలలో పెన్నగట్టున వున్న సోమేశ్వరాలయానికి ఉత్తరంగా కాళోలు వున్న ఎత్తుప్రదేశాన్ని శంకుస్థాపనకు అనువైనస్థలంగా చీఫ్ ఇంజనీరు నిర్ణయించారు. ఇక కలెక్టరు, ఎస్. పి. గారలు దీనికి తమ సమ్మతిని తెలియజేయవలసివుంటుందట. ఏమైతే నేమి స్థలనిర్ణయం జరిగింది; ఇక ముహూర్త నిర్ణయం జరగవలసివుంది.

★ ★ ★

సోమశిలకు సంబంధించికూడా గ్రూపు రాజకీయాలు వుండాల్సిందేకాబట్టి; చీఫ్ ఇంజనీరుగారిని రెండు వర్గాలవారూ నెల్లూరులో కలుసుకున్నారు. శ్రీ సంజీవరెడ్డి, చంద్రశేఖరరెడ్డి వగైరాలు 14 తేదిన; జి. కాం. అధ్యక్షుడు మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి ప్రభృతులు 15 తేది కలుసుకున్నారు. సంజీవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు మద్రాసులో డాక్టరు కె. ఎల్. రావు, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని కలుసుకొని సోమశిల విషయం చర్చించివచ్చారు. ముందు నెల్లూరు సంగతి చెప్పి, తర్వాత మద్రాసు విషయం వివరిస్తాము.

చీఫ్ ఇంజనీరుతో శ్రీ సంజీవరెడ్డి వగైరాలు ఏమిమాట్లాడారో తెలియదు. బహుశా డ్యాం ఎత్తు విషయం మాట్లాడి వుండవచ్చు. గోపాలకృష్ణారెడ్డి బృందంమాత్రం ఈ విధంగా చెప్పారు. మాకు సోమశిల సత్వర నిర్మాణం ముఖ్యం. సాంకేతిక విషయాలతో మాకు సంబంధంలేదు; డ్యాం ఎత్తు ఎంత; పునాదులెంత ఆ వివరాలు కూడా మాకు అక్కరలేదు. మద్రాసుకు జలదానం విషయంలో బేరసారాలు ఎవరంటేవారు చేయడంకూడా యుక్తంకాదు. సోమశిలవల్ల జిల్లావ్యాప్తంగా ఎంత ఎక్కువ భూమికి నీరు అందివ్వ వీలుంటుందో అంత అందివ్వాలన్నదొక్కటే మా కోర్కె— అని చెప్పారు గోపాలకృష్ణారెడ్డి వర్గంవారు.

★ ★ ★

ఈ విలేఖరికూడా చీఫ్ ఇంజనీరు శ్రీ శ్రీనివాసరావును కలుసుకున్నాడు.

"సోమశిల వచ్చితీరాల" అన్నారు శ్రీ శ్రీనివాసరావు. అన్నీ మాట్లాడిన తర్వాత అన్నమాట ఇది. దీనిలో ఎంతో అర్థంవుంది. డ్యాం ఎత్తు ఎంతైనాకాని, ఎంత పొడుగైనాకాని, సోమశిల రావడం ముఖ్యమనేది వారిభావం కావచ్చు. సోమశిల అన్నివిధాల అత్యంత అనుకూలమైన ప్రాజెక్టు అనే అభిప్రాయంకూడా కావచ్చు. ఏమైతేనేమి డాక్టరు కె. ఎల్. రావు, మాజీ చీఫ్ ఇంజనీరు మల్లారెడ్డిగార్లవలె, శ్రీనివాసరావుగారు కూడా సోమశిల విషయంలో శ్రద్ధాసక్తులు కలిగివున్నారనిపించింది.

ప్రధాని శంకుస్థాపన చేస్తారని, దానికి చిహ్నంగా 'పైలాన్' నిర్మింపబడుతుందని శ్రీనివాసరావుగారు చెప్పారు. ప్రధాని పునాదిరాయివేస్తే, వివాదాలు గివాదాలు పోతాయి; శ్రీశైలం విషయంలో ప్రధాని నెహరూ శంకుస్థాపన చేయకముందు వుండిన వాగ్వివాదాలు తర్వాత లేకుండా పోయాయని శ్రీనివాసరావు వెలిబుచ్చారు. ఇది 32 కోట్ల 50 లక్షల ప్రాజెక్టని, ఇప్పటి ధరలనుబట్టి ఈ మొత్తం పెరిగిపోవచ్చునని వారన్నారు. ప్రస్తుతం నాల్గవ ప్రణాళికలో కొత్త ప్రాజెక్టుల కోసంగా 10 కోట్ల రూపాయలు కేటాయించబడివుందని, అందులోనుండే సోమశిలకు కూడా ఖర్చుపెట్టబడుతుందని చెప్పారు. ప్రాజెక్టు ఎన్నేళ్ళకు పూర్తికావుతుందని అడుగగా, ఐదేళ్ళకు కావాలని, ఐదేళ్ళకు పూర్తికావాలంటే సంవత్సరానికి ఆరేడు కోట్ల రూపాయలు కేటాయింపు జరగవలసివుంటుందని, ఎంతకాలంలో పూర్తికావడమనేది కేవలం ధనవసతిమీద ఆధారపడిన ప్రశ్న అని అన్నారు.

డ్యాం ఎత్తు విషయం శ్రీనివాసరావుగారిని అడిగాము. 110 అడుగులకుమించి మరో 15 అడుగులు ఇప్పుడుకాకపోయినా భవిష్యత్తులోనైనా ఎత్తు ఎక్కువ చేసికొనుటకు, అనుగుణమైన పునాదులు ఇప్పుడే వేసుకోవాలకదా అని ప్రశ్నించాము. 15 అడుగులు పెరిగితే మరో 23 వేల ఎకరాలు మునిగిపోతాయని, పరిహారం కోలెడంత అవుతుందని, దానికి వారినుండి ఆందోళనకూడా వస్తుందని అంటూ; పునాదులప్రశ్న అప్పుడే వుదయించదని, కట్ ఆఫ్, డైవర్షన్ వగైరా ప్రాథమిక కార్యక్రమాలకు రెండు సంవత్సరాల టైం పడుతుందని, ఈ లోగా డ్యాం ఎత్తు విషయం తుదినిర్ణయానికి రావచ్చునని; ఏమైనా ఇది రాజకీయంగా పరిష్కారం కావలసిన సమస్యని, పరస్పర అంగీకారంతో జరుగవలసిన సమస్యని, ప్రభుత్వస్థాయిలో జరుగవలసిన సమస్యని శ్రీనివాసరావుగారు చెప్పారు. ఇదారు మాసాలలో సోమశిల స్కీము ప్రణాళికా సంఘం ఆమోదాన్ని పొందవచ్చునని తెలుస్తున్నది.

★ ★ ★

పాపం! శ్రీనివాసులురెడ్డి ఆక్రోశాన్ని, ఆక్కసును అర్థంచేసుకోగలంకాని; ప్రకటనల్లో నిగ్రహాన్ని కోల్పోవడం వివేకుల లక్షణంకాదు. కాంగ్రెస్ సంస్థకు నిజంగా ద్రోహంజరిగిన సందార్భాల్లో ఎప్పుడైనా ఎవర్నయినా బర్తరఫ్ చేసినట్లు, తనబోటివాళ్ళు అటువంటివారిని బర్తరఫ్ చేయమని ప్రకటనలు చేసినట్లు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పగలరా? ఎందుకు ఇటువంటి ప్రకటనలు?

• • •

శ్రీ సంజీవరెడ్డి - చంద్రశేఖరరెడ్డిగారలు హుటాహుటి హైదరాబాదుకు పోయినట్లుంది. కోవూరు అవిశ్వాసానికి ముఖ్యమంత్రినుండి 'స్టే' తేవడానికై వుంటుందని కొందరివ్యాఖ్య. ఇంకే పని మీదా హైదరాబాదుకుపోకూడదా ఏమిటి?

——

## మరణాలు

### సుంకు చంగన్న

మునిసిపల్ కౌన్సిలరు, వి. ఆర్. కాలేజి కమిటీసభ్యుడు, కాంగ్రెస్‌వాది, [illegible]ద్వారా దీనజనసేవచేస్తుండిన శ్రీ సుంకు చెంగల్వరాయశెట్టి, కొంతకాలంగా అనారోగ్యంగావుండి 13 తేది మద్రాసులో మరణించారు. వయస్సు 61 సంవత్సరాలు.

చంగన్న మరణంతో నెల్లూరు అర్పనేతి అనాథ అయింది.

### రేబాల పేరారెడ్డి

మన ఎం. పి. శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి సోదరుడు, కావలి విశ్వోదయ రెక్టారు శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డిగారి మామ శ్రీ రేబాల పేరారెడ్డిగారు 15 తేది కావలిలో మరణించారు.

### కావలి న్యాయవాదులు

కావలి న్యాయవాదులు శ్రీ శ్రీరామగిరి రామమూర్తి, వేలమూరు సుబ్రహ్మణ్యశాస్త్రి; న్యాయవాదిగాకంటే బిద్దరువాదిగా ప్రసిద్ధులయిన దేశభక్తుడు గాదేపల్లి పద్మనాభయ్యగారలు ఇటీవల వరుసగా మరణించారు.

---

ఇక మద్రాసు విశేషాలు: సంజీవరెడ్డి-చంద్రశేఖరరెడ్డిగారలు డాక్టరు రావుగారి కోర్కెపైనే మద్రాసుకుపోయి కలుసుకున్నారు. రావుగారు విమానాశ్రయంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి వీరిని పరిచయం చేశారట. మద్రాసుకు నీళ్ళిచ్చే విషయం రావుగారు కరుణానిధితో అంతకుముందే చర్చించివుండినారట. వీరు మద్రాసు ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా ఏమీ మాట్లాడినట్లులేదు. కె. ఎల్. రావుగారు మద్రాసు ప్రభుత్వాన్ని సోమశిలకు 5 కోట్లు అడిగారట; కరుణానిధి మూడు కోట్లు యిస్తానన్నాడట. ఇదీ బేరం! సంజీవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు సెంట్రల్‌వాటర్ కమిషన్ డిజైన్ల డైరెక్టరు శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారితోకూడా చర్చలు జరిపారట.

డ్యాం ఎత్తు పెంచి, వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట తాలూకాలకు కూడా పారుదలయ్యేట్లు చూడాలని సంజీవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు కోరగా డాక్టర్ కె. ఎల్. రావుగారు పాత, కొత్త స్కీములను, సాంకేతిక వివరాలను వారిముందు పెట్టారట. డ్యాం ఎత్తు 125 అడుగులకు పెంచితే చెల్లించవలసిన పరిహారం రెట్టింపు అవుతుంది; పెన్నలోవుండే సిల్టుదాలవు కడప ప్రజాప్రతినిధులతో సంప్రతించవలసివుంటుంది అని కె. ఎల్. రావుగారు చెప్పినట్లున్నారు. సవరింపబడిన సోమశిల స్కీమును శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు అపార్థం చేసుకున్నారు; అది నెల్లూరు - కోవూరు తాలూకా భూస్వాముల కుట్రగా అపోహపడ్డారు. మెట్టతాలూకాలవారికి అన్యాయం చేసేస్తున్నారని ఆందోళనలు ప్రకటించారు. కె. ఎల్. రావుగారితో మాట్లాడివచ్చిన తర్వాత ఆ అపోహలన్నీ పటాపంచలై వుంటాయి. డ్యాం ఎత్తు 125 అడుగులకు పెంచడానికి మార్గమేమిటా అనేది ఆలోచించవలసిందేకాని, ఇకముందు వీరు ఎవరిమీదా నిందలు వేయలేరు. డాక్టరు రావుగారితో వీరి సమావేశం మరిదేనికి వుపయోగపడినా వుపయోగపడకపోయినా, ఇంతవరకు లాభదాయకమేనని సంతోషించవచ్చు.

సోమశిలస్కీముకు టెక్నికల్‌క్లియరెన్స్—ప్రణాళికాసంఘ ఆమోదం ఇంకా లభించలేదని కె. ఎల్. రావుగారు చెప్పారని శ్రీ సంజీవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని వచ్చే జూన్ మధ్యలో శంకుస్థాపన చేసే విషయం తనకు తెలియదని రావుగారు చెప్పినట్లు వీరు తమ ప్రకటనలో వుదహా

—[illegible] 7 వ పేజీలో

# జి. ప. లో....

- చెక్‌పోస్టులపై యుద్ధం
- మంచినీటికోసం మొత్తుకోలు
- సోమశిలపై చీత్కారాలు

మొన్న 13 తేది బుధవారం జి. వ. సర్వసభ్య సమావేశమన్నారు. ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డి గారు మద్రాసువెళ్లి కేంద్ర ఇరిగేషన్‌మంత్రి కె.ఎల్. రావును కల్సుకోవడం, ఆయన తమను మద్రాసు ముఖ్యమంత్రి కరుణానిధికి పరిచయం చేయడంగూర్చి, సోమశిల విషయమై వారు చెప్పిన విషయాలనుగూర్చి జి. వ. సభ్యులకు వివరిస్తుండగా యీ విశేషాలు వెళ్లి కూర్చొన్నారు. సోమశిలపై వొక తీర్మానంకూడా ఆమోదించబడింది. ఏమని? అన్ని దక్షిణతాలూకాలకూ ప్రయోజనకారిగా వుండేటట్లుగా డ్యాము ఎత్తు 133 అడుగులుండాలనీ, యీ ప్రాజక్టు నిర్మాణంలో మద్రాసుకూడా కొంత బాధ్యత వహించాలని కోరుతూ వొక తీర్మానం చేయబడింది.

అవతల ఏమ్మెల్సీ దివి కొండయ్య చౌదరిగారు తగులుకున్నారు. కందుకూరులో తాగేందుకుకూడా మంచినీళ్ళు దొరక్క కటకటలాడిపోతున్నారనీ; కలెక్టరుగారు రెండుమూడుచోట్ల 'బోరింగు బావులు' ప్రయత్నిస్తే నీరు లభించక విఫలమైందనీ-ఏదైనా శాశ్వతపథకం – పంచాయతీ, వ్యవసాయిక కొంత; ఎల్.ఐ.సి., బ్యాంకులనుండి కొంత ఋణరూపంగా సేకరించి కందుకూరు మంచినీటిపథకం అమలు జరిపేట్లు చూడాలనీ కోరారు.

కలెక్టరు శంకరన్ చెప్పారుగదా-లారీలద్వారా మంచినీటిసరఫరాకు టెండర్లు పిలిస్తే రోజుకు 2 వేలు, 3 వేలు అడిగారనీ, అప్పుడు డిపార్టుమెంటు లారీలను రిక్విజిట్ చేసి త్వరలోనే మంచినీటి సరఫరా చేయించగలమనీ చెప్పారు.

దివి కొండయ్యగారు తిండిగింజల విషయమై ప్రస్తావనచేస్తూ యింకా అన్నారు. నెల్లూరు, గుంటూరుజిల్లాలు రెండూ కల్సి వొకే ఫుడ్‌జోను అంటున్నా నెల్లూరుజిల్లాలోనే వొక తాలూకానుంచి యింకో తాలూకాకు వడ్లుబియ్యంమూటలు తీసుకోపోవాలనుకున్నా చెక్‌పోస్టుల బెడద విపరీతంగా వుందనీ, యిది చట్టవిరుద్ధమనీ, చాలా అన్యాయమనీ అన్నారు. దొంగరవాణాకు, యితరప్రాంతాలకు వెళ్ళే లారీలు తిండిగింజలు మామూళ్ళు చెల్లించి వెళ్లిపోతుండగా యిట్లా మామూలు రవాణాకు, మామూలు అవసరాలకు తీసుకెళ్ళేవాళ్ళమాత్రం అడ్డగిస్తున్నారనీ, చెక్‌పోస్టులు దొంగరవాణాను అరికట్టడానికే గానీ, దొంగరవాణానుమాత్రం చేయించి, అసలురవాణాను మాత్రం అడ్డగించడం హాస్యాస్పదంకదా-అన్నారు.

కలెక్టరు యీ విషయమై సమాధానం చెప్తూ- చట్టప్రకారంగా జిల్లా మధ్యన చెక్‌పోస్టులు అవడానికి లేదుకానీ; రైతులు, మిల్లర్లు లెవీ యివ్వారా లేదా అని చూచుకునేందుకు మాత్రమే చెక్‌పోస్టులు పనిచేస్తున్నవి తప్ప మరొకందుకు గాదనీ చెప్పారు. ఏమైనా 'చెక్‌పోస్టుల్ని చెక్ చేస్తా'నని చెప్పారు. లెవీ యివ్వకుండా వుంటే ఆ లెవీ రాబట్టుకునేందుకు యితర చర్యలు, కట్టుబాట్లు చేసుకోవాలిగానీ, ఆ సాకుతో జిల్లామధ్యనే జిల్లా అవసరాలకే తిండిగింజల రవాణాను అడ్డగించడం, సంక్షోభితం చేయడం విడ్డూరంకదా!

ఎమ్మెల్యే మహానందగారు కరువుపనులు జరుగుతున్న తీరుతెన్నులగూర్చి తగులుకున్నారు. కొన్ని పనులు జరుగుతూవుండికూడా వర్క్ ఆర్డర్లు లేవనీ; మరికొన్నిచోట్ల వర్క్ ఆర్డర్లువుండి పనులు జరగలేదనీ, బావులతవ్వకంలో, బావుల సప్లిడీల్లో చాలా ఘోరాలు జరిగాయనీ సోదాహరణంగా వివరించారు. అకరువు వస్తూ యిప్పుడు నిల్చిపోయాయన్నారు. దర్శి తాలూకాలో నాగార్జునసాగర్ కాల్వ త్రవ్వకాలుకూడా దాదాపుగా నిల్చిపోయాయనీ కూడా గోడుగోడుమన్నారు. కొన్ని పూళ్లలో తాగేనీటికి మైలు, రెండుమైళ్ళు వెళ్ళి తెచ్చుకోవలసినట్లుగావుందనీ (ఉదాహరణకు ఎల్లంపల్లిలో 2 మైళ్లు వెళ్ళాలట) సంవత్సరంనుంచి కొట్టుకుంటున్నా అతీగతీలేదనీ అన్నారు.

ఇక చెక్‌పోస్టు బాధల్నిగూర్చి చెప్తూ మొన్న సింగరాయకొండనుండిసముద్రంలో 3 దొంగరవాణా లారీలు చెక్‌పోస్టువాళ్ళ ముందరే దాటిపోయాయనీ, మామూలు పదిబస్తాలవాళ్ళనేమో అడ్డగిస్తున్నారనీ మొత్తుకున్నారు.

తర్వాత కోట సమితిరాజా శీనయ్య మాట్లాడుతూ- గూడూరు, సూళ్లూరుపేటల నుండి రైళ్లలో, పడవల్లో దాదాపు వందల వేల కిలోల బియ్యం మద్రాసులో దొంగవ్యాపారానికి రవాణాఅవుతుంటే పట్టించుకోకుండా జిల్లామధ్యనమాత్రం మామూలు అవసరాలకు రవాణా ప్రతిబంధకాలు కల్గించడం ఘోరమన్నారు. సోమశిల విషయం ప్రస్తావిస్తూ యిప్పుడొచ్చే సోమశిలవల్ల దక్షిణతాలూకాలకేమీ ప్రయోజనం కల్గించకుండా మద్రాసుకు పైపులద్వారా నీళ్లుపంపితే ఆ పైపుల్ని పూరకేచూస్తూ కూర్చుంటారా జనం?-అన్నారు. శీనయ్య యీ సోమశిల ప్రస్తావన చేస్తుంటే ముందు అసలు మంచినీళ్లే లేకపోతే సోమశిల సోమశిల అంటారేమిటి-అని సైగ్గా గొణుక్కుంటూ వచ్చారు సభలోని ఒక మెట్టతాలూకాల ఎమ్మెల్సీ.

గొణగడమేమి ఖర్మ కనిగిరి సమితి రాజా వేదికమీదనుండి అననే అన్నారు-ఎప్పుడూ సోమశిల సోమశిల అనేకానీ, నాగార్జునకాల్వ అనరేం, పడమటి మెట్టతాలూకాలగోడు పట్టించుకోరేం – అని స్పష్టంగానే అనేశారు. అందుమీదట అనం వంజీవరెడ్డిగార్చునే- మీరు వొక తీర్మానం పెట్టండి, మేం మొద్దన్నా మంటయ్యా-అన్నారు. ఈ సోమశిల వ్యవహారం కడకు; ముల్కీలు – నాన్ ముల్కీలు, తెలంగాణా—ఆంధ్ర గొడవలమాదిరిగా నెల్లూరుజిల్లాలోతాలూకాలమధ్యనేతీవ్రవైషమ్యాలను పెంచుతుందా అన్పిస్తున్నది.

కనిగిరి తాలూకాలో ప్రస్తుతం 2, 3 బోరింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయనీ, బొట్లగూడూరు, ఆ-మెలవగైరా గ్రామాల్లో మంచినీళ్లే పడ్డట్టున్నదనీఅన్నారు కనిగిరి సమితి రాజు. అట్లనే మరో బోరింగ్ యూనిట్ కావలిలో పని ప్రారంభించినదట. రిగ్గులు తక్కువేవచ్చినా యింతదాకా బింబమూరు-పొదలకూరు ప్రాంతాలలో దాదాపు 40కి పైగా బావుల్లో (అంతకుముందు నీరు బొత్తిగా ఎండిపోయివుండినవి) యిప్పుడు మంచినీళ్లే దొరికినట్లున్నది. జి. వ. డబ్బుతో వొక పవర్‌డ్రిల్ వచ్చింది కానీ అప్పుడే రిపేర్లలో పడ్డట్టున్నది. పడుగుపాడు పంచాయతీ వారు పొరబడిన బోరింగ్‌సెట్‌ను కొన్నారు. ఏదో ఇట్లా చెదురుమదురుగా జలాన్వేషణ జరుగుతున్నది.

బెజవాడ పాపిరెడ్డిగారు ముక్తసరిగా నెల్లూరునుండి మద్రాసుకు పొయ్యేలోగా రిజిస్ట్రీవాళ్ళదనీ, ఎక్సైజువాళ్ళదనీ, కమర్షియల్‌టాక్సువాళ్ళదనీ నాలుగైదోట్ల నాలుగురకాల చెక్‌పోస్టులున్నా వీటన్నిటికీ 'కామన్ ఫ్యాక్టర్' మామూళ్ళదండకమే నని తూర్పొన్నారు.

ఆఖర్లో ఎమ్మెల్సీ వై. వి. రంగారెడ్డిగారు మాట్లాడుతూ శాసనసభలో తాము ప్రశ్నలేసి గొడవచేస్తున్నా స్థానిక పత్రికల్లో వాటి వార్తలే వేయడంలేదంటూ పత్రికలమీద పడ్డారు. కోవూరు ఫ్యాక్టరీకి 30 వేలు శాంక్షన్ చేసినట్లు మంత్రి అసెంబ్లీ సందర్భంలోనే చెప్పారన్నారు. కానీ ఆర్డరింకాదేమో యింతవరకు తనదాకా రాలేదన్నారు కలెక్టరు శంకరన్. అట్లావుంటాయి శాసనసభ్యులప్రశ్నలు- మంత్రుల సమాధానాలు. ఈ మాత్రపు మనకార్యాలకే పత్రికలమీద పడితే ఎట్లా?

సమితి లెవల్లోకానీ, జి. ప. లెవల్లో కానీ డెవలప్‌మెంటుబోర్డు పాత్రఏమిటో తనకు ఇంతవరకూ తెలియలేదన్నారు. జి. వ. ఛేర్మెను అందుకు సమాధానమిస్తూ-ఆజెండాలు మీకు చేరుతున్నవిగదా, అవి మీరు చూసుకోకపోతే తప్పు మాదా?-అన్నారు.

ఈ ప్రశ్నలు-వుపన్యాసాలతోనే అయిపోయింది జి. వ.న మావేశం.

మర్నాడు మరో రెండుమూడు తీర్మానాలుకూడా ఏకగ్రీవంగా ఆమోదించవేశారు. పెన్న అవతల పాతికెక్కి దగ్గర ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జి కట్టించాలనీ; నాగార్జునసాగర్ కుడికాల్వ పొడిగించి, కనిగిరి తాలూకాలదాకా పొడిగించాలనీ రెండు తీర్మానాలు సమోదు చేయబడ్డాయి.

ఆఖర్లో హడావుడిగా పొదిలి సమితిరాజా యీ క్రింది తీర్మానం పెట్టారు: ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాలని కేంద్రాన్ని కోరుతూ యీ సమయంలో ముఖ్యమంత్రికి జి. వ. సంపూర్ణ సహకారాన్ని అందించాలి. చర్చగిర్చ లేకుండా అంతా 'ఎస్' అన్నారు. తౌలత, సహకార వగైరా విషయాలకు సంబంధించిన స్టాండింగ్‌కమిటీకి శ్రీ పెట్లూరు రాఘవరెడ్డి (వెంకటగిరి) కోఆప్ట్ చేసుకోబడ్డారు. ఇంతేసంగతులు.

—— —మా. ప్ర. ని.

## ఈవారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

రూపాయలనుండి ఎక్కువైన 51 రూపాయలకు పెంచేదానికి కేంద్రమంత్రిమండలి అంగీకరించిందట. ఇవిగాక తమతమ నియోజకవర్గాల్లో ఫోన్‌ఖర్చులకు, విమానప్రయాణాలకు బోలెడన్ని అదనపు సౌకర్యాలుకూడా కలగజేసూ వొకబిల్లును పార్లమెంట్లో ప్రవేశపెడ్తున్నది. చూడబోతుంటే రానురాను ఈదేశంలో 'ప్రజాస్వామ్యం ఖరీదు' కూడా ఆకాశాన్నంటుతున్నదా అన్పిస్తున్నది.

——

## జనవాణి

(2 వ పేజీ కొరవ)

### టౌను బస్సు

కొత్తగా ప్రవేశపెట్టబడిన రంగనాయకులపేట- దొడ్ల కౌసల్యమ్మ కళాశాల టౌనుబస్సు మూడునాలుగు వారాలుగా నడవడంలేదు. ఈ రూటు లాభదాయకమైన రూటుకాదని తేలిందేమో! జనానికి సౌకర్యంగా వుండేటట్లు- రంగనాయకులపేటనుండి ట్రంకురోడ్డుమీదుగా వొక బస్సు యేర్పాటుచేస్తే బాగుంటుంది. లేదా రైల్వేస్టేషన్ నుండి బయలుదేరే బస్సునే రంగనాయకులపేట మీదుగా నడిపించడమైనాచేస్తే ప్రయోజనకరంగా వుంటుంది.

—వేగూరు వెంకటప్పయ్య

## సోమశిల

(6 వ పేజీ కొరవ)

రించారు. రావుగారికి తెలియడంలో ఆలస్యం జరిగివుండవచ్చునేమో కాని, వ్యధారి శంకుస్థాపన విషయం అవాస్తవం కాదని, వ్యాధారం కాదని టిప్ ఇంజనీరు రాక, మాటలవల్ల తేలింది. సోమశిలకు మంజూరులు, ఆమోదాలు లభించాయని ఎవ్వరూ పొరపాటు పడరాదు. ఈ రెండు అంశాలు లేకుంటే సంజీవరెడ్డి-చంద్రశేఖరరెడ్డిగారల ప్రకటనకు వెలతెలుపుంటేని కాదనిపిస్తుంది!

★ ★ ★

సోమశిలకు సంబంధించి డాక్టర్ కె. ఎల్. రావుగారు చెప్పిన కొన్ని సాంకేతిక వివరాలు. సంజీవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలుకూడా తమ ప్రకటనలో వీటిని వుదహరించారు.

డ్యాం మొత్తం ఎత్తు 330 అడుగులు. అంటే 220 అడుగులు పునాదులుగాపోగా నదిమీద ఎత్తు 110 అడుగులే సన్నమాట. సాగుకు 40 టి. ఎం. సి. నీళ్ళు లభ్యమవుతాయి.

డ్యాం నిర్మాణానికి 5 కోట్ల 50 లక్షలు; పరిహారానికి 8 మొదలు 10 కోట్లు; ఇతర ఖర్చులు 2 కోట్లు-మొత్తం $15\frac{1}{2}$ మొదలు $17\frac{1}{2}$ కోట్లు ఖర్చు.

సోమశిల రిజర్వాయరువల్ల 23 గ్రామాలు లేచిపోవలసివుంటుంది. మొత్తం 23 వేల ఎకరాలు మునిగిపోతాయి. ఇందులో సిద్దవటం తాలూకాలో మెట్ట 17,300, మాగాణి 2,400, తోటలు 390 ఎకరాలు; బద్వేలి తాలూకాలో మెట్ట 1640, మాగాణి 1058, తోటలు 270 ఎకరాలు మునిగిపోతాయి.

పరిహారంకోసంగా సిద్దవటం తాలూకాలో ఎకరామెట్ట 2500, మాగాణి 7000, తోటలు 3000; బద్వేలి తాలూకాలో ఎకరామెట్ట 1600, మాగాణి 9000, తోటలు 2000 రూపాయలచొప్పున లెక్క వేయబడింది.

సోమశిలను రెండుభాగాలుగా విభజించారు. మొదటిదశలో ప్రస్తుతపు డెల్టాలోని 1 లక్ష 75 ఎకరాలకు, కనుపూరు కాల్వక్రింద 78 ఎకరాలకు; రెండవదశలో 4 కోట్ల ఖర్చుతో కావలికాల్వ త్రవ్వబడి, దానిక్రింద 1 లక్ష 10 వేల ఎకరాలు సాగుకాగలదు; 7 కోట్ల ఖర్చుతో దక్షిణపుకాల్వ త్రవ్వబడుతుందగి, దానిక్రింద ఆత్మకూరుతాలూకాలోని విరువూరు కలువాయి ఫిర్కాలు, రాపూరు తాలూకాలోని కొంతభాగం –మొత్తం 1 లక్ష 50 వేల ఎకరాలు సాగుకాగలదని రావుగారు వివరించారు.

ఇవీ సోమశిలకు సంబంధించిన వివరాలు, చర్చలు, రాయబారాలు.

—మా. ప్ర. ని.

——

## శ్రీహరికోట

శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి కేంద్రప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే ఆదీవులకు అధికారులరాకడి బాగానేతగులుతున్నది. మొన్న తుంబారాకెట్ స్టేషన్ అధికార్లు ప్రాజక్టు యింజనీరు ఫ్రాన్స్ వగైరాల బృందంవచ్చి పరిశీలన జరిపివెళ్లారట. రేపు 26 తేది మళ్లీ అణుశక్తిసంస్థ డైరెక్టరు శ్రీ విక్రమసారాభాయ్‌గారు శ్రీహరికోటదీవులకు (యీతూరు దగ్గరా విమానంకాదు, మద్రాసుదాకా విమానంలో, అక్కడినుంచి కార్లో) వచ్చి ప్రారంభవనుల విషయమై తగు యేర్పాట్లు చేసేందుకు రానున్నారట. విద్యేదని యింకా పూర్తికాలేదు. కాబట్టి రేపటి కార్యక్రమం ప్రకటించ వలసివుంది.

——


ST. JOSEPH'S ENGLISH SCHOOL — NELLORE.

**Notification**

It is hereby notified that St. Joseph's English School will remain in the same building as it is now, besides the St. Joseph's Hospital, Santhapet, Nellore.

First Form (Sixth Class) will also be opened in the same school from 11th June 1969, being the reopening date after summer holidays.

S M. THERESIENA,
Head Mistress.



సర్టిఫికేట్లు పోయినవి

నా S. S. L. C. Register Transfer Certificate సోమవారం నేను నెల్లూరునుండి దాచూరికి పోవునప్పుడు బస్సులో పోయినవి. అవి దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు పంపగోరుచున్నాను.

డి. రామచంద్రయ్య,
దాచూరు (పోస్టు)
రాపూరు తా॥-నెల్లూరుజిల్లా.



అడ్రసుమార్పు

ది చైనా

దంత వైద్యశాల

(గ్యారంటీ చికిత్స)
స్టోన్‌హౌస్‌పేటనుంచి
15/302, సుబేదారుపేట,
నెల్లూరు-1.
పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ
సమీపమునకు మార్చబడినది



ఎకరాకు


2280 కిలోల పంట నిచ్చిన

పూర్ణ రాగి

100 మొదలు 105 రోజుల పైరుకాలం. నెల్లూరులో జూన్ మొదటివారం లోగా ఈ పంటపెట్టుకొని మరల సెప్టెంబరు మొదటివారంలో మొలగొలుకులు నాటుకోవచ్చును. కొద్దివిత్తనాలుమాత్రమే వున్నవి.

దొరకుచోటు:-
కాకాణి రమణారెడ్డి,
(బంగళాతోట)
నవాబుపేట –నెల్లూరు-2.





వివాహమునకు – ముందు–వెనుక

పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి ఏ రకమైనను దిగులుపడవద్దు- పురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, బాల్యంలోవ్యర్థత్వం, స్వప్నస్ఖలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి, కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు

**భూములు అమ్మబడును**

ప్రొద్దుటూరు తాలూకా, చింత కుంట గ్రామం (మైదుకూరు - నంద్యాల రోడ్డు లో మైదుకూరుకు 4 మైళ్ళు) లో ఒకేచోటు యం 86-00 సెంట్లు గల సాగు భూమి అమ్మబడును. రెండుబావులు, ఒక లిఫ్టి యిరిగేషన్ గల యెలక్ట్రిక్కుపంపు, భూమికి అనుకొని పడమరతట్టు కె. సి. కెనాలు యున్నది.

వివరములకు:-

**చితిరాల రామసుబ్రమణ్యం**

ప్రొద్దుటూరు — (కడపజిల్లా)

ఫోన్ : 77.


## ప్రకటన

ఇందుమూలముగా మా కక్షిదారుడున్నూ, ఉదయగిరి తా॥ గడ్డంవారిపల్లె గ్రామ కాపురస్థుడున్నూ అయిన దారపనేని వెంగయ్య కుమారుడు నారయ్య యిచ్చిన సంబాయిషీ ప్రకారం తెలియచేయడ మేమనగా:- లోగడ 14-3-69 తేది 'జమీన్ రైతు' పత్రికలో దారపనేని చెన్నయ్య తరపున శ్రీ చిరికాల వెంకటస్వామి - వకీలు గారిచ్చిన ప్రకటన గమనించాము. ఆ ప్రకటనలో చెప్పిన ప్రకారముగ వారికుటుంబమున కున్న యావదాస్తి మా కక్షిదారుని స్వార్జితమై యున్నది. మా కక్షిదారుడు వీలాటి దురక్ర్యానములకు లోనై అప్పులు చేసినది లేదు. సదరు చెన్నయ్య దురక్ర్యానములకు లోనై మా కక్షిదారుని నానాహింసలు పెట్టుచున్నాడు. చెన్నయ్య వీలాటి అప్పులు చేసినను అది మా కక్షిదారుని స్థిరచరాస్తులను బద్ధగించవు. మా కక్షిదారుని చరాస్తి చెన్నయ్యవద్ద 16 సవర్ల బంగారం వగైరాల కిమ్మతు రూ. 5000/- లు స్వాధీనంలో వుంచుకొని అన్యాక్రాంతం చేయవలెనని దురుద్దేశ్యముతో వుండి సదరు ప్రకటన చేయించి యున్నాడు. యావత్తు స్థిరచరాస్తి మా కక్షిదారుని స్వార్జితమై యున్నందున, మా కక్షిదారుడే దానవిక్రయాది సర్వాధికారములు కలిగియున్నాడు. కనుక సదరు 14-3-69 తేది ప్రకటన దూబిమానపొవర్ధగ తెలియచేయడమైనది.

**జి. దశరథరామయ్య,**

అడ్వకేటు-కావలి. 18-5-1969.

### కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 14/69. K. O. S. 74/68.

చలంచర్ల వెంకారెడ్డి —వాది.

కలికి లక్ష్మమ్మ —ప్రతివాది.

యిందుకింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారు 9-6-69 తేది బహిరంగముగ యాలము వేయుదురు.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. ఇలాకా, కోవూరు తా॥ అల్లూరు పేట గ్రామంలో నె. 316 రు పట్టా దాఖలా సర్వే నెంబరు 2193/ఎ2రు, యం 3-46 ట్లు మాగాణికి యం 2-38 ట్లుకు హద్దులు:- [తూ] బండ్ల పాపయ్య, మునునూరు రామమబ్బారెడ్డి గారల భూమి [ప-ద] పారుదల కాల్వ [ఉ] కలికి వెంకారెడ్డి భూమి. యీ లోని యం 2-38 సెంట్లు.

వాదిక్రయం రూ. 5000/- లు.

అమీనాక్రయం రూ. 5950/- లు.

—బి. వి. రమణారెడ్డి, అడ్వకేటు.


**పసిరికలు -**

**- కామెర్లు**

**భయపడవలెదు**

•

వాక్టరు పి. రామయ్యంగారు.

[illegible]


# కథ

# పేటి

●●● శ్రీ కె. సభా ●●●

'కొండపాదమైనా ఫర్వాలేదు. కొంద్ర సాగిశేదాలు' అన్నాడు కొండయ్య.

అవునుపావం! అరవయ్యేండ్లు నిండినా అబ్బాయి రెడ్డిగారింట సేద్యం చేస్తూనే ఉన్నాడు. కొండయ్య తాతచేసిన ఋణం తనదాకా తీర్చినా అసలు మాత్రం అలాగే నిలిచిపోయింది. నలభైయ్యోయేట పెండ్లి కావడంవలన నలుగురు మగబిడ్డలున్నటినా చేతికెదిగిరాలేదు. తాను రెడ్డిగారింట సేద్యంచేస్తే ఆ బిడ్డల్లో ఒకడు కరణంగారి అవుల్ని మేపుతున్నాడు. ఒకడు రెడ్డిగారింట్లో ఉన్నాడు. మిగతాయిద్దరూ చెట్టూ పుట్టా తిరగడం, ఉడతల్ని, ఎలుకల్ని వేటాడడంతప్ప చేసే సేద్యంలేదు. ఇల్లా లొక పిచ్చిది. పిచ్చిదంటే పిచ్చిది కాదు కానీ నోటినిండుకూ దుగ్గుంటేదాలు. చేతి గిండుకూ పనిచేస్తుంటుంది. బిడ్డల్నికన్నది కానీ వారి బాగోగుల్ని చూసుకొనే ఓపికా లేదు. అంత తీరికాలేదు.

'మనిషికి ఐదెకరాలిస్తారు. అంతకంటే యెక్కువ యివ్వరు. నరే సంతకంపెట్టు' అన్నాడు కరణం.

కొండయ్య దరఖాస్తులో సంతకం పెట్టాడు.

''ఇదో కొండయ్యా! పట్టా రావడానికి ఐదారు మాసాలైనా పడుతుంది. నువ్వు నేలను బాగుచేసుకో'' అనేశాడు కరణం.

కొండయ్య ఆనాడే తిన ఉద్యోగానికి స్వస్తిచెప్పాడు.

అబ్బాయిరెడ్డిగారు ఆశ్చర్యంలో మునిగి పోయాడు. మూడు తరాలనుండి యిల్లూ దులా తమ్ము ఆశ్రయించుకొని బ్రతికారు. ఇంకా అప్పులో ఉన్నారు. తాతగారిచ్చిన ఋణం అసలు అలాగేవుంది. తండ్రిగారిచ్చిన అసలూవడ్డీ చెల్లుకాలేదు. తానిచ్చిన మొత్తంమాట దేవుడెరుగు. అంతా మొత్తం పన్నెండువందలా యాభైరూపాయలు. ఈ పైకాన్ని రాబట్టడం నుఃభంకాదు. పైగా రోజులంత మంచివికావు. ఎక్కడచూచినా కూలీలు తిరగబడుతున్నారు. ప్రతి సేద్యగాడూ రైతు కావాలనుకొంటున్నాడు. ఊరిపొలిమేరలో బడవలన్నీ దున్నేశారు. పశువులు పొరాడ్డానికైనా బీడు బోటు లేదు. కొండెక్కి బండల్నిమాత్రం తప్పించి సెంటు బోటున్నా తాతగంటులా ఆక్రమించుకొన్నారు. మిగిలిన కొండపాదానికి కొండయ్య తయారయ్యాడు.

అబ్బాయిరెడ్డి ఏమీ మాట్లాడలేదు. గొర్రె బ్రొవ్వితే లాభం యెవరికో బాగా తెలుసు. అదనుచూచి వాతపెట్టాలికానీ అప్పటికి చెయ్యిచేసుకొన్నా లాభంలేదు. కథానాయకుడు కరణంగారు కావడంచేత కాస్త ఓపికపట్టడం మంచిదనుకొన్నాడు.

వయస్సు అరవైదాటినా కొండయ్య కండబలం తగ్గలేదు. బాగా ముదిరి చేవ కారిన అరచేతుల్లో చర్మాలు ఉక్కు కవచాల్లా ఉన్నాయి. నిలువెత్తు చండ్ర మొక్కలనైనా పీకిపారేస్తున్నారు. అతని బలానికి బండేర్లూ ఆగలేదు. తంగేళ్ళూ తూగలేదు.

వారంరోజులకే ఐదెకరాల చేనూ ఒక రూపానికి వచ్చింది. భార్య పిచ్చమ్మ తల వంచుకొంటే అంతే. అంతరాయీ ఇంత రాయీ యింతెంతరాయి కన్పించినా అన్నిటినీ యేరి గుట్టపోస్తుంటే బిడ్డలేమో వాటి నెత్తి కంగారుపోశారు. కొండయ్య పొలం ఒకచిన్న దుర్గంలా తయారైంది. నాలుగైదు అడుగుల యెత్తున్న కోడెగూడా ఆ గోడను దాటలేనంత బాగా చుట్టూ రాళ్ళ గోడ తయారైపోయింది. అగడ్త ఒక్కటి లేదుకానీ ఉంటే అది ఒక చిన్న విజయ నగరమే.

ఉలవల్ని చల్లినా పదిమూటలవుతాయి అన్నారు ఊళ్ళోవాళ్ళు ఉలవలేమిటి జొన్న వేరుశనగలే పిత్తేతాడు కొండయ్య. అంతచేనికి విత్తనాల నెలా సంపాదిందాడో అందరికీ ఆశ్చర్యమే. అంతటితో ఊరుకొన్నాడా? కొండకొండ్రుటూ కందిగింజల్నివేశాడు. అలసందులా అనుములా పెసలా అన్నీ ఏకంగా ఎదుగుతూవుంటే పిచ్చమ్మ ఊరుకోక కంచెల్లో గుమ్మడిగింజల్ని కరిబూజ గింజల్ని తెచ్చి పాతిపెట్టింది.

కొండయ్య కొడుకు పెద్దోడు కరణంగారి అవుల్ని మేపడం మాని చేనిలోనే ఉండిపోయాడు. మూడోవాడు అవుల్ని కాయడానికి వెళ్ళినా కరణంగారికి సంతృప్తిగాలేదు.

''కొండయ్యా! పెద్దోడు కావాలినాకు. వాణ్ణి పంపించెయ్'' అన్నాడు కరణం.

''వాడు వినడంలేదు బాబూ అక్కడే నరిపోతుందంటాడు''అన్నాడుకొండయ్య.

కరణం నరేనని వెళ్ళిపోయాడు కానీ అతని హృదయంలో ఏదో ఈర్ష్యాభావం ప్రవేశించింది.

''ఈకాలం యెక్కటివాడిని అక్కడే ఉండాలిగానీ కాస్త చనువిస్తే నెత్తికెక్కతారు'' అనుకొన్నాడు. ఐనా ఏంచెయ్యగలడు. డి ఫారాలు రానేవచ్చినై. కొండయ్యకు ఐదెకరాలిచ్చిన తప్పుడు. ఈ ఐదెకరాలూ పట్టాయిచ్చాడు. పన్నూ కట్టుకొన్నాడు.

పట్టా వచ్చిందని ఊరంతా తెలిసిపోయింది కొండయ్య కోరిన కొండపై వర్షం కురిసిందని చిన్నాపెద్దా చెవులు కొరుక్కున్నారు. ఎంతలేదన్నా ఎకరా మూడువేలవుతుంది. ఐదెకరాలూచేరి పదిహేనువేలు. అలాగే పదేళ్ళుసాగితే కొండయ్యకూడా ఒక లక్షాధికారి.

అదనుకు నాలుగుదినుసులు పడిందో లేదో పచ్చగా చిచ్చుకొన్నాయి శనగచెట్లు. కంది పూసింది. అనుమ జడలుకట్టేసింది. పెసరతీగలు పసరికపాముల్లా కంది చెట్లెక్కి దిగుతున్నాయి. అలసందులు ఎక్కడ సందుదొర్కినా నేనున్నానంటూ ప్రాకుతున్నాయి. రాళ్ళగోడలపై బీర్పుల తీగలు ప్రాకిపోతున్నాయి గుమ్మడితీగెలు. కరిబూజలు ఎలాకాస్తాయోగానీ ఆకులు మాత్రం అంతటా కన్పిస్తున్నాయి.

అకనేం కొండయ్య చేలు పండిపోయినట్లే. పెద్దోడు చిన్నగుడిసె వేసుకొన్నాడక్కడ. తలకొంగట్టుకో కాకెరుడ్డుతెర్చి బుట్టగా దడికట్టుకొన్నాడు. చింతో దికోనలో రెండు ఈత చెట్లు నరికితెర్చి ఆవైపు ఇవైపు నెర్రాట్లు పాతేశాడు.

కొండయ్య కొడుకు రెండోవాడికి కంచె వేసేదే పనైపోయింది. ఎక్కడైనా వెలితి పడితేచాలు కొండంత చిట్టాకుప్ప వేస్తున్నాడు. వాడిపేరే కుప్పయ్య. వాడేకుప్ప వేసినా కొండంతవుండకతప్పదు. వాడంటే అబ్బాయిరెడ్డి బార్యకు అమితమైనప్రేమ. వాడున్నన్నాళ్ళు ఆ ఇంటకాగడానికి ఆవంతైనా కష్టముండేదికాదు. రాజన్న చెరువుకింద అడుసు కంపలన్నీ తెచ్చి పడేసేవాడు. ఆమె కిప్పుడెంత కష్టమో చెప్పతరంకాదు. ఐదారు గేదెలపాలు అరగంటలో పిడక కడవను నింపేవాడు. వాడు లేడిందే పాలుపిండడానికే సరైన మనిషి దొరకడంలేదు. అబ్బాయిరెడ్డికి ఒళ్ళు పట్టేవాడుకూడా కరువైపోయాడు. పాంకోళ్ళూకాది ఒళ్ళునొద్దిని చెప్పేసే కుప్పడుంటే అతడికి యెంతో అభిమానం. ఇలాంటి ఆశ్రియాభిమానాలుండబట్టే మూడుతరాలు అప్పున్నా అసలుతోపాటు వడ్డీని కలుపుకొంటూ వచ్చారుకానీ కోర్టు కెక్కలేదు. ఆ బాకీ చివరికి పదహారు వందలైంది.

బాకీ యెంతైతేనేం కొండయ్యపొలంలో పిడాది పంటేచాలు అన్నారంతా. శనక్కాయ బాగానే పూరింది. గింజకూడా కండబట్టింది. అన్నివంటలూ ఒబ్బిడైందో లేదో అబ్బాయిరెడ్డి యింటిముంగిటే కూచున్నాడు. అసల ఫాయిదాలతోనహా అమాంతం కక్కాలన్నాడు. పెద్దోడు ఒక్కటే మాట చెప్పాడు. ''అంతు పదారువందలు కదా! ఆరువందలు కట్టుకో. వెయ్యి దిట్టకాగా వచ్చేసంవత్సరం చెల్లిస్తాం. ఈ యేడు బావి పెట్టాలనుకొన్నాం''.

అబ్బాయిరెడ్డిగారికి ఆపాద మస్తకం మండుపుట్టింది. ఎంత ఆశ ఈ గడుగ్గాయికి? అప్పుడే బావిపెట్టాలట. ఎన్ని గుంటల బావితొవ్విస్తాడో! పైదండాల చెరుకులిస్తే గానిగాడి సవరం వెల్లమైతే మేడే కట్టేసాడు...

''ఒరేయ్! ఎవర్తో మాట్లాడుతున్నావ్. ముందు కొలూ..'' అన్నాడు పళ్ళు కరుస్తూ.

''అంతేనా'' అన్నాడు పెద్దోడు.

''ఒక్కసంవత్సరం''అన్నాడుకుప్పడు

''ఉహూ'' అన్నాడు అబ్బాయిరెడ్డి. పెద్దోడు కాలితిరిక్కి దిగదోతాడు కుప్పడు బిళ్ళ తీసుకొన్నాడు. అరవై మూటలు కొలిచాడు.

''తిరిందాబాకీ ..? అన్నాడు పెద్దోడు.

''ఊరుకోరా! ఆయన ధర్మరాజు. మన తాతల తరంనుండి వారేగా దిక్కు'' అన్నాడు కొండయ్య.

అబ్బాయిరెడ్డిగారు వెళ్ళిందే కరణం గారు వచ్చారు.

''అసలు బాండా వ్రతమా! వట్టిలెక్కలే యింత భయం యెందుకు కొండయ్యా'' అన్నాడు.

''అవునుబాబూ! మాట దాటగదా! మీకు నాలుగుమూటలు పంపుదామనుకొంటుంటే..! అని ఆగాడు కొండయ్య.

''నాలుగు మూటలేమిటయ్యా అన్న. నీకు తెలిసిందేగా. పట్టాచేసిచే కౌలి భోగంలో సగంవంటు యింటికేతోలేస్తారు. అసలు సవరంలాంటివేల లక్షరూపాయ

—కొరప 12 వ పేజీలో

## చక్కెర ఫ్యాక్టరి

(4 వ పేజీ కొరప)


| | | |
|---|---|---|
| ఉదయగిరి | 370 | ,, |
| కోవూరు | 20 | ,, |
| బుచ్చి | 200 | ,, |
| వెలిగండ్ల | 60 | ,, |

1967-68 లో 680 ఎకరాలున్నది. మరుసంవత్సరానికి 895 ఎకరాలయింది. ఈ పాటికి ఇప్పుడు వెయ్యి ఎకరాలు మించిపోయివుండవచ్చు. మార్కెట్ అవకాశముంటే విస్తీర్ణం ఒకటి రెండేళ్లలో పదిరెట్లుకూడా పెరిగిపోవచ్చు.

పెరిగిపోతున్న ఈ చెరకు విస్తీర్ణానికి, పెరగడానికివున్న అవకాశాలనుబట్టి ఖండసారి ఫ్యాక్టరీలు కాకుండా, ఒక పెద్ద చక్కెర ఫ్యాక్టరీ వుండడం అవసరమనే అభిప్రాయం పలువురు యువరైతుల్లో కలుగుతున్నది. పూర్వం కూకటి కోదండరామరెడ్డిగారివంటి పెద్దలు చక్కెర ఫ్యాక్టరీకి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రయత్నం వుండిందోలేదోకాని. ఫలితం మాత్రం కనపడలేదు. ఇన్నేళ్ళూ మళ్ళీ ఆ ప్రసక్తేలేదు. ఈ ఏడు బెల్లానికి ధరతగ్గిపోయి, చిన్న ఒక్క ఖండసారి ఫ్యాక్టరీ అకాశంగం కల్గిందగా, ఇప్పుడు తిరుగా సుగర్ ఫ్యాక్టరీ ఆలోచన కల్గుతున్నది. జిల్లాలో ఎకరాకు అత్యధిక చెరకు దిగుబడి సాధించిన శ్రీ మేనకూరు శ్రీవానులు రెడ్డి, పండిన చెరకును అమ్ముకోవడంలో ఇబ్బందిపడ్డారు, నష్టపడ్డారు. ఆ దెబ్బతో ఆయనకు ఖండసారి గిండసారి ఫ్యాక్టరీలు కాకుండా, పెద్దఫ్యాక్టరీ వస్తేతప్ప రైతులకు వుపయోగంలేదనే అభిప్రాయం గాఢంగా ఏర్పడింది. దానికి కృషి చేయాలనే సంకల్పంకూడా కలిగింది. తాను ఐదులక్షల రూపాయలు సేకరించగలనని కూడా అయనంటున్నారు. అడపాల దేవకుమార రెడ్డిగారుకూడా ఫ్యాక్టరీకి కృషిచేయాలని వెలిబుచ్చారు. ఆల్తూరు కోటారెడ్డిగారికికూడా ఆ ఆలోచన వుంది. ఇంకా అనేక మందిలో ఈ అభిప్రాయముంది. వీళ్లందరి వుత్సాహాన్ని సమీకరించి, సమన్వయ పరచగలిగిన వారుంటే ఈ ఆలోచనకు క్రియారూపం కలుగవచ్చు.

సహకారరంగంలో జిల్లాకు ఒక చక్కెరఫ్యాక్టరీ అవసరమని కలెక్టరుగారు ప్రభుత్వానికి వ్రాసినట్లు తెలిసింది. దీనినే శుభప్రారంభంగా తీసుకొని, ముందుకు సాగడం బాగుంటుంది. పెద్ద ఫ్యాక్టరీ రోజుకు 1000 మొదలు 2000 టన్నుల వరకు క్రష్‌చేసే కెపాసిటీ కలిగివుంటాయి. పదివేలఎకరాలచెరకుసాగు విస్తీర్ణంవుంటే ఒకఫ్యాక్టరీకి సరిపోతుంది. ఈ పదివేల ఎకరాలనేది నెల్లూరు-కోవూరు తాలూకాలలోనే సులభంగా సాధ్యమవుతుంది. గ్యారంటీగా పండించిన చెరకు తీసుకుంటారనుకుంటే, ఫ్యాక్టరీ పూర్తియయ్యే సమయానికి అంతకు రెట్టింపు విస్తీర్ణం సాగులోకి వస్తుంది. పెద్ద ఫ్యాక్టరీ ఖండసారి ఫ్యాక్టరీలకు అడ్డమేమీకాదు. దానివల్ల వీటికి నష్టంకూడా ఏమీలేదు వాటికి దానిసంత పనివుంటుంది. అందువల్ల పెద్ద ఫ్యాక్టరీ వీటికి పోటీయేమీకాదు. ఫ్యాక్టరీలెక్కువగా వుంటే, రైతులకులాభము, జిల్లాకులాభము. పెద్దఫ్యాక్టరీకి కోటిరూపాయలు ఖర్చవుతుందనుకుంటే ప్రజలనుండి 20 లక్షల రూపాయలు అవసరంకావచ్చు. యీ మొత్తాన్ని సేకరించడం అసాధ్యమైన కార్యంకాదు. అందువల్ల ఈ సత్కార్యానికి పూనుకొని సఫలీకృతం చేయవలసిందిగా వుత్సాహం కనుపరుస్తున్న యువకులను కోరుతున్నాము.

కాస్త రస్మిగల రైతులను కలెక్టరుగారే సమావేశపరచి, ఈ ప్రయత్నాని కుపక్రమించడం సహాయకారిగా వుండగలదని కూడా అభిప్రాయపడుతున్నాము.




*** మా మద్రాసు సినిమా విలేఖరి ***

## ★ మూడు సినిమా పెండ్లిండ్లు
## ★ అరుగురికి 'అలు' అయి మళ్లీ కన్యత్వం పుచ్చుకుంది ఒక తార!
## ★ సెక్సు చిత్రాలంటే అమెరికా యువకులకు మొహం మొత్తింది!
## ★ మూడు విస్కీ సీసాలతోగాని నగ్నంగా ప్రత్యక్షంగాలేకపోయిననటి!
## ★ పుష్పవల్లి కూతురు తార అయింది!

### పెండ్లిండ్లు

**జవహర్‌లాల్ — లక్ష్మీకాంత్**

అన్నపూర్ణ పిక్చర్సు మానేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. మధుసూదనరావు దంపతుల తృతీయ పుత్రికారత్నం కుమారి లక్ష్మీకాంతకు, శ్రీ తుమ్మల లక్ష్మణస్వామి రెండవ కుమారుడు చిరంజీవి జవహర్‌లాల్‌కు హైదరాబాద్‌లో షావుర్‌వాడి కల్యాణమందిరంలో మే 10 శనివారం వివాహం జరిగింది.

**శ్రీనివాస్ — లలిత**

మన జానపద చిత్రసామ్రాట్ శ్రీ బి. విఠలాచార్యగారి కుమారుడు శ్రీ శ్రీనివాస్‌కు(ఫిలిం డైరెక్టర్-ప్రొడ్యూసరు) కుమారి లలితకు (శ్రీ పి. జగన్నాథరావు దంపతుల పుత్రిక)మద్రాసు రాయపేటలోని 'హేమమాలిని' లో కల్యాణం మహోత్సాహంతో జరిగింది. మే 7 బుధవారం ఉదయం పెండ్లికి, సాయంత్రం విందుకు సినీప్రముఖులు అందరూ హాజరైనారు.

**కృష్ణంరాజు — సీతాదేవి**

యువనటుడు శ్రీ కృష్ణంరాజుకు, గాంధీబాబుగారి కుమార్తె చిరంజీవి సీతాదేవికి మే 10 న మొగల్‌తుర్రు కోటలో వివాహం జరిగింది. శ్రీ కృష్ణంరాజు 'చిలకాగోరింక' చిత్రంలో చిత్రలోకంలో ప్రవేశం చేశారు. తర్వాత కొంచెం ఆగి విశ్రాంతి తీసుకుని, తనను తాను విమర్శించుకుని, తన టాలెంట్ పెంచుకుని, యిప్పుడు వివిధ భూమికలలో కనిపిస్తున్నారు. హీరోగా ప్రస్తుతానికి కాకపోయినా, మరి కొంతకాలానికైనా ఈ యువనటుడు రాణించగలడు.

**అరుగురికి 'ఆలి' అయినా యింకా 'కన్య'.....**

లానాటర్నర్.. పెద్దనటి.. కానీ మరీ అమ్మ కేం కాదు. 49 సంవత్సరాలు. మొన్ననే ఆరవమొగుడికి విడాకులిచ్చి, కన్నెరికం పుచ్చుకున్నది. అతగాడు ఈమె కన్నా 11 ఏళ్ళు చిన్న. పెద్ద వ్యాపారి రాబర్ట్ ఈటన్. విడాకుల కారణం, అతను రాత్రిళ్లు యింటికి రాకపోవడం.

1966 లో లానాటర్నర్‌కు ఆరవభర్త అయినాడు రాబర్ట్ ఈటన్. అదేంటల్లో రాత్రిపూట కొంపకురాడట. తెల్లవారిరాగానే అడిగితే 'నీకు అనవసరం' అంటాడట. ఆమె పూర్వపు మొగుళ్ళు ఆర్టీషా, స్టీవ్ క్రేన్, బాబ్‌టాపింగ్, లెక్స్‌బార్కర్, ఫ్రెడ్ మేలు ఇలా రాత్రుళ్ళు ఎగగొట్టేవారు కారట.

**అమెరికాలో సెక్సు విప్లవం**

'మాకు మంచి సినిమాలు కావాలి. చెత్త సెక్సుచిత్రాలు వద్దు' అని అమెరికాలో పిల్లకాయలు వైట్‌హౌస్‌ముందు ప్రదర్శనలు జరిపారు.

అక్కడా సెక్సుసినిమాలు జనం చూస్తారు. కానీ పిల్లల్ని చూడనివ్వరు. మన దేశంలో అయితే 'ఏ' సర్టిఫికేట్ నామమాత్రంగానీ, అక్కడ హాలువాళ్ళు చిన్నవాళ్లను సెక్సు చిత్రాలకు చస్తే రానివ్వరు.

**నగ్న చిత్రంలో నటి**

ఫ్రాంకాయిస్‌పాస్కల్ అనే 19 ఏళ్ల యువతి 'లవింగ్ ఫీలింగ్'లో బార్బినావార్డ్, సిమన్‌బ్రెంట్ ప్రక్కన నగ్నంగా నటించింది.. మొదటిరోజున సెట్‌లో షాక్ తిన్నదట. మూడు డబుల్ విస్కీలు త్రాగిస్తేతప్ప ఆమె బట్టలు పూర్తిగా విప్పితీసి కెమెరాముందుకు వచ్చేధైర్యం రాలేదట.

**స్టేజిపై కామక్రీడ**

ఇటలీలో ఒక పట్టణంలో ఒక విశేషం జరిగింది. జనాన్ని ఆకర్షించడానికి నాటకరంగంలో కొత్తదనం తీసుకురావడానికి ఒకామె నాటకం వ్రాసింది. అందులో నాటకదర్శకునికి ఒకపాత్ర. అతను తన భార్యను ఒప్పించి స్టేజిపైనే కామక్రీడ జరుపుతాడు, ఆ నాటకంలో అలా భార్యాభర్తల పాత్రలు వేయడానికి ఎందరో యువతీయువకులు ఎగబడుతున్నారు. వారు ప్రతి నాటక ప్రదర్శనలో స్టేజిపైన ప్రేక్షకులముందు, నిస్సంకోచంగా కామక్రీడలు జరుపుతారు. అలాటి మూడు జంటల్ని, నాటకం జరుగుతుండగా పోలీసులు అరెస్టుచేశారు. మరి అంత 'అభ్యుదయం' పనికిరాదని పోలీసుల అభిప్రాయమట.

**సెహబాష్ కృపలానీజీ**

స్వతంత్ర సభ్యుడుగా పార్లమెంటులో పెద్దగొంతుగల శ్రీ జె. బి. కృపలానీ మొన్న మే 1 తేదిన ఒకతీర్మానం ప్రతిపాదించారు. భారతరత్న, పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ బిరుదులు రద్దు చేయాలని ఆ బిల్లు సారాంశం. డెమొక్రసీ, సోషలిజం బలపడాలంటే, పౌరులందరికి సమానత్వం కావాలంటే, ఈ బిరుదాలు రద్దుచేయాలని 81 ఏళ్ల రాజకీయ మహారథుడు శ్రీ కృపలానీ అన్నారు. ఇతర దేశాలవారు భారతీయులకు యిచ్చే బిరుదులు, భారతప్రభుత్వం యిచ్చే బిరుదులు రద్దుచేయాలి. ఈ బిరుదుల్ని దొడ్డిదోవన ఎన్నికచేయడం జరుగుతున్నదట. మొదట ప్రతిభావంతులకే యివ్వడం జరిగింది. ఇదిప్పుడు ప్రవాహమై, అర్హమైన వారందరికీ యివ్వవలసినస్థితి ఏర్పడ్డది. అన్నారు కృపలానీ.

**నాడోడి రాణి**

'బొమ్మలుచెప్పినకథ' తమిళంలో 'నాడోడి రాణి'గా విడుదల కాబోతున్నది. కాంతారావు, కృష్ణ, విజయనిర్మల, విజయనిర్మల, విజయలలిత, గీతాంజలి, సంధ్యారాణి, రమాప్రభ నటించిన ఈ జానపద చిత్రం తమిళంలోనూ హుషారుగా నడుస్తుంది.

**భానురేఖ సినీప్రవేశం**

పుష్పవల్లి-అంటే ఒకనాటితార. అల్నాటి 'బాలనాగమ్మ' కాలంనాటి యువతి. ఆమె కుమార్తె భానురేఖ సినిమానటిఅయి శ్రీరాజశ్రీ ప్రొడక్షన్సువారి 'విచిత్రం వీడు' చిత్రంలో నటిస్తోంది.

**టికెట్ కలెక్టరు**

ఎన్. వి. ఎస్. ఫిలిమ్సువారి కొత్త చిత్రంలో ఎన్. టి. రామారావు టికెట్ కలెక్టరు వేషంలో కనిపిస్తాడు. కోటశాబు కాలేజి విద్యార్థి, వలం, బట్టబుర్రే దర్శి. కాలేజి విద్యార్థి దర్శి ఒకగదిలో కాపురం ఉంటాయన అల్లు రామలింగయ్య, ఆయన కూతురు గీతాంజలి. ఈమె కాలేజి స్టూడెంటును ప్రేమిస్తుంది. వాణిశ్రీ లేడీ కాక్టరు ఆమె టికెట్ కలెక్టరును ప్రేమిస్తుంది. ఇక చెప్పాలా? ఇదీ అసలు విషయం.

---

## ప్రశ్నోత్తరావళి

**జి. బాలఅంకయ్య నెల్లూరు**

ప్ర: సినిమా విలేఖరి, సినిమా సంపాదకుడు అవడానికి అర్హతలేమిటండి. మీరు ఆస్థానంలోకి ఎలావచ్చారు?

జ: సినిమా విలేఖరి కావాలంటే అర్హతలు చాలా వున్నాయి! మొదట రచయిత అయివుండాలి. విమర్శ చేయగలిగివుండాలి సినిమావ్యక్తులతో పరిచయంవుండాలి. సినిమా పత్రిక సంపాదకుడు కావాలంటే, ఒక తెల్ల కాగితంపైన ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకో లేదా జిల్లా మేజిస్ట్రేట్‌కో ఒక దరఖాస్తుపంపితే ఒక నెలరోజుల్లో సంపాదకుడు కావచ్చు. పత్రిక అచ్చువేయడం, వేయకపోవడం తర్వాత నీ యిష్టం. నామాట అంటారా! జమీన్‌రైతు సంపాదకులకు మిత్రులైన ఒక సినిమా డైరెక్టర్ నాకూ మిత్రులు కావడంవల్ల.

**షేక్ అహమ్మదుబాషా దర్శి**

ప్ర: 'గండికోట రహస్యం'లో రహస్యం ఏముంది?

జ: అది మీరు కనుక్కోగలిగితే రహస్యమే కాదు. లేకపోవడం వున్నట్టు చెప్పడమే ఒక రహస్యం.

**దుర్గాప్రసాదరావు నెల్లూరు**

ప్ర: చూడండి, శాస్త్రిగారి హాట్ హోం చదివాను. చాలాబావుంది.

జ: థాంక్స్.

ప్ర: నాకు నాగేశ్వరరావుపై మునుపు 'యాస్పెల్స్' ఎప్పుడోపోయింది.

జ: నాకు అర్థంకాలేదు మీ ఇంగ్లీషు. 'యాస్పెల్స్' పోవడమేమిటి?

**ఆర్. సుధాకరరావు రాపూరు**

ప్ర: ప్రతి అవయవమూ కనిపించేదుస్తులు వేసుకుని తిరిగే ఆడవాళ్ళపై మీ అభిప్రాయం.

జ: అందంగా వున్నవాళ్ళయితే సరదాగా చూడబుద్ధి అవుతుంది. అదే వికారంగా వుంటే ఆడవాళ్ళయితే వాంతివచ్చి, మరో ఏడుజన్మలదాకా ఆడదానిముఖం చూడకూడదు అనిపిస్తుంది.

**పి. ఎం. ప్రేమానందం కావలి**

ప్ర: బి. ఎన్. రెడ్డిగారు చిత్రాలు నిర్మించడం మానాలి.

జ: అవసరంలేదు. ఆయన నిర్మాతగా వుంటూ మంచి యువదర్శకుని, కొత్త రచయితలనుపెట్టి, వారికి స్వతంత్రం యిచ్చి చిత్రాలు నిర్మిస్తేచాలు.

**సి. పెంచలయ్య ఇందుపూరు**

ప్ర: శ్రీ నాగేశ్వరరావు తన సంతానాన్ని సినిమా పరిశ్రమకు దూరంగా వుంచుతానని చెప్పినాడు. కాని ఆమాట నిలబెట్టుకోలేదు.

జ: ఈరోజుల్లో పిల్లలు మనమాట వింటారండీ! వారి స్వతంత్రం వారిది. కాను సినిమా పరిశ్రమకు విముఖుడు కాదు. తనబిడ్డలు తనంతవారై, తనకంటే గొప్పవారుకావాలని ఏతండ్రి కోరడు? ——

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.


వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకువారి

## యాలము నోటీసు

(డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్, నెల్లూరు సౌత్ సర్కిల్‌వారి కోర్టులో)

వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకు లిమిటెడ్, నె 1041 రు నకు సంబంధించిన ఈ క్రింద కనబరచిన మెంబర్ల బాబాకు స్థిరాస్థి నిర్ణయించబడిన తేదీలలో వెంకటగిరి రూరలు బ్యాంకు సేల్‌ఆఫీసరు పి. సబ్బయ్యగారిచే బహిరంగముగా క్రింద కనబరచిన ఆయా స్థలములలో యాలము వేయబడును. సదరు యాలములో పాల్గొనదలచినవారు యాలము షరత్తులకు లోబడి యాలముగా పాల్గొనవచ్చును.

—— స్థిరాస్తి వివరములు ——

| | |
|---|---|
| (1) ఇ. పి. నెం. 42/68-69 రు, బొక్కినం పాపయ్య, చింతగుంట, వెంకటగిరితాలూకా, 27-5-69 తేదిన సాయంత్రం 4 గంటలకు [వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకువద్ద నెల్లూరుజిల్లా, వెంకటగిరి స. డి. లో చేరిన వెంకటగిరిగ్రామం కా॥ స. నె 85/8, య 0-60 ట్లు; స. నె. 84/9 రు, య 0-55 ట్లు. స. నెం. 84/7 రు, య 1-21 ట్లు.] | రూ. 2829-60. |
| (2) ఇ. పి. నె. 26/68-69 రు, కందల వెంకటస్వామి, చింతగుంట, వెంకటగిరి తాలూకా, 26-5-69 తేది సాయంత్రం 2 గంటలకు వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకువద్ద [నెల్లూరుజిల్లా, వెంకటగిరి స. డి. లో చేరిన, వెంకటగిరి గ్రామము బాబాకు సర్వే నె. 84/10 రు, య 0-59 ట్లు, స. నె. 86/1 రు, య 0-55 ట్లు, స. నె. 86/9 రు, య 0-27 ట్లు, సర్వే నెం. 84/4 రు, య 0-55 సెంట్లు.] | రూ. 2437-97. |
| (3) ఇ. పి. నె. 127/67-68 రు, వెలకల ఈశ్వరరెడ్డి, ఉప్పరపల్లి, వెంకటగిరి తాలూకా, 31-5-69 తేది సాయంత్రం 3 గంటలకు ఉప్పరపల్లి గ్రామ చావిడి వద్ద [నెల్లూరుజిల్లా, వెంకటగిరి స. డి. లో చేరిన, కలవలపూడి మజరా, చిన్నపరెడ్డిపల్లె గ్రామం సర్వే నె. 102/3 రు, య 1-03 ట్లు, స. నె. 165/1-P, య 0-29 ట్లు, స. నె. 194/6 రు, య 0-66 ట్లు, సర్వే నెం. 219/3-P రు, య 0-61 సెంట్లు, సర్వే. నె. 140/1-P రు, య 0-37 ట్లు, స. నె 22/3-P, య 0-32 ట్లు, స. నె. 193/1P, య 0-66 ట్లు.] | రూ. 569-55. |
| (4) ఇ. పి. నెం. 47/68-69 రు, వుల్లగొల్ల సీతమ్మ, వెంకటగిరిటౌన్, 4-6-69 తేది సాయంత్రం 4 గంటలకు వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకువద్ద [నెల్లూరు జిల్లా, వెంకటగిరి తా॥ వెంకటగిరి స. డి. లో చేరిన, వెంకటగిరి గ్రామం సర్వే నె 98/5 రు, య 0-19 ట్లు, స. నె. 99/9 రు, య 0-12 ట్లు, సర్వే నెం 99/13 రు, య 0-28 సెంట్లు, సర్వే నెం. 99/12 రు, య 0-28 సెంట్లు.] | రూ. 449-85. |
| (5) ఇ. పి. నె. 52/68-69 రు, పొట్టెం కాపక్క, వెంకటగిరి టవున్, 28-5-69 తేది సాయంత్రం 2 గంటకు వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకువద్ద [నెల్లూరుజిల్లా, వెంకటగిరి తాలూకా, వెంకటగిరి స. డి. లో చేరిన, వెంకటగిరి టవున్, శ్రీ వరదస్వామి దేవాలయంవీధి తూర్పుశ్రేణిలో వుండు డోర్ నె. 80 గల పూరింటికి ఉత్తరభాగంలో:- [తూ-ప] 18 గ. [ఉ-ద] 4 గ. కల్లు:- 72 చ. గ. స్థలమున్నూ, ఈ స్థలములో యుండు ముందువెనుక వసారాలలో గల 4 అంకణముల పెంకుటిల్లున్నూ మరియు ఇంటికి తూర్పునగల ఈ యింటి బాబాకు పెరడుస్థలము:- [తూ-ప] 10 గ. [ఉ-ద] 4 గ. కల్లు:- 40 చ. గ. పెరడుస్థలమునకు హద్దులు:- [తూ] పత్తి కుప్పమ్మ యిల్లు [ద] బద్రి అన్నపూర్ణమ్మ యిల్లు [ప] రాజవీధి [ఉ] కామిశెట్టి మునిరత్నం యిల్లు | రూ. 399-06. |

—ఎం. వి. నారాయణరెడ్డి, పరసన్-ఇన్-చార్జి, డిక్రీహోల్డరు.

ప్రకటన

## ఇల్లు అమ్మబడును

నెల్లూరు ట్రంకురోడ్డున - మంచి వ్యాపార కేంద్రము - డోర్ నెం. W 16/80 లో, SOUND & LIGHT Co., మొదలు పేరింగు సెల్లారు వరకు (నాలుగు రూములు) గల మా యిల్లు అమ్మబడును. కొనదలచువారు ఉస్మాన్‌సాహెబు పేట, W 4/250 లో - పుచ్చి వెంకటనారాయణప్పతో మాటలాడవచ్చును.

యిట్లు,
పుచ్చి వెంకటనారాయణప్ప.
పుచ్చి కామాక్షమ్మ.
గుణ్ణం శారదాంబ.

నెల్లూరు. 14-6-69.



## విజయనగరం డి။ము။ కోర్టులో
O. S. No. 244 of 1967.
E. P. No. 497 of 1967.

వెల్లా కృష్ణమూర్తి - సాకీ - విజయనగరం } —వాది.
మీసాల అప్పలనాయుడు - దమరశింగి ... —జెడ్జిమెంటు డెట్టరు.

వేలము ప్రకటన.—

పై నెంబరు అమలులో ప్రతివాది తా॥ విజయనగరం తా॥ దమరశింగి గ్రామము లోని నె. 330 ద పట్టా సర్వే నె. 186/8, 191/32 ర్ల కా॥ [తూ] గొర్లె అప్పలనాయుడు - మీసాల రాముడునాయుడుగార్ల భూమిన్ని [ద] పొడిలావు దుర్గయ్యవల్లం [ప] గ్రామమునసబుగారి అకుబట్టి [ఉ] రహదారి - మరుపల్లిగోర్ల. 1-వ లాటు:- య 1-70 సెంట్లు పల్లం భూమిన్ని. 2-వ లాటు:- దమరశింగి గ్రామం రాజవీధిలో పుత్తరశ్రేణి:- [తూ-ప] గ. 22 లున్ను [ఉ-ద] గ. 20 లున్ను కొలతలుగల [తూ] మీసాల రాములు తా॥ యిల్లు [ద] మీసాల చిన్ననాయుడు తా॥ యిల్లు [ప] రహదారి - నడక సాల [ఉ] మీసాల రామన్నఅక్కన్న - పన్నాసిగార్ల యిండ్లు. ఈ హద్దుల మధ్యస్థమైన పెంకుటిల్లున్నూ 16-6-69 తేది పగలు 11 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పై కోర్టు వారియెదుట యాలము జరుగును. గాన వలయువారు వచ్చి పాడుకొనవలెను.

1-వలాటు వాది మతింపు రూ. 600/-
అమీనా మతింపు రూ. 1700/-
2-వలాటు వాది మతింపు రూ. 500/-
అమీనా మతింపు రూ. 800/-

—పి. వి. సుబ్బారావు—అడ్వొకేటు.



## నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో
O. P. No. 29 of 1969.
Succession Certficate.

(1) వేమూరి పద్మావతి (2) వేమూరి వెంకటసుబ్బాషిణి (3) వేమూరి వసుంధర 2, 3 పిటిషనర్లు మైనర్లు అయినందున గార్డియను తల్లి 1-వ పిటిషనరు.

... —పిటిషనర్లు.

అందువలన యావన్మందికి తెలియ చేయునది ఏమనగా:- నెల్లూరు ఆంధ్రా బ్యాంకిలో లేటు వేమూరి రామమూర్తి పేర కరెంటుఅకౌంటులోవుండే రు. 7576-04 లున్ను, సేవింగ్సు అకౌంటులో వుండే రూ. 11-02 లున్ను పిటిషనర్లు రాబట్టుకొనుటకు హక్కుదారులమనిన్ని సదరు మొత్తములు రాబట్టుకొనుటకుగా పిటిషనర్లు తమపేర వారుసుసర్టిఫికేటు ఇప్పించమనిన్ని కోరి పిటిషనర్లు ఈ నెంబరున పిటిషను దాఖలుచేసివున్నారు. సదరు విషయమై ఆక్షేపణగలవారు 27-6-69 తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పిటిషనర్ల పేర వారుసుసర్టిఫికేటు యివ్వబడును.

—చివుకుల సత్యనారాయణమూర్తి పిటిషనర్ల అడ్వకేటు.


# కీ. శే. దేవరపల్లి

(4 వ పేజీ తరువు)

సేవచేసి తరించిన పండితుడు, పరిశోధకుడు దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి.

ఆయనేమీ 'పండిత-ప్రసాదు' కాదు; 'పండిత-మామూళ్ళు' చెల్లించి పేరుపడ్డ సాహిత్యపోషకుడూ కాదు; ఆస్థానాలనక్కట్టి ఆక్షర లక్షలిచ్చి అర్భాటాలు చేసిన లోబాడూ కాదు: ఆత్మవిశ్వాసంతో, ఒక ప్రత్యేక సిద్ధాంతధోరణితో, స్వయం చాలితంగా ప్రకటనపొంది ప్రసిద్ధుడైన ఒక మంచి పండిత పరిశోధకుడు మాత్రమే.

ఆయన ఆస్తితో, అనపత్యతతో, వ్యాక్రిత్యంతో, రోగాలతో లోకానికి పనిలేదు. ఆయనలిచ్చి, పుస్తకభాండాగారం, ప్రత్యేక సిద్ధాంతం, తెంకణ గ్రంథమాల, సృష్టించిన సారస్వతం- ఇవే మనకుకావలసింది. దేవరపల్లి భౌతికకాయం కాలధర్మం పొందింది. కీర్తిదేహంగా మనకు మిగిలిన ఆస్తిని తినుకపోగలశక్తి కాలానికిలేదు. ఈ విధంగా ధన్యుడైన రెడ్డి, తెలుగు సారస్వతాన్ని కూడా ధన్యంచేశాడు.

దేవరపల్లికి పాలమూ ఖ్యాటావంటి ఆస్తి గొప్పదే. అంతకంటే ఎక్కువ పాండిత్యపు ఆస్తి తన ఒరగల్లుతో ఒరిసిచూచిగాని ఒకరికి ఒక కరుకు వరహా యిచ్చేవాడు కాదు. పాండిత్యపు వేషగాంభ్రమ దరిశేక నిచ్చేవాడుకాదు. కడుపుకూటి పండితులు చానామంది ఆయనను దర్శించి ఒకపూట 'ఆదరింపు'తో తిరిగివచ్చి గోడవెనక తిట్టి పోనుకునేవాళ్ళు! పిన్నంరాజా వెంకట సుబ్రహ్మణ్యశర్మ వంటి సాహిత్యశిరోమణులను గౌరవించి కొంతకాలం పోషకభారం వహించకపోలేదుగాని ఆయన మనస్సుకు నచ్చిన పండితులు చానాకొద్దిమందే.

నా దురదృష్టం ఏమని చెప్పను? నన్ను చూడాలని ఎంతో అప్యాయంగా నాకు జాబురాసినాడు దేవరపల్లి. పదినెల్ల కిందట-ఆయనకు జబ్బుచేసి, మద్రాసు వెళ్ళివచ్చినతర్వాత-ఉలవపాడు గ్రామం పోయివద్దామనుకున్నాను. శ్రీ కె. వి. రమణారెడ్డిగూడా మద్దువుగాని రమ్మని కావలి ప్రయాణం పురమాయించినప్పుడు వెంకటకృష్ణారెడ్డిగూడా ఒకనాటికి మరణించేవాడన్న స్పృహే నాకు కలగలేదు!

మరకర్మతో చెక్కగట్టిన కప్పురంగు చెక్కిళ్ళు కందగడ్డలయ్యేట్టు సారస్వత సమరంచేసినా, చిన్నవాణ్ణి గనక నామీద దేవరపల్లికి వాత్సల్యమే. ఆయనచేతిరాతతో రెండుపుత్తరాలు, నాలుగు పుస్తకాలు (అచ్చయిన తన గ్రంథాలు) వాత్సల్య చిహ్నంగా నాకు మిగిలివున్నాయి.

తెంకణాదిత్యుడు, కవిరాజ శిఖామణి అయిన నన్నెచోడదేవుని కుమారసంభవం మీద నాకూ మొదటినుంచీ ఒకగురే. నేనం దుకి తగినవాణ్ణి—నన్నెచోడుని పండవట్టమని నా భుజంతట్టి ముందుకునెట్టి ప్రోత్సాహకరాలువేస్తుంటే రమణారెడ్డిగారి పోరు బడలేక పోయేవాణ్ణి. అయితే అప్పటికి ధైర్యం: దేవరపల్లి తర్జన భర్జనలకు దిగేవాడు. మరిఇప్పుడో? నన్నెచోడుణ్ణి గురించి రాయాలంటే దక్షిణాంగుష్ఠం చిరిగిపోయె!

ముక్కతో పిడ్చే శ్రేయోభిలాషులు కొందరు, వెంకటకృష్ణారెడ్డికి కూడా కొత్తల్లో రాజకీయపు నల్లమందు ఒకవుండ వేశారు. బతే అది శ్రీనాథుని సేద్యంలాగా తెల్లవారబట్టి మనం కొంత అదృష్టవంతులమయ్యాం. ఆయన గాంధేయుడూ, శుద్ధ కాంగ్రెస్‌వాదీ, రాజకీయ ధురంధరుడూ ఇంకా అలాంటి శతకోటి అయివుండినా—భాషావధూటితో ఆయనచేసిన సాంగత్యం ముందు-అవన్నీ దిగదుడుపే అయ్యుండేవి!

పంట వ్యవహారమేదో అడవాళ్లు చూసుకుంటూ, వేళకింత కమ్మంగా కారంగా అమరుస్తూవుంటే, పొలంపనులు, దేవస్థాన కార్యక్రమాలు, బళ్ళ బాడిగలు, ఐత్తెకర్లులు, లావాదేవీలన్నీ తననోటిమాట కిందగా చూసుకునే తలవరి నమ్మకంటు కాగా; తన పండిత గోష్ఠియేమో, తన పుస్తక పఠనేలనేమో, తన వ్యాసరచనా వ్యాసంగమేమో, ప్రతికలకిసంపడమేమో, పుస్తకాలుగా ముద్రించడమేమో— తన మకాలాంబంలో తానుండడమే- లోకంగా జరిగిపోయింది దేవరపల్లి జీవితచరిత్ర!

వ్యాజ్యాలు, కోర్టువ్యవహారాలు, బాకీ వసూళ్ళు బద్దలొక్కలు ఒకపక్క; ఆరోగ్య క్షీణత, ఔషధసేవ యింకొకపక్క; పండిత పరిశోధకుల ధిక్కార దూత్కారాలు మరొకపక్క; ఇన్నిటిమధ్యా చెక్కుచెదరని సాహిత్య వ్యాసంగంచేసి నిలబడటమంటే ఎంత అసాధ్య కార్యక్రమమో, అంతటి నైష్ఠికులు తప్ప ఆలోచించలేరు! అస్తి పెంపకం మీదనో, రాజకీయాల ముంపకం మీదనో, ఆరోగ్య భాగ్యాల మీదనో ఏ మాత్రం మనసు లగ్నం అయ్యుండినా దేవరపల్లి చరిత్ర మరొకమాదిరిగా మారి నీరుపోసి వుండేది. అటువంటి దురదృష్టం పట్టని సాహిత్య రాజయోగ జాతకుడు మన వెంకటకృష్ణారెడ్డి.

ఒక్క కవిని, లేదా ఒక్క నట్టునున్ను తెన్నుగా అధ్యయనంచేసి అధికారం సంపాదించే ఓర్పుగాని, నేర్పుగాని మన కింకా అలవాటు కాలేదేమో? విదేశాల్లో అట్లా పరాకాష్ఠ నడుకునే సంప్రదాయంవుంది. మనం పిడిగెలికినా మూన్నాళ్ల ముచ్చటే! ఎక్కడా పిడికిడుబూడిద బదులే బావతు లేదు. ఏది తలపెట్టినా అది మరురోజుకే మనవశం కావాలి. లేకపోతే మనమే మరొకదానికై అరుదుదాస్తాము. మన కిటువంటి పల్లవగ్రాహి పాండిత్యంమీద మోజు పోయేవరకూ మనకుగాని, మన సారస్వతానికి గానీ గౌరవ ప్రాబల్యాలు సమకూరవు.

నన్నెచోడునిమీద అథారిటీ అని చెప్పదగ్గ మంచి పండితుడు, గొప్ప పరిశోధకుడూ మన దేవరపల్లి. 1939 మొదలు 1968 దాకా- ముప్పయ్యేళ్లు- ఒక్క మహాకవిని గురించి యింత నిష్ఠగా, నిష్కర్షగా, నిరవకాశంగా పరిశోధించినవ్యక్తి ఇప్పటికి లేరు! తొలిపలుకుల ముచ్చటకో, గ్రంథ సంస్కరణ బాధ్యతకో, అకాడమీవారి బహుమతికో బనారునెల్లు-కాదంటే రెండు మూడేళ్ళు- తలదూర్చి తప్పించుక తిరుగు ధన్యులే ఎక్కువమంది. మరి వెంకటకృష్ణారెడ్డి? తానే తెంకణాదిత్యుడుగా, కవిరాజశిఖామణియే దేవరపల్లిగా ముప్పయేళ్ళు పునరుజ్జీవించాడు! దేవరపల్లి సాహిత్య వ్యవసాయమంతా నన్నెచోడుణ్ణి క్షేంద్రంగా చేసుకొని సాగుబడి అయిందే.

నన్నెచోడుని కుమారసంభవ రచనా కాలనిర్ణయానికి దేవరపల్లి ఒక ప్రత్యేక సిద్ధాంతాన్ని అనుసరించాడు. అటువంటి సిద్ధాంతాన్ని చాలాగట్టిగా, పరమసత్యంగా నమ్మినవాళ్ళు మనసారస్వతంలో బహుశః లేరనవచ్చు. అందువల్ల దాన్ని 'దేవరపల్లి సిద్ధాంతము' అని అనటానికి నాకు ఎలాంటి ఆక్షేపణా కనిపించడంలేదు.

నన్నెచోడుడు క్రీ. శ. 1053 నాటివాడని దేవరపల్లి నిర్ణయం. ఈ సంగతి నన్నెచోడుడే తనకావ్యంలో ఒకటికి రెండు చోట్ల గూఢంగా వ్యక్తపరచుకొనివున్నాడని రెడ్డిగారి వాదం. చూ: కుమార సంభవం- 12 అశ్వాసం-214 వ గీతపద్యం; 181వ చంపకమాల. (రెడ్డిగారి 'నన్నెచోడకవి చరిత్ర'-59; 182 పేజీలు చూడేది.) పై పద్యాల్లోవున్న, "మూడు కన్నులవానిని (శివుని), ఆఱుమోములవాడు (కుమారస్వామి) తన పదిరెండు చేతులతోడను, వేయికిరణములుగల యుదయభానుడు యాదిని దన వేయికరములు గల (కిరణములు)తోఁ బొదివినట్లు కౌఁగిలించెను" అనే అభిప్రాయాల్ని బట్టి; "ఆయదైత్య సంపద" అన్నమాటను బట్టిన్నీ గూఢార్థాలు తీసి-ప్రాచీన ప్రాణాయామమే జరా చేసి రెడ్డిగారు తమ నిర్ణయాన్ని పొక్కి పక్కాణించారు! మరి మనరెడ్డిగారిదే చాదస్తమో కవిరాజశిఖామణిదే చాదస్తమో ముందు ముందు నిర్ణయం కావలసివున్నది.

ఈసిద్ధాంతధోరణిలో నన్నెచోడునికాల నిర్ణయంచేసినతర్వాత చాలామంది పండితులు దేవరపల్లి సిద్ధాంతాన్ని ఆక్షేపించారు. ఆక్షేపకుల్లో నేనూ వున్నాను! బతే ఆయన తొణకలేదు. ఒక్క నన్నెచోడుని విషయంలోనేగాక, ఈసిద్ధాంతం యింకా చాలామంది కవుల-కావ్యాల-కాలనిర్ణయాల సందర్భాల్లో వుపయోగించవచ్చునని నన్నయ్యకాలం, కవిజనాశ్రయం మొదలైనకొన్ని ఆటు శాసనాలవైపుకూ, ఇటు ప్రబంధాలవైపుకూ గుంజె ఆరిపినంత గిరిగీసి-అంత విశాల వాఙ్మయక్షేత్రంలో-గారడీలడైను నోరుతెరుచుకొని చూచినట్టు పండితులు సంభ్రమాశ్చర్యాలతో చూస్తుండగా, తన సిద్ధాంత ప్రతిష్ఠాపనార్థం ఎన్నో చిత్రవిచిత్రాలు తీసి జుప్పపోశాడు! అన్ని విచిత్రాలు కళ్ళారా చూసి నమ్మకుండను వీలుగాకా, అపూర్వమైన ఆయన సిద్ధాంతాన్ని నమ్మనూలేకా పరిశోధకులు చచ్చిడగ్గడయ్యారు!

1939 నుంచి 49 దాకా నన్నెచోడుని గురించి పలువ్యాసాలు రాశాడు. తెలుగులో మొలకెత్తిన-నిలిచిన-అన్ని పత్రికల్లోనూ ఆయన వ్యాసాలు, ప్రతివిమర్శలు వెలుగు చూచాయి: 1950 లో "నన్నెచోడకవి-గీతికాలము" అని ఒక చిన్న పుస్తకం ముద్రించాడు. మరుసంవత్సరమే "నన్నెచోడకవి చరిత్ర" పెద్దగ్రంథంగా వెలవడింది. దీనిమీద మంచిదుమారం రేగింది. 1948 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, నన్నెచోడుని కవిత్వంమీద సిద్ధాంత వ్యాసానికి బహుమతి ప్రకటించింది. వేదం వెంకటరాయశాస్త్రి ఎం. ఎ. గారికి ఆ బహుమతి లభించింది (ఆ గ్రంథం 1959 లో ప్రచురితమైంది.) దేవరపల్లి, దానిమీద 1960 లోనే "తెంకణాదిత్య కవి" అనేపుస్తకం ప్రచురించాడు. దేవరపల్లి తాను మరణించే దాకా నన్నెచోడుని వదల్లేదు; తన సిద్ధాంతాన్ని మార్చుకోనూ లేదు. ఈమధ్యకాలంలో, తన సిద్ధాంత సామర్థ్యాన్ని ప్రతిపాదించే విశేషాలు ఎన్నో వెలువరించాడు. అందుకు 1963 లో వెలువడిన "ఆంధ్ర సాహితీ సామ్రాజ్యము" అన్న అముద్ర మాల్యదా పరిశోధన గ్రంథం ఒకమంచి వుదాహరణ. ఈ శ్రేణికిచెందిన "ఆంధ్ర సాహిత్య సమస్యలు" పుస్తకరూపం ధరించకుండానే ఆయన చెల్లిపొయ్యాడు! ఆయన ప్రచురణలు 1960 నుంచి "తెంకణ గ్రంథమాల" అనే సొంతప్రచురణ సంస్థనుంచి వెలువడ నారంభించాయి. ఈపేరుగూడా నన్నెచోడునిమీదగలభక్తికి తార్కాణగా నిలుస్తుంది.

ఆంధ్రసాహిత్య సమస్యలన్నిటినీకూడా తన సిద్ధాంతమార్గంలో పరిష్కరించవచ్చునని వతకంవేసుకొని, దాన్ని తుదముట్టించే లోపల తాను దివంగతుడైపోవడం మన దురదృష్టం!

ఒక కవి కాలాన్ని, జన్మస్థలాన్ని, వక్తిత్వాన్ని గుర్తించడానికి శిలాతామ్ర శాసనాలు, కావ్యపీఠికాదులు, జనశ్రుతులు వగైరా ఆధారమౌతాయి. కాని ఆకవి రచనలో నిక్షిప్తమైవుండే అంతర్గత సాక్ష్యాలు కూడా పై అంశాలను గుర్తించడానికి పనికొస్తాయి-అనేటందుకు దేవరపల్లి సిద్ధాంతమే నాంది అయింది. ఈ పద్ధతి ఒక చిన్న మాత్రంగామాత్రమే మనకు వాడికలో వుంది. దీన్ని దేవరపల్లి ఒక బృహత్ సిద్ధాంతంగా మలిచాడు; యీ విధంగా ఆంధ్ర సారస్వతాకాశంలో తారామూర్తియై నిలిచాడు!

దేవరపల్లి అవలంబించిన యీ సిద్ధాంతంలో కొన్నిదోషాలున్నమాట వాస్తవం. కాని దీనిమీద అభిలాషగలవాళ్ళు దీన్ని సంస్కరించి ప్రాదుర్భావానికి తేవలసివున్నది. బతే దేవరపల్లి స్వయంగురువు; స్వయం శిష్యుడు. మరి దీని ప్రచారం చెయ్యగల వారసుడు ఎవరున్నది? ఇట్లా దేవరపల్లి సిద్ధాంతం అయినతోనే అంతరించాలా? ఈ విషయం ఆయన వారసులు ఆలోచించవలసివున్నది. ఆయన పుస్తకభాండాగారమేమి, గ్రంథమాలయేమి ఆంధ్ర సారస్వతేయులకు శాశ్వతంగా వుపయోగపడేట్టు చూడవలసివున్నది. ఆయన సిద్ధాంతవాదులలో తయారయ్యే గ్రంథానికి బహుమతియిచ్చే ఏర్పాటు గూడా చెయ్యడం సముచితమని భావిస్తున్నాను.

---

## పంచాంగం

మేనెల 17 తేది మొదలు జూను నెల 14 తేది వరకు జ్యేష్ఠమాసము.

### వృష్ట్యర్ధరిష్టమ్

ఇందు కుజసంబంధాది వర్షప్రతిబంధక మేర్పడి వాయుసహిత ఉష్ణాధిక్యత. పూర్ణిమాప్రాంతమందువృష్టి. కొండలు, అడవులయందు అధికవృష్టి. అతివృష్టి, అనావృష్టి. అన్నిటికి ధరలు హెచ్చుతగ్గు, చోరరోగాగ్ని కల్లోల వైపరీత్యములు.

### పెళ్ళిముహూర్తములు

మేనెల 18, 21, 22 తేదీలు ముహూర్త దినములు.

### కృత్తిక కార్తె

మేనెల 11 తేది ఉదయం 6-11 గం మొదలు 24 తేది రాత్రి 3-41 గంటల వరకు కృత్తికకార్తె.

### మేనెల తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 17 | శని | జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి | మ. 1-56 | గం. వ. |
| 18 | ఆది | విదియ | మ. 3-30 | ,, |
| 19 | సోమ | తదియ | సా. 5-14 | ,, |
| 20 | మంగళ | చవితి | రా. 7-01 | ,, |
| 21 | బుధ | పంచమి | రా. 8-49 | ,, |
| 22 | గురు | షష్ఠి | రా. 10-27 | ,, |
| 23 | శుక్ర | సప్తమి | రా. 11-50 | ,, |

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.


## షాపుగదులు, హొటల్ భవనం ఇల్లు అమ్మబడును

* * * *

నెల్లూరు వి. ఆర్. కాలేజికి ఎదురుగా, ప్రస్తుతం డి. ఎస్. పి. గారున్న ఇల్లు; దుట్టావున్న షాపుగదులు; లీలామహల్ ప్రక్కన వున్న హొటల్ భవనం - అన్నీ అమ్మబడును - వలయువారు ఈ క్రిందివారి వలన వివరాలు తెలిసికోవచ్చును.

కె. సి. మాత్యూ.
వహబ్ పేట — నెల్లూరు.



## ఆత్మకూరు డి. ము. కోర్టులో
O. P. No. 3 of 1969.

(1) షేక్ దస్తగిరి సాహెబ్ (2) షేక్ ఉమర్‌బాషా (3) షేక్ ఖైరున్నీబీ ... —పిటిషనర్లు.

పిటిషనర్లయొక్క తండ్రి లేటు షేక్ ఖాదర్ సాహెబ్‌కు రావలసిన నెల్లూరు జిల్లాపరిషతు డిపాజిట్టులోవుండు G.P.F మొత్తమును తీసుకొనుటకుగాను 1-వ పిటిషనరుకు వారుసుసర్టిఫికేటు యిప్పించమని పిటిషనరు పిటిషను పెట్టినారు. గనుక ఆక్షేపణలు వున్నవారు 7-6-69 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలసినది.

—శే. సి. చౌదరి - అడ్వొకేటు.

# వారం...వారం...

(3 వ పేజీ కొరవ)

నేతు గట్టిందిగనక దానిని నెరవేర్చవలెనని రష్యా సంకల్పం. అప్రయత్నం చేయబోతే సహజంగా మనవారికి అనేక సంశయాలు సందర్భానుసారంగా ఉత్పన్నమవుతూవుంటాయి.

రష్యా యింత మనకు మరొకసారి తన ప్రభుత్వపు పాక్ నీతిని విశదీకరించవలసిన అవసరాన్ని గ్రహించడం ముదావహం. ఆయన బహిరంగంగా ఒక విషయాన్ని కొత్తగా మన ప్రధానికి, పాకిస్తాన్ వినేటట్లుగా తెలియజేశాడు. అదేమనగా ఇండియా రాజకీయంగా, ఆర్థికంగా, మిలిటరీ రీత్యా బలపడివుండడం రష్యా కోరుతున్నదనే అభిప్రాయం. ఇన్ని విధాల మనం బలపడడం ఏ అగ్రరాజ్యానికి ఇష్టం వుండదు. అనప్పటికీ రష్యా ఈ కోర్కెను వెల్లడించిందంటే అంతరార్థం? రష్యా సంకటం ముక్కుటమైనది. అటు చైనా బెడద. పైగా పాక్ వైపుకు మొగ్గితే, ఇండియా దూరమైపోతుంది. ఇహంపరాలకైన పరిస్థితి. ఇప్పుడిక అట్టి ప్రకటనయే శరణ్యం.

, , ,

చైనా-పాక్ సీమలవల్ల విడిగాగాని, కలసిగాని వచ్చే అపాయాన్ని ఎదుర్కొనే ముందు మనదేశంలో సుస్థిరం సంపాదించవలెను. కీ. శే. జాకిర్ హుసేన్ తర్వాత ఎవరు ప్రెసిడెంట్ అవుతారనేది ఈ అంశానికి చాలలోతుగా సంబంధించిన విషయం.

ఎందుకంటే కేంద్రానికి రాష్ట్రాలకు విశ్వసనీయుడైన వ్యక్తి రాష్ట్రపతి కావలసి వస్తున్నది. ప్రజలందరికి ఆదరణీయుడైన వ్యక్తిగా కూడా అతడు శోభించవలసి వున్నది.

అట్టివాడెవడు? నిస్సందేహంగా నందా! ఆయన దిగిపోతే అందరు బాధపడ్డారు. ఇంతకంటే ఆయనపట్ల ప్రజలకుగల అభిమానానికి సంకేతం మరేమి కావలెను?

లేకుంటే కృపలానీ వున్నాడు. కాంగ్రెస్ వెలుపల పెక్యులర్‌గావున్నా, కాంగ్రెస్‌వారు విశ్వసించదగినవ్యక్తి.

నందా, కృపలానీ—వీరిలో యెవరైనా ప్రతిపక్షాలకూడా అంగీకరించవచ్చును రాజీమార్గాన. జనసంఘం, స్వతంత్రపార్టీలకు వీరితో బాధవుండదు. పి. యస్. పి. కలిసివస్తుంది. లోహియాపార్టీ, కమ్యూనిస్టుపార్టీలు గొణిగినా, సర్దుకుంటవి.

జయప్రకాశ్ ఎంపిక వుత్తమోత్తమం. కాని ఆయన వప్పించుకోడని వినికిడి. ఇతర పార్టీలుగాక కాంగ్రెస్‌వారుసైతం వప్పించుకుని ఆయనను ఏకగ్రీవంగా రమ్మంటే వస్తాడేమోగాని కాంగ్రెస్‌వారికి అంత విజ్ఞతకలగడం సాధ్యమా?

కాంగ్రెస్‌వారిలో సూచింపబడ్డ అభ్యర్థుల పేర్లలో గమనించదగినవి జగజీవన రామ్, సంజీవరెడ్డి. అస్పృశ్యతా నిర్మూలన మళ్ళీ రంగంలోకి వచ్చిందిగనక మొదటి వారికి గొప్ప చాన్సు కాంగ్రెస్ ఇవ్వదలుంటే ప్రతిపక్షాలన్నిటి అంగీకారం పొందగలపేరు రెండవది. కాని బుద్ధిపూర్వకంగా ప్రధాని అట్టిపరిణామానికి అంగీకరిస్తుందా?

ఇంతవరకు ప్రధాని పట్టు నెగ్గింది. ఆమెకు ఇష్టంలేనివారు రాష్ట్రపతికారాదు. ఆమె అంగీకారాన్ని పొందినవారే రాష్ట్రపతి అవుతారు. ఈసారి ఆమె ఎంపికకు అర్హులెవరో? ఇందులో ఆమెను యెదుర్కొనే దిక్కు ఒకటే. తన అభ్యర్థి ప్రతిపక్షాలకు, ప్రజలకు సాధారణంగా ఆదరణీయుడవుతాడా? మునుపు పోటీలో ప్రతిపక్షాలను దీకొని ఆమె వారి వోట్లను చీల్చి తెచ్చుకోగలిగింది. ఈసారి కేవలం అట్టి పోటీ సాగదు.

ముందుగా మేల్కొనక, పోయినసారి, పోటీ జరిగిందన్నారు. ప్రతిపక్షాలు, ప్రజా సంస్థలు యెక్కువ ఒత్తిడి, హడావిడిచేస్తే, కేవలం పోటీలో నెగ్గడానికే ప్రాధాన్యం వుండదు.

దేశంలోని పరిస్థితులవల్ల రాష్ట్రపతి పీఠానికి యింత ప్రాముఖ్యం వచ్చింది. అలంకారప్రాయమైన స్థానానికి అత్యంత ప్రాధాన్యం వచ్చింది.

, , ,

దేశాన్ని కలవరపెట్టే సమస్యలలో తెలంగాణా స్టేట్ కోర్కె ఒకటి. ఈ స్టేట్ వాదులు ప్రధాని పిలుపును నిరాకరించారు. స్టేట్ వద్దని ముందుగానే ప్రకటించిన వారితో తమ సంప్రదింపు లెందుకన్నారు. అంటూ ఒకమాటన్నారు: 'బ్రహ్మానందరెడ్డి దిగిపోవలెను.' అక్కడే లోగుట్టు!

చెన్నారెడ్డి ఆ లోపాన్ని సవరించాడు. ఒకవ్యక్తిమీద ఏదీ ఆధారపడివుండదన్నాడు. ఇక తెలంగాణాస్టేట్ కావలసిందేనన్నాడు. ఐతే స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు కావాలన్నాడు. దేనికి వేరేస్టేట్ ఏర్పరచే వ్యవహారం కొరకు!

సిటీప్రైమ్సు కాలేజిలో 700 మంది న్యాయవాదులు సూచించిన పథకాన్ని అంగీకరిస్తే, స్టేట్ కోర్కెను గట్టిగా ఎదుర్కోవచ్చునేమో? కాని, అంత ఉన్నతమైన స్థాయిలో మన రాజకీయాలు లేవే?

అప్పుడిక రెండే మార్గాలు. 700 మంది సూచించిన బృహత్పథకం అంధ్రప్రదేశ్ పరిరక్షణకై! లేదా స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణా స్టేట్ నిర్మాణానికై చర్చ.

ఈ రెండూ కాకపోతే, ప్రత్యేకస్టేట్ కోర్కెను దేశానికి ఉపద్రవకరంగా పరిగణించి, ఆ విధంగా ప్రకటించి, తెలంగాణా స్టేట్ వుద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయవలెను. ఇది సాధ్యమా? విద్యార్థులు, ఉద్యోగులు, న్యాయవాదులు, అనేకవృత్తుల వారు, వ్యాపారులు, గ్రామాలలో యువతరపు పెత్తందార్లు బలపరచే ఉద్యమాన్ని అణిచేశక్తి వున్నదా? రష్యాలో అయితే పార్టీనిర్ణయం ఒకటి తీసుకుని, వలానా కోర్కె ద్రోహం అని ప్రకటించి, అణిచివేస్తారు. ఇండియాలో ఆ పద్ధతికి తావు లేదుగదా.

శివసేనపై దూకలేనివారు, ప్రత్యేక రాజ్యమే కావలెనని లోగడ అరచిన DMK వారిపై చర్య తీసుకోలేనివారు, విద్రోహులైన నాగాలతో సైతం సంప్రదింపులద్వారా వ్యవహరించినవారు, కల్లోలం పుట్టిస్తామనే పార్టీలనుసైతం సైరించేవారు తెలంగాణా స్టేట్ వాదులపై కత్తిదూయగలరా?

, , ,

కల్లోలం అంటే గుర్తుకొచ్చింది. కల్లోలం పుట్టిస్తామనడంకాదు. సాయుధమైన చర్యలద్వారా విధ్వంసక కార్యక్రమాన్ని నడిపించి అధికారాన్ని చేపట్టెదము- ఎన్నికలు, శాసనసభలనే తతంగం బూటకం- అని బాహాటంగా ప్రకటించి, ఆ విధంగా నడుస్తున్న ఒక కొత్త కమ్యూనిస్టుపార్టీ రావడంతో మన కేంద్రం వులిక్కిపడింది.

ఇప్పుడు కనిపించాయి ప్రతిపక్షాలు. వాటితో సంప్రదించి ఆ పార్టీపై దూకడానికి మనకేంద్రం సిద్ధపడుతున్నది.

కార్మికరంగంలో, ఇతర సంస్థలలో దూకడానికి నక్సలైట్లకు ఆదేశం వచ్చిందని కార్మికనాయకుడు, జాతీయభావాలుగల వ్యక్తి ఒకరు తెలియజేశారు. అతడి పలుకు ఒక పొలికేకవలె వున్నది.

నక్సలైట్లంతా కొత్తపార్టీని ఇంకా బలపరచడంలేదు. నేను తలుచుకుంటే నక్సలైట్లను నాశనం చేయడం ఎంతలో పని- అని జ్యోతిబసు పల్కినదానికి అతి కటువుగా కానూ శాన్యాల్ సమాధానమిచ్చాడు; మేము గాంధిస్టులముకాము, మార్క్సిస్టులము. దౌర్జన్యాన్ని మరింత దౌర్జన్యంతో దీకొంటాం. జాగ్రత్త!'

అవును. మీరు మార్క్సిస్టులేకాదు, మళ్ళీ మాట్లాడితే తెలుస్తుంది!

, , ,

అది తెలుస్తూనే వున్నదిగాని మార్క్సిస్టుపార్టీ అని పిల్వబడే జ్యోతిబసుపార్టీ అంతర్యం? దీనిగూర్చి రెండుచోట్ల వివరింపబడిన సంగతులను చదువరులకు వినిపించెదము.

ఒకటి: మీరు కార్మిక నియంతృత్వమనే దానిని స్థాపించదలచినారు. కాని పార్లమెంటరీ డెమాక్రసీ బురఖావేసుకున్నారు. స్వేచ్ఛవల్లకలిగే ప్రయోజనాలన్నిటినీ వినియోగించుకుని, స్వేచ్ఛనిచ్చే సమాజాన్ని కూలద్రోయడం మీపని. మీరు నక్సలైట్లకంటే ప్రమాదకారులు.

రెండవచోటునగల వివరణ: ప్రధానమంత్రి, గృహమంత్రి, రక్షణమంత్రికలిసి పశ్చిమ బంగాళపు ప్రభుత్వనేతలను చల్లబరచినారు. కాసిపూర్ ఆయుధాలఫ్యాక్టరీ విషయంలో వర్కర్లకు మేనేజిమెంటుకు మధ్య సామరస్యం ఏర్పడాలని ఉభయ పక్షాలవారు అంగీకరించారు. మొదట కేంద్రరాష్ట్రప్రభుత్వాలమధ్య చర్చలు జరిగిన మీదట ప్రజాబాహుళ్యం ఎదుటకు ఆ సమస్యలను తీసుకపోవడం ఉత్తమమని కేంద్రంవారు రాష్ట్రంవారికి నచ్చచెప్పినారు. రాష్ట్రంలో శాంతి కాపాడేది రాష్ట్రశక్తి. కాని అత్యవసర సందర్భంలో కేంద్రం ఒకతావున ప్రవేశిస్తే అది రాష్ట్రశక్తికి విరుద్ధంకాదని స్పష్టీకరించబడినది. రాష్ట్రప్రభుత్వానికి చెప్పకుండా కేంద్రసంస్థల అధికార్లు కేంద్రపోలీస్ దళాలను పిల్వడం మంచిదిగాదని రాష్ట్రంవారంటే కేంద్రంవారు సమ్మతించారు. దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్ విషయంలో చర్యలకై అంగీకారం కుదిరింది. ఫరాకాబరాజ్ పాక్ సరిహద్దుగనక అక్కడికి కేంద్రపోలీసుదళాలు పంపబడిన సందర్భాలు వివరింపబడగా, సమాధానం కుదిరింది.

ఆ వివరణ యింకావుంది: జ్యోతిబసు, ఆ చర్చలైనతర్వాత చేసినప్రకటనలు గమనించదగినవి. 1) ప్రజలకు సేవచేయగలిగినంతవరకు పరిపాలనచేస్తాం. 2) ఇబ్బందులుతగ్గితే మంచిదేగాని రక్షణశక్తి కొరవడేట్లుంటే నేనుదానికి అంగీకరించను. 3) చైనా, పాకిస్తానతో స్నేహంకోసం యత్నించవలసిందేగాని ఏకపక్ష ప్రయత్నంలో స్నేహంరాదేమో? 4) తూర్పు బంగాళము విడిపోతే పశ్చిమ బంగాళాన్ని విడదీస్తామని అంటున్నారు. అది ఎన్నటికీ జరగదు. మా ధ్యేయం ఒకటి రెండు రాష్ట్రాలుకాదు, దేశమంతా! ఢిల్లీనే పట్టుకుంటాం. ఇతరత్రా మేము చేస్తామని భావించేవారు భారతీయప్రజల నెరుగరు!

షబాష్! ఆఖరుమాట ఒకటి చాలు. జ్యోతిబసు నిజంగా గుర్తుంచుకుంటే! భారతీయ ప్రజలనెరిగి ఎవరైనా వర్తించవలెను. వారికి విప్లవం కావలెను. కాని, అది దేశీయమైనది, శాంతియుతమైనది, శాసనబద్ధమైనది, ఎన్నికలను ఆదరించే అట్టిది.

ఆ విప్లవాన్ని, భారతీయ ప్రజలను కాంగ్రెస్ ఎరుగును. కాని అది ఎరగనట్లే చేశారు నాయకులంతా కలహించి!

అనవసరంగా లేక అధికంగా రష్యా వైపుకు మొగ్గేది మినహా, మిగిలిన కాంగ్రెస్ కార్యక్రమాన్ని అమలు జరిపే దక్షులు కావలెను.

కేరళలో ఏర్పడిన ఇండియన్ సోషలిస్టుపార్టీ అట్టి దక్షులకు వేదిక కాగలదా? చంద్రశేఖర్, నథపాయ్, యన్. యమ్. జోషి వగైరాలంతాకలిసి ఈ వేదిక నలంకరిస్తే ఇందిరాగాంధి ఇటేరాదా? సిండికేట్ స్వతంత్రపార్టీలో కలిస్తే సరిపోయె!

— —

# లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

చేయవలసిందేనని ప్రపంచజ్ఞానం ఏమాత్రం వున్నవారికైనా తోస్తుంది. మన ప్రభుత్వం ఆ పనిలోనే వున్నది. ఐతే పైకి చెప్పరాదు. ఈ లోగా నాకాకాలలో ఒక విద్యార్థిబృందం ఈ మాటే ప్రస్తావిస్తూ ఒక వ్యాసం తయారుచేసింది. అది పత్రికలకెక్కింది.

దానినిగూర్చి పార్లమెంటులో ప్రశ్నలు వస్తే మన విదేశాంగమంత్రి ఆ రంగాన ఎవరితోనూ కలిసి నావికాశక్తిని కావలగా వుంచే ప్రయత్నం ఇండియా చేయడంలేదని అన్నారు. ఆ జవాబు తృప్తినివ్వలేదు. వెంటనే సభ్యులు ఆ వ్యాసం సంగతి ప్రస్తావించారు.

అది కేవలం విద్యార్థులు చేసినవారి వ్యాసమనీ, అది పత్రికలకెక్కడం పొరబాటైనదనీ, సభ్యులు దానికింత ప్రాముఖ్యం ఇయ్యరాదనీ, ప్రభుత్వం హిందూమహాసముద్రపు శక్తి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని రక్షణమంత్రి కల్పించుకుని చెప్పినాడు. ఆయన ప్రసంగంలోని మరికొన్ని ముఖ్యాంశాలేవనగా: 1) మన ప్రాంతాన్ని దీవులను కాపాడుకుంటున్నాం. 2) అన్ని దేశాల వాణిజ్య నౌకలకు స్వేచ్ఛగా రాదారి-పోదారి. (యుద్ధనౌకలకు గాదు) 3) ఇందుకై ప్రత్యేక శ్రద్ధవహించి మన నావికాశక్తిని ప్రభుత్వం పెంపుజేసున్నది.

మనం ఎంత మనశక్తిని పెంపుచేసినా, చైనా-పాక్ సీమల కుట్రను ఎదిరించడానికి మనకూ కొన్ని కలయికలు తప్పవు. ఎదటివారి దూకుడువస్తే, అప్పటి పరిస్థితిలో అది ప్రపంచసమస్యగా పరిణమిస్తుందని విదేశాంగమంత్రి యిచ్చిన సమాధానం సభ్యులకు తృప్తిని కలిగించలేదు.

మొత్తాన రక్షణమంత్రి ప్రకటన దేశంలో అందర్నీ మన స్థితివిషయమై ఆందోళన చెందకుండా చేసింది.

ఇంతకుముందొకసారి ఇలాగేజరిగింది. రష్యా పాకిస్తానుకు అందించే యుద్ధ సామగ్రి ఇట్టి దానివైఖరి మనపట్ల మారిందని అంతా భావించారు. విదేశాంగ మంత్రిని ప్రశ్నించారు. రష్యా విషయమై ఆ శాఖ ఏ అంశంలోనూ ఆయన ప్రకటించరాదనే ఒక ఒప్పందం కాబినెట్‌లో వచ్చిందోఏమో, ఆయన మౌనం వహించారు. రక్షణమంత్రి అందుకుని, రష్యావైఖరి మారినట్లు మనకు అనిపిస్తున్నదని చెప్పి, పార్లమెంట్ సభ్యుల సంశయాలను తీర్చాడు.

అందువల్లనే, కోసిగిన్ స్వయంగావచ్చి, మన ప్రధానితో ఆ విషయమై సంప్రదించి, మరిమరి మనకు అనుమానం వుండనవసరంలేదని చెప్పివెళ్ళినాడు. మిలిటరీ స్థితిలో మనం బలపడి వుండవలెనని రష్యా భావిస్తున్నట్లుకూడాచెప్పివెళ్ళినాడు. లోగా చదువరులు దీనివిషయమై పఠించి వున్నారు.

మనం మౌనంగావున్నా, ఆస్ట్రేలియా-న్యూజీలాండ్ సీమలు అమెరికాతో కలిసి బందోబస్తు చేసుకుంటున్నవి. జపాను కూడా హడావిడి చేస్తున్నది.

ఆస్ట్రేలియాను కాపాడడానికి అమెరికా 18 విండ్లకు పూర్వంవలెనే తనాటికి సిద్ధంగావున్నదని స్పష్టీకరించినట్లు ఆస్ట్రేలియా ప్రధాని తెలియజేశాడు.

— —


## జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00. |
| 6 మాసములకు | రు. 8-00 |
| ఒడిప్రతి | 0-50 పై |



తల్పగిరి రంగనాథ స్వామివారి దేవస్థానం—నెల్లూరు.

## వేలం ప్రకటన

నెల్లూరు శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానము తాలూకు ఈ క్రింద కనుపరచిన షెడ్యూలు దాఖలా, సౌత్ ఆములూరు గ్రామంలోని మాగాణి భూములను 1379 ఫసలీ నుండి, 1384 ఫసలీ ఆఖరువరకు కౌలుకు యివ్వబడుగాను 30-5-69 తేది సాయంకాలం 4 గంటలకు సౌత్ ఆములూరు గ్రామములో శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయంవద్ద బహిరంగ వేలము జరుపబడును. వేలము ధరావతు రూ. 100/- లు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును.

షెడ్యూలు:-

(1) పెద్దచేనుప్లాటు 3 య 17-74 టు
(2) డిటో ప్లాటు 2 య 18-30 టు
(3) రంగదవుకుప్లాటు 1 య 9-44 టు
(4) డిటో ప్లాటు 2 య 7-62 టు
(5) వేదమానుచేను య 5-31 టు

ఆర్. రాఘవరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



## ప్రకటన

కొడవలూరు కాపురస్థుడున్నూ, నా తండ్రిగారున్ను అయిన షేక్ ఖాదర్‌మస్తాన్ సాహెబు 2-7-68 తేదినుండి పక్షవాయువుచే నోరు, కుడిచెయ్యి, కాలు పడిపోయి మంచంలో స్పృహలేక వుంటూవున్నాడు. యిట్టిస్థితిని ఆధారపర్చుకొని నా పినతల్లి వగైరాలు ఎవ్వరుగాని పిలాంటి వ్రాతలు పొందినను అవి చెల్లనేరవనిన్నీ, నమ్మ బద్ధపరచజాలవనిన్నీ ఇందుమూలకముగా తెలియజేయడమయినది.

యిట్లు,
షేక్ ఖాశింసాహెబు,
కొడవలూరు, 14-5-69.



కోవూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 13 of 1968.

K. O. S. No. 128 of 1955,
శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం—అల్లూరు
Represented by its Executive Officer —Decree Holder.
పరిశినేటి వెంకటసుబ్బయ్య—జె. డెట్టా.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా జె. డి. తాలూకు స్థిరాస్తిని 16-6-69 తేది పగలు 11 గంటల నుండి పై కోర్టులో బహిరంగ యాలము చేయబడును.

షెడ్యూలు:—

కోవూరు తా॥ యిన్నమడ్లె గ్రామంలో నె 568 రు పట్టా మాగాణి సర్వే 1101/1 నెంబరు, య 1-67 సెంట్లుకు హద్దులు:- [తూ-ద] కాలువభూమి [ప] అల్లంపాటి రమణారెడ్డిభూమి [ఉ] డొంక. ఈ లోని య 1-67 టు లేక 0. 676 హెక్టార్స్. సర్కారుపాట రూ. 4000/- లు.

—యస్. యల్. వి. రమణారెడ్డి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.



## WANTED

★ ★ ★

A qualified person with "Foremen Certificate" and Managers permit for appointment as Manager of our Sreenivasakarppam Mica Mine & Muneeria Mica mine. Please Contact The Agent of M/s Nazeeria Trades Private Ltd., Nellore.

G. RAMA RAO,
Agent.

# కూనిరాగాలు

(5 వ పేజీ కొరవ)

(దాదాపు ఆరేడు కీరవాణి వున్నాయి) పెద్దాడ రామస్వామిగారి వున్నాయి, ఆంధ్ర జాతీయ కొందరు పేర్కొంటున్న కొన్ని గ్రంథాల విభాగం వారికి ప్రత్యేకంగా యేర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరమే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి స్వంతగ్రంథాలయంకూడా హైదరాబాదునుండి తరలించుకొచ్చి ఆకోదన చేస్తున్నారు. ఆ విభాగంలోకి యూ. కే. దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారి గ్రంథాలయాన్ని కూడా చేర్చుకునే నయత్నం చేయవల్సిందిగా ఐవ్యారెవరికి వారికి సూచిస్తూ ఆక్కడికి చేర్చేయేర్పాటు చేయవల్సిందిగా వారివారలను బిజ్ఞప్తి చేస్తున్నాను. లేదు, నెల్లూరులో పురాతన గ్రంథాలయంగా పేరుగాంచిన వర్ధమాన సమాజం వారైనా యిందుకు పూనుకోవాలని లేదా, నెల్లూరు లోకల్ లైబ్రరీవారిదీ వారైనా యీ పుణ్యంగట్టుకోవాలని అభిలషిస్తున్నాను.

అదే విధేశాల్లో అయితే యిట్లాంటి కవి పండితులెవరైనా మరణిస్తే యిట్లాంటివృది యీ పారిశ్రామికదా జరిగివుండేది. ఇది దౌర్భాగ్యకు భారతదేశం కాబట్టి మన సమాజపు అల్ప వర్గాల్లోనూ నిర్మాణ్యత పేరుకునిపోయివుంది. ఇకపోతే నాగరాజా గారుకూడా సూచించినట్లు కీ. శే. దేవరపల్లివారి పేర వైద్యా విశేషా సాహిత్య బహుమతిని ప్రాపు చేసేపుణ్యం వారి వారసులు కట్టుకోగలరని విశ్వసిస్తున్నాను.

కావలి కాలేజి ప్రాసనస వచ్చింది కాబట్టి వ్రాశాను. రేఖ్వార్ బోర్డ రామ చంద్రారెడ్డి మద్రాసులో ఎం. ఎ. (ఫిలాసఫీ) పూర్తిచేసి కావలి తిరిగొచ్చారు. మొత్రాకి విశ్వవిద్యాలయ్ కి డి. లిట్.

'మిత్రుల-విశ్వ-కళాశాలలు' ప్రోగ్రాం క్రింద ఇండియా సెంటర్కు డైరెక్టరుగా పుండమని (దాదాపు 2 వేల రూపాయల జీతంమీద) ఆహ్వానంవస్తే వప్పుకోకుండా వశ్చి కనకలంకుమీ రావలి కే చేరుకున్నారు. ఏమి సాధించేది నన్నిహంగా చేయడానికేసిన మహీపి డి. లిట్.

ఇంతకూ ఏమిటీ 'మిత్రుల-విశ్వ-కళాశాలలు'? దాదాపు నాలగేళ్ళక్రితం న్యూయార్క్లో ప్రారంభమైంది యీ ప్రయోగపూర్వకమైన కళాశాలకేంద్రం. ఈ మాడల్లోనే వుత్తర అమెరికాలో, లాటిన్ అమెరికాలో, పశ్చిమయూరప్లో, తూర్పుయూరప్-రష్యాలో, ఆఫ్రికాలో, దక్షిణ-వశ్చిమ ఆసియాలో, ఆగ్నేయ-తూర్పు ఆసియాల్లో - యిట్లా మొత్తం 7 కేంద్రాల్లో యీ మిత్రుల-విశ్వ-కళాశాలలు (Friends world colleges) వెలసాయి. ఇండియాలో భాగంగానే వెంగళూరులో వొకకేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రానికి డైరెక్టరు డాక్టరు ఎస్. కృష్ణస్వామి. వీరు పూర్వాశ్రమంలో కావలి కాలేజీ లెక్చరరుగా పుండినవారు. ఈ నూతన విశ్వవిద్యాప్రణాళికకు నలుపా సంఘంలో నన్నులాగా మన డి. లిట్. గారు కూడా నియమింపబడ్డారు. ఇది వొక విధంగా నెల్లూరువారికి గర్వకారణమే.

ఈ విశ్వ-కాలేజి విద్యార్థులు ప్రతి ఆరు నెల్లకొకసారి మిగతా ఆరు కేంద్రాల్లో వొక్కొక్కచోటికివెళ్ళి దేశదేశాలవిద్యార్థుల అధికార్యం నడవన శమంట్రాము కొనసాగిస్తూ దేశదేశాల పర్యటనపూ 'విశ్వవిద్య' నభ్యసించడం, వొక ప్రజాళికాబద్ధంగా ప్రవచనబద్ధమన్నట్లు అవగాహన చేసుకోవడమన్నమాట. మొత్తంలోకసజ్ఞానమే తర్వాత యీ కాలేజీలో పీటుదొరికే అదృష్టానికి నోచుకొంటే నాలుగేళ్ళ తర్వాత యీ విశ్వ కళాశాల డిగ్రీ వస్తుంది. మామూలు దగ్గు ల్నాటి పాశ్చగ్రంథాలు, పాశ్చాత్యశాలలు గాకుండా వొక నవీనమైన ప్రత్యేకతర వోలోవుండవోతుండటం ఈ విద్యావిధానం. ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి ఖర్చు ఎంతవుతుంటున్నారు? కనీసం 20 వేల రూపాయలు! అయితే కొందరికి స్కాలర్ షిప్పులు లభించే వుంటవనుకోండి. డి.లిట్. గారు యీ ప్రజాళికా పంముల్ నవ్యతు గమక కనీసం వొక్క నెల్లూరు విద్యార్థికైనా ఆ యోగం పుంటుందో లేదో చూడాలి.

ఎన్నన్నా ఇది హైబ్రిడ్ యుగం. హైబ్రిడ్ జగం హైబ్రిడ్ విత్తనాలపేసుతో నాలుగేళ్ళ లాలు, బరెకరాలకు సంపాదించి ప్రభుత్వందగ్గర ముద్దాలింకెత్తి, లోపాయి కారీవార్తలతో వొక్క దెబ్బన రైతులైపోతున్నారు. పీళ్ళదగ్గరనుండి ప్రభుత్వమే హైబ్రిడ్ రకాల విత్తనాలను కొంటుంది. ధరేమో మార్కెట్లో వున్నదానికంటే మూడింతలు నాలుగింతలు యిచ్చి ఆ నరకు రైతుసోదరుడి క్షణంలో 'వేలాధికారత్తి' చేసుంది. ఎవరికాళ్ళో గిల్ళోసట్టు కునిరాలుగెకరాలకు హైబ్రిడ్ విత్తనవు పంటకు 'పర్మిట్' సంపాదించుకుంటే ఆరు నెల్లు తిరక్కమునుపే 10-15 వేలు కళ్ళజూడొచ్చు. మా మూలు రైతుకేమో మామూలు ధరకే అమ్ముకోవాల్సి వుంటుంది. నేడు దళ్ళార కంట్రోల్ లేకున వొకధర, ఒకన్మార్కెట్లో అంతకు రెండింతలధర వున్నట్టుగా యిక్కడా యీ లేదాపుంది. అందుకే యీ హైబ్రిడ్ రైతులు విర్రవీగిపోతున్నారు.

ఈ కాటివాళ్ళే కొందరు పారిశ్రామికులుకూడా తయారవుతున్నారు. స్టెయిన్లెస్ సామానుల ఫ్యాక్టరీ అన్నెప్పి కోటా సంపాదించుకోవాల్నే కాని ఆ కోటానే సైగామ్ దానులో అమ్ముకుంటే 20-40 వేలు కళ్ళజూస్తున్నారు. ఫ్యాక్టరీ లేకుండానే వొక్క కాగితాలగారడితో ఇట్లా వేలు వేలలో వేసుకుంటున్న హైబ్రిడ్ పారిశ్రామికులు నెల్లూర్లోనే 50-60 మంది దాకా వున్నట్టుతేలింది. మామూలు ఆహాయకులు మామూలుగానే వుండిపోతున్నారు. ఇదీ సంగతి! ఈ గారడీ, దోపిడీ వర్ధిల్లగానే సాగిపోతున్నది!

# పల్లెలు

(5 వ పేజీ కొరవ)

కోడూరు నగలివ్వమని భార్యను నిర్బంధ పెట్టాడు; ఆమె నసేమిరా యివ్వను పొమ్మన్నది; అంతే, ఆమెను గొంతుపిసికి చంపేశాడు. వెంకటయ్యను పోలీస్ వట్టుకొని కోర్టులో నిలబెట్టింది. జిల్లా సెషన్సు జడ్జి శ్రీ పి. రామచంద్రరావుగారు విచారించి, వెంకటయ్యను రెండేళ్ళుమాత్రం కఠినశిక్షవిధిస్తూ తీర్పుచెప్పారు.

వెంకటయ్య భాగ్యవంతుడేమీకాడు, వ్యవసాయ కూలీలు. భార్యతో కోసిన వాడుకూడాకాదు; క్రొత్తగా పెండ్లయిన వాడట. ఇంతలోనే ఈ విపరీతబుద్ధి!

ఈకేసులో ప్రాసిక్యూషను-వ. ప్రా. శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దాయి పక్షంగా కోర్ట్వారియమిత న్యాయవాది శ్రీ ఎస్. నరసింహారెడ్డి వాదించారు. —మా.వి.

## రాష్ట్రపతి మరణం— సంతాప సభలు

● 3 తేది మధ్యాహ్నం 1-30 గంటలకు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ మరణవార్తను రేడియో వినిపించగా, జిల్లాగ్రంథాలయంలో సాములు నిల్చింది అన్నచర్యకు సమావేశమై వారి ఆత్మశాంతికై మౌన ప్రార్థన జరిపారు. సమితి అధ్యక్షుడు బొడ్డ లక్ష్మీనరసారెడ్డి, వి. ఓ. ఓ. వేదగిరిరావు గారలు మాటాడారు.

● వింజమూరులో 5 తేది హైస్కూల్ ఆవరణలోని. పాఠశాలకు యాజమాన్యం వల్లూరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత జరిగిన సభలో, జాకీర్ హుసేన్కు అంజలి ఘటించబడింది.

● గునుపాడు శి. వ. హైస్కూలు విద్యార్థులు సంతాపసభ జరిపారు. హెడ్మాస్టరు శ్రీ ఎస్. సూర్యనారాయణ జాకీర్ హుసేన్ ఆదర్శ జీవితాన్నిగూర్చి విద్యలకు చెప్పారు.

● సిబ్బంది సమావేశాలకి హాజరవుతుండిన ఆత్మకూరు సమితి పుద్యోగ బృందాలకి రాష్ట్రపతి మరణవార్త వినగానే సాతైంది. స్టాఫ్ మీటింగ్ కాస్త సంతాపసభగా మారింది. బి. డి. ఓ. శ్రీ బి. రాధాకృష్ణమూర్తి డాక్టర్ హుసేన్ మరణం దేశానికి తీరని లోటని వుడివారు.

● పొదిలి సమితి 5 తేది శ్రీ ఎం. రామరెడ్డి అధ్యక్షత సంతాపసభ జరిపింది. ఎం. సుందరరావు జాకీర్హుసేన్ జీవితాన్నిగూర్చి చక్కని ప్రవచనంగం చేశారు.

# కథ

(8 వ పేజీ కొరవ)

విచ్చినా వచ్చిందా? నా కలంలో నాలుగు అక్షరాలు వ్రాసే వచ్చింది నరేనా!" అన్నాడు కరణం.

"బాగుంది. ఎంతోబావుంది... అమిగిలిందేముందో మీరు శెలవిస్తారంది" అన్నాడు పెద్దోడు.

"ఒరే ఊరికే నోరు పారేసుకోవద్దు. ఆ మహానుభావుడే వ్రాసివ్వకుంటే మనకు గదిలుతంత నేలక్కుడిదిరా! ధర్మరాజా. దల్లాపూట ఈడుకోవాలి" అన్నాడు కొండయ్య.

"ఏదో పోనీగానీ- కందులుకూడా ఒక మూశేసినవం." అంటూ వెళ్ళిపోయాడు కరణం.

నగలతోయ్యి, నగలతియ్యి, మిగిలింది అప్పిచెయ్యి అనదమే వల్లెలో అనుకుకంగా వస్తున్న విధానం. దాలికాలిని రైతుకు క్రొద్దం పెట్టదాన్నికైనా చేరడు మూకలు మిగలవు.

కొండయ్యమాత్రం ఒక నిర్ణయానికి వచ్చాడు. ఎవరేమనుకొన్నా కరణంగారి నిమాత్రం దూరంచేసుకోగూడదు. అంత యొంతోదగ్గరగానే ఉండాలి. అంత కూ ఆతడనుకొంటే గవర్నమెంటువాళ్ళు బాకీలిచ్చేదుల్ని క్షణాల్లో వస్తుంది. ఒక బాంకొలిమీ యింకా ఎన్నో తెమ్మకోవచ్చు. ఎరెవులిస్తారట. చెట్టనాటనానికి యిస్తారట. కత్తనాలకూ యిస్తారట. బావితవ్వితే కరెంటుకూ యిస్తారట. ఏదైనా సామాన్లు కొనాలన్నా యిస్తారట. ఎద్దులకూ, నాగలికి, మేకలి, కాడికి, కోడికి, గొడ్లకూ, మేకకు, పొత్తులకు, కోడెకు, అలకు, అంబిదగోడెకూ, ఇట్లా దేనికైనా వేలు వేలుగా యిస్తున్నపుడు కరణంగారుచేతిలో ఉండకపోతే అనుకొన్నాడు.

కరిపతే యేమిటి ఖర్మ అలనందులు, సెనలు, అనుములూ, జదారు వండు గుమ్మడికాయలూ వండడం తో పాటు బండెడు కంచికంభాడా యింటికి చేరవేశాడు. ఆ మహానుభావుడు వ్యవసాయ దైవేదాలు. అదే పదివేలుకాదు లక్షలను కొన్నాడు.

అబ్బాయిరెడ్డిగారి అప్పుతీర్చవేశాడు కొండయ్య అనివార్య అవాల గోపాలా..కి తెలిసిపోయింది. పి అమెరికావండి ఆగ్య రాజ్యం వద్దనో కోట్లాదిడాలర్లు వుద్యమన్ను ఏ అడుగుదేశమో ఆయుకాన్ని శక్తులు చెల్లించినా అశ్చర్యం కాదు. అది సంశయం కావచ్చునని భారతదేశంలో కాముడు యిదాన్ని పేర్మీగాడు చెల్లించివేశాడంటే ఆ సంశయం మనుకోక తప్పదు. ఐనా కొండయ్య చెల్లించేశాడు. ఆ శనక్కాయ మూటల్ని చాలమంది చూశారు. అబ్బాయిరెడ్డికూడా మాటవున్న మనిషి. వారి తాతల కాలంనుండి అంతే. ఒకే మాట. ఒకే దెబ్బ. మొక్కు కు నూటికి నూరే వుంటాడు. మన సిద్ధాంతా యొంతోకాసానికి. మనను భరించడా అంతే ఆయనే వడిమిండితో చెప్పేవాడు. కొండయ్య అప్పుతీరిపోయిందిగాని కొడుకుల వాడికాటరిని తీసుల్లోలేదని.

ఎవరికి కోరినట్లు వారు కొండయ్యని దివ్వతుకు అందరినా పేసుకొంటున్నారు. తన్నుకుండి పూరంతా ఒక వారం తరం వేగంతో పాకిపోయింది. కొండయ్యకు బాకీకి లోనూ నల్చిడీ వచ్చేసింది - రెండు వేలు లోను విడుదలచేయాల్సి నల్చిడీ.

ఎట్లా వచ్చేసిందో తెలియదనే అమాయకులకు తెలిసిన్లువారు రకరకాలుగా చెప్పారు. నల్చిడీ మొత్తం కరణంగారికి అపైవారికి యిస్తే లోను మాత్రం కొండయ్యకు వచ్చిందని కొందరు! "అది శుద్ధ అబద్ధం. లోనులో పాతికవంతు నల్చిడీ మొత్తం ముందే ఖర్చుపెట్టాడట" కొందరు. ఇదేమిటో. పెద్దోడి ఒక మిలిటరీ అయనకు సావాసం వుందని, ఆ మిలిటరీఆయన దావమరది లోను ఖాతాల గుమాస్తాఅని, ఆయన మూలంగానే వచ్చిందని కొందరు. ఇవన్నీ బూటకాలు. ఎం ఎల్ ఎ ఎర్రయ్య పెద్దయ్య పెద్ద సంతకం చేశాడు కనుకనే వచ్చిందని కొందరు గట్టిగా వాదించారు.

కొండయ్యకు లోను వచ్చింది కాని నల్చిడి రాలేదు అది వెనకరావచ్చు అన్నారు కొందరు బిల్లులు. కాదుకాదు నల్చిడీయే వచ్చింది లోను రాలేదన్నారు అధికారులు.

అంతకూ బావి తవ్వకాన్ని పునాదే వేశాం తెలుసుందన్నారు గడుసువాళ్ళు.

కొండయ్యకు లోనేవచ్చిందో నల్చిడీనే వచ్చిందో ఈ రెండూ వచ్చిందో ఏదో పైకంమాత్రం వచ్చింది. తనదాకావచ్చింది వదేమవందలు. లేద పెట్టడం బావిత్రవ్వడం నిత్యవదడం వాణాల్లోనే. ఆ నిత్యచెప్పకరంకాడు బొడలారపుకొంతంతో దిమ్మన్నట్టే ఊట. రాతిక ట్టడంతో వనేశేక పోయింది గట్టుగట్టిగా నిలవడంతో.

అదృష్టముంటే అదీ అన్నారంతా బావిలోనీళ్ళు వదించే మూడువేలు రొక్కంగా అప్పిచ్చాడు ఎడకలప్ప. కొండపాడైనా కడతక్కర నేల. అనేల చెమకైతే అన కరణివన్నె కెల్లం. గోనె రెండువందలైనా గుంటఎంతదచ్చినా గోనేతుంది. ఐదేకరాలా దెబ్బైఐదు గోనెలు. వడ్లుమేలు. ఐదువేలు ఖర్చుపోయినా పదివేలు మిగులుందిగా. పోనీ వది వేలు ఖర్చుగాని ఐదువేలు మిగులుతుంది. మూడువేలోకలెక్కా?

ఊరంతా యిదేలెక్క. వేశారు చెరుకు విత్తనం చోరిచినా రెండు యెకరాలేశాడు కొండయ్య. ఒక ఎకరా మడివేశాడు. అంతో ఎకరా చేలపంట వేశాడు, ఎంత తీర్చినా ఎకరా ఎగురు దిగుడుగానేవుంది. గట్టు పోసుకుంటూ తీరుమానుకున్నారు.

హెల్పరు లైసమేనూ కతికిపోలాలు రైతును కరెంటునవుస్సు అంతగా బాధించదు. గూట్లో కోళ్ళనూ, మందలో పొట్టేళ్ళనూ పూర్వకాలంలో గ్రామదేవతలకు బలిలిచ్చేవారు రైతులు. ఈనాడాదేవతల నైవ రూపేదిక్కాలేదు దివానమూలేదు. అగ్గారికి వచ్చిదెయ్యంలండిదీ అధికారులు మాలలు వేస్తున్నారు. కోళ్ల పొట్టేళ్ళ విదయం దేవుడెరుగు. అందెకున్నా పుణ్యం కీపుల్లో ఊరేగుతాయి కోపుల్లో ఉడికిపోతాయట.

కొండయ్యకి పావపుణ్యాలేమి తెలియవు. ఆకరికి కరెంటుకర్ లోల్తా తెలియదు. ఏకాంతోళ్ళే పాతకాలంలోని. ఆరోగ్యంగాలపోతే పెద్దోడాల్సి ఆ జిపెను కిందికి నొక్కకే గియ్యే... మంటుంది ఉరోచుని నాలగైదు కడిళ్ళ నీళ్ళు మొతెత్తిపోతుంది. మొగ్గంత వెడల్లేలాగా బలిసింది చెరుకు. పీళ్ళు గట్టిగాఫున్నా గడెల కడేదు పాలుగారే టుంది. కాలకగట్టిలో తటీ స్ అరి కారెడుపోడుకు గట్టేసినాయి. నాలుగు మునకవైట్టి పులెడుకాయలు కాసినై. మూరకు తిత్తునరేటే కాయ. కుప్పడు అన్నిత్తిచిగ్గిన మార్కెట్లో కాయ కాయ ఐదుపైనల కమ్మినేశాడు.

అపేనో సెంటరంటుంట వారెలాక్కువండమే. లెక్కాపక్కా వేయలేదుకాని వేసేటుంటే కొండయ్య నెస్నోలిలాభాలూనాలు వచ్చేవి.

ఎరుగుదిగుడు కయ్యల కటవల్లో వీర, కాకర, పొర తీగెలా పాడైపోయాయి. గుంటలో దిష్టికుండ పెట్టినా ఎవరిదూపుల్లో ఏముందోగాని ఐదారు ఆరటిచెట్లు వచ్చి పోయినై. చెరుకుతోటలో పాతిన సందిరి దిక్కుడుమాత్రం తెగ్గాసింది.

(సశేషం)

## పశువులు పోయినవి

(1) బొడికొమ్ములు, గల్లతోక, సల్లెజిత్తి (2) కోరకొమ్ములు, వల్లజిత్త, తోకకొనవె టుక్కలు నలుపు, తెలుపు (3)వల్లజిత్త, కోరకొమ్ములు, దూడపొడ్డ, వయసు 4 నంతం (4) వల్లదూడ, బొడికొమ్ములు, వయసు 3 నం॥ (5) దున్నపోతు - వలుపు 2 నం॥ లోపు వయసు ఈ ఆయిదు పశువులు వరికుంటపాడుపొలంలో మేస్తూవుండి ఈ నెల 9 తేదినుండి కనపడడంలేదు. పోలికీ తెలిపిన వారికి అర్హమూటవవార్డు ఇవా మానము యిస్తాను.

సాధు కొండయ్యనాయుడు,
వరికుంటపాడు,
ఉదయగిరి తా॥-నెల్లూరుజిల్లా.

MOTORISTS, YOUR ATTENTION PLEASE!

We have opened a

SERVICE STATION

'Marfak Lubritection'

equipped with modern machinery and Electrical Operated High Power Grease Gun, the latest in the field and well trained operators to look after your vehicle.

Try once, enjoy a care free and trouble free riding. Our service and attention for your vehicle at your beck and call.

Yours faithfully,
V. DASARADHARAMAIAH,
Managing Partner,
M/s. Amara Service Station,
Caltex Dealers, Trunk Road,
NELLORE.

Phone No. 540.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)